అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

సోమవారం 11-12-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 | సంచిక : 340 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

మూల హిందూత్వ ఓట్ల ఏకీకరణ వల్లే బీజేపీ గెలుపు

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

- మీడియాపై నియంత్రణ, ధనబలం కూడా కారణమే
- జమ్ముకాశ్మీర్‌లో తక్షణమే ఎన్నికలు జరపాలి
- ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ బిల్లులను సభా సంఘానికి పంపాలని డిమాండ్

వివరాలు 2లో..



అందరి చూపు సుప్రీం వైపే

నేడు ఆర్టికల్ 370పై తీర్పు

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్ ప్రజలే కాదు...ఇప్పుడు దేశ ప్రజలందరూ సుప్రీంకోర్టు వైపే ఉత్కంఠగా చూస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు సోమవారం చారిత్రాత్మక తీర్పు ఇవ్వబోతోంది. రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2019 ఆగస్ట్ ఐదవ తేదీన రద్దు చేసిన విషయం తెలిసిందే. తమ ప్రాంతానికి గతంలో కల్పించిన ప్రత్యేక ప్రతిపత్తిని ఈ తీర్పు ద్వారా అత్యున్నత న్యాయస్థానం తిరిగి కొనసాగిస్తుందని జమ్మూకాశ్మీర్ ప్రజలు ఆశాభావంతో ఉన్నారు.

ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో 20కి పైగా పిటిషన్లు దాఖలయ్యాయి. పదహారు రోజుల విచారణ అనంతరం సెప్టెంబర్ ఐదున న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు సంజయ్ కిషన్ కౌల్, సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయ్, సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం ఈ వ్యవహారంపై విచారణ జరిపింది. సోమవారం తీర్పు వెలువడనున్న నేపథ్యంలో శాంతి భద్రతల అదనపు డీజీపీ విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. సీనియర్ పోలీస్, పౌర అధికారులు హాజరైన ఈ సమావేశంలో శాంతి భద్రతల పరిస్థితిపై చర్చించారు.

తీర్పుపై తాము ఆశాభావంతో ఉన్నామని పిటిషనర్లలో ఒకరైన మాజీ పార్లమెంట్ సభ్యుడు, మాజీ న్యాయమూర్తి హస్‌నైన్ మసూదీ తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు చట్టవిరుద్ధమని, దానిని రాజ్యాంగ విరుద్ధమైనదిగా ప్రకటించాలని న్యాయస్థానాన్ని కోరామని చెప్పారు. కేంద్రం నిర్ణయం తీసుకోగానే న్యాయస్థానం తలుపు తట్టాము. ప్రభుత్వ నిర్ణయం మా హక్కులను కాలరాస్తోంది. న్యాయస్థానం మా అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి నివేదించింది. ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నాం. ఎందుకంటే అది రాజ్యాంగ విరుద్ధమైన చర్య' అని వివరించారు. అయితే రాష్ట్ర రాజధాని శ్రీనగర్‌లోని అనేక మంది మాత్రం తీర్పుపై పెద్దగా ఆశలు ...13లో

తరిగామి ఆశాభావం

కాగా తీర్పుపై పిటిషనర్లలో ఒకరైన సీపీఐ (ఎం) నేత యూసఫ్ తరిగామి ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ తీర్పు మా హక్కులు, గౌరవానికి సంబంధించినది. జమ్మూకాశ్మీర్ ప్రజల హక్కులకు గ్యారంటీ ఇస్తున్న రాజ్యాంగబద్ధతకు సంబంధించినది. 2019 ఆగస్టులో జరిగింది ముమ్మాటికీ రాజ్యాంగం పైన, జమ్మూకాశ్మీర్‌ను భారత సమాఖ్యతో కలిపే బంధం పైన దాడే' అని ఆయన చెప్పారు. దీనిని కేవలం తన ఒక్కడి పిటిషన్‌గా చూడరాదని, ఇది దేశ ప్రజలందరికీ సంబంధించినదని తెలిపారు. కేంద్రం నిర్ణయంతో తమ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా చీలిపోయిందని అంటూ తమకు న్యాయం జరగడం, రాజ్యాంగానికి రక్షణ లభించడం ఇప్పుడు ముఖ్యమని తరిగామి అన్నారు.

కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

ప్రభుత్వానికి ఆయన సూచనలు అవసరం : సీఎం రేవంత్‌రెడ్డి

- ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన ముఖ్యమంత్రి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కే చంద్రశేఖరరావును ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రి కే తారకరామారావును అడిగి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. కేసీఆర్ భార్య శోభకు ధైర్యం చెప్పారు. ఈనెల 7వ తేదీ రాత్రి చంద్రశేఖరరావు బాత్‌రూంలో కాలుజారి పడినప్పుడు తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. ఆయన్ని కుటుంబసభ్యులు సోమాజిగూడలోని యశోదా ఆస్పత్రిలో చేర్చారు. వైద్యులు ఆయనకు తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి సహచర మంత్రి అనసూయ సీతక్క, మాజీ మంత్రి షబ్బీర్ అలీతో కలిసి యశోదా ఆస్పత్రికి వెళ్లి మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించారు. రేవంత్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లినప్పుడు మాజీ మంత్రి కేటీఆర్ ఎదురెళ్లి, సీఎం కేసీఆర్ ఉన్న వార్డుకు తీసుకొచ్చారు. అక్కడే వారిద్దరూ కొంతసేపు మాట్లాడుకున్నారు. బెడ్‌పై ఉన్న మాజీ సీఎం కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి పరామర్శించే సమయంలో సంఘటన జరిగిన తీరును కేసీఆర్ రేవంత్‌రెడ్డికి వివరించారు. త్వరగా కోలుకోవాలని రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా సీఎం కేసీఆర్‌ను పరామర్శించేందుకు వెళ్లారు. అయితే ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పడంతో మాజీ మంత్రులు టీ హరీశ్‌రావు, కేటీఆర్‌తో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. తన నియోజకవర్గ కార్యకర్త ఒకరు అదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారనీ, ఆయన్ని పరామర్శించేందుకు వచ్చి, అలాగే మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా పలకరించాలని వచ్చినట్టు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆస్పత్రి ఆవరణలోనే మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ త్వరగా కోలుకొని, అసెంబ్లీకి వచ్చి, ప్రజాసమస్యలపై మాట్లాడాలని ఆకాంక్షించారు. వైద్యులతో మాట్లాడినప్పుడు ఆయన త్వరగా కోలుకుంటున్నారని చెప్పారనీ, ఆయన ఆరోగ్యంపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించామన్నారు. మంచి ప్రభుత్వ పాలన అందించడానికి ఆయన సూచనల అవసరం ఉందని అన్నారు.

ఎమ్సీహెచ్చార్డీ సందర్శించిన సీఎం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎమ్సీహెచ్చార్డీ)ని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సందర్శించారు. ఆదివారంనాడాయన రాష్ట్ర ...13లో

బతుకులు ఆగం..!

జీడీపీ పెరిగింది సరే..కుటుంబ వ్యయం తగ్గుతుందెందుకు?

- పడిపోతున్న ఆదాయాలు
- ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పెరిగిన కష్టాలు
- వినియోగ వ్యయం తగ్గిపోతోంది



ఇటీవల విడుదలైన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) గణాంకాలు ప్రభుత్వ వర్గాలకు, వాటికి మద్దతు తెలిపే ఆర్థికవేత్తలకు ఆనందం కలిగించి ఉంటాయి. 2023-24 రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.6%గా నమోదైంది. తొలి త్రైమాసికంలో ఈ వృద్ధి 7.8%గా ఉంది. సగటున ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్థభాగంలో జీడీపీ 7.7% వృద్ధి రేటు సాధించింది. ఈ గణాంకాలపై ప్రధాని నరేంద్ర మోడీ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ఇది ఫలితమని చెప్పుకొచ్చారు. అయితే దేశ ఆర్థిక పరిస్థితి ఆశించినంత గొప్పగా లేదని ఈ గణాంకాలు చెబుతున్నాయి.

న్యూఢిల్లీ : ఆర్థిక కష్టాలన్నింటికీ 7.6% వృద్ధి రేటు పరిష్కారం చూపుతుందని ప్రభుత్వ పెద్దలు నమ్ముతున్నప్పటికీ అసలు గణాంకాలు ఏం చెబుతున్నాయో పరిశీలించాల్సిన అవసరం ఉంది. రెండో త్రైమాసికంలో (జూలై-సెప్టెంబర్) ప్రైవేటు తుది వినియోగ వ్యయం (పీఎఫ్‌సీఈ) కేవలం 3.1% మాత్రమే పెరిగింది. పీఎఫ్‌సీఈ అంటే దేశంలోని అన్ని కుటుంబాలు, వ్యాపార సంస్థలు, ఇతర కంపెనీలు చేసిన మొత్తం ఖర్చు. జీడీపీ లెక్కించే దేశ నగటు ఉత్పత్తిలో ఇది ఓ ముఖ్యమైన భాగం. జీడీపీలో ఇది సుమారు 57%గా ఉంటుంది. ప్రజలు వస్తువులు, సేవలు కొనుగోలు చేయడానికి ఎక్కువ ఖర్చు చేసినప్పుడు ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. ప్రజలు ఎక్కువ ఖర్చు చేయకపోతే ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగదు. కాబట్టి ప్రజల కొనుగోలు, ఆదాయ శక్తిని లెక్కించ డానికి పీఎఫ్‌సీఈ ఉపయోగపడుతుంది.

దేశంలో వినియోగ వ్యయం కోవిడ్ కాలంలో పడిపోయింది. 2021-22లో అది మళ్లీ గాడిన పడింది. అయితే గత సంవత్సరం నుండి వినియోగ వ్యయం దారుణంగా తగ్గింది. గత సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ మధ్య ఇది 2.2%కి పడిపోయింది. గడచిన త్రైమాసిక కాలంలో కొంచెం పెరిగి 2.8%కి చేరింది. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో వినియోగ వ్యయం పెరిగినా రెండో త్రైమాసికంలో తగ్గింది. వినియోగ వ్యయం తగ్గడానికి కారణమేమిటి? ఖర్చు చేయడానికి కావాల్సిన ఆదాయం ప్రజల వద్ద లేకపోవడమే. ప్రజలు తక్కువ ఆదాయంతో ఎలాగో ఒకలా బతుకులు నెట్టుకొ స్తుంటే.. మూలిగే నక్కపై తాటికాయ పడిన విధంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తోడ య్యాయి. అయితే జీడీపీలో ఇవి ప్రత్యక్షంగా ప్రతిబింబించవు. కానీ వాటి నీడలు తక్కువగా ఉన్న వినియోగ వ్యయ వృద్ధి స్థాయిలలో స్పష్టంగా కన్పిస్తాయి.

> ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడమే. అప్పుడే ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకుంటాయి. ప్రజలకు కొంత ఊరట లభిస్తుంది. కానీ జీడీపీలో ప్రభుత్వ వ్యయం తగ్గిపోతోంది. అదే ఆందోళన కలిగించే విషయం.

జీడీపీకి, దాని వృద్ధికి ఏయే రంగాలు ఎంత మేరకు దోహదపడుతున్నాయో తెలిపే గణాంకాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. వీటి ప్రకారం వ్యవసాయ రంగం పాత్ర స్వల్పంగా ఉండడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. తయారీ రంగం, మైనింగ్, నిర్మాణం, విద్యుత్, నీరు వంటివి జీడీపీ వృద్ధికి దోహదపడుతున్నప్ప టికీ వ్యవసాయ రంగం కారణంగా ఆ వృద్ధి ఆశించిన స్థాయిలో ఉండడం ...13లో

మంత్రులకు ఛాంబర్స్ కేటాయింపు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయా శాఖల మంత్రులకు ఛాంబర్స్ కేటాయిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్కకు సచివాలయంలోని రెండో అంతస్తులో 10,11,12 గదులను కేటాయించారు. ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డికి నాల్గవ అంతస్తులో రూమ్ నెంబర్లు 27, 28, 29 కేటాయించారు. ఆరోగ్యం, ...13లో

54 కార్పొరేషన్ల చైర్మన్ల నియామకం రద్దు : జీవో జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 54 కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్ల నియామకాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

నియామకం రద్దయిన వారిలో విజయసింహారెడ్డి, తాడికొండ రాజయ్య, కొండబాల కోటేశ్వర రావు, గట్టుతిమ్మప్ప, మార రంగారెడ్డి, కంచర్ల రామక్రిష్ణారెడ్డి, వరప్రసాద్ రావు, వేద రజిని, పిట్టల రవీందర్, దూదిమెంట్ల బాలరాజు యాదవ్, పల్లె రవికుమార్, ప్రొఫెసర్ కె.లింబాద్రి తదితరులున్నారు.

19న ఇండియా సమావేశం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇండియా గ్రూప్ నేతలు త్వరలో సమావేశం కానున్నారు. డిసెంబర్ 19న ఢిల్లీలో ఈ సమావేశం జరగనుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఎన్డీఏను ఓడించాలని నేతలు భావిస్తున్నారు. అయితే ఈసారి జరిగే సమావేశంలో కాంగ్రెస్ కఠిన పరిస్థితులు ఎదుర్కొంటోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ మూడు రాష్ట్రాల్లో ఘోర ఓటమిపాలైంది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లో బీజేపీ విజయం సాధించింది.

కాంగ్రెస్ గెలుపు తెలంగాణలో మినహా మిగతా రాష్ట్రాల్లో చెప్పుకోదగ్గ ఫలితాలు ఆ పార్టీ సాధించలేదు. దీంతో ప్రధాన ప్రతిపక్షం, ఇండియా కూటమికి చెందిన ప్రధాన పార్టీ కాంగ్రెస్ పై సీట్ల పంపకంలో ఒత్తిడి తెచ్చే అవకాశమూ లేకపోలేదు.

సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో విభేదాలను కూడా కాంగ్రెస్ పరిష్కరించుకోవడంతో.. ఆయన కూడా త్వరలో జరిగే సమావేశానికి హాజరుకానున్నట్టు తెలుస్తోంది.

అఖిలేష్, బీహార్ సీఎం నితీష్ కుమార్ గైర్హాజరుతో డిసెంబర్ 6న జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో కూడిన ఎన్డీఏ కూటమిని ఢీ కొట్టడానికి ప్రతిపక్ష నేతలు ఇండియా కూటమిగా జతకట్టారు.

మెత్తబడ్డ అఖిలేశ్

కాంగ్రెస్ పట్ల సానుకూల వైఖరి

- ఆ పార్టీతో కలిసి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని వెల్లడి




లక్నో : కాంగ్రెస్ పట్ల కొంత ఆగ్రహంతో ఉన్న సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ చల్లబడ్డారు. ఎట్టకేలకు కాంగ్రెస్ పట్ల సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని అఖిలేశ్ తెలిపారు. వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో సీట్ల పంపకంపై కాంగ్రెస్, ఎస్పీ మధ్య వాగ్వాదం నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా అఖిలేశ్ ఒక మెట్టు దిగివచ్చి కాంగ్రెస్‌తో కలిసి బీజేపీని ఓడిస్తానని చెప్పటం గమనార్హం. "సమాజ్‌వాదీ పార్టీ మొదటి రోజు నుంచి బీజేపీతో పోరాడాలని లక్ష్యంగా పెట్టుకున్నది. మేము ఏ పార్టీతోనైనా పొత్తు పెట్టుకున్నప్పుడల్లా గౌరవంగా కలిసి వచ్చాము" అని అఖిలేశ్ యాదవ్ లక్నోలో విలేకరుల సమావేశంలో అన్నారు. ఇటీవల ముగిసిన మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్, ఎస్పీలు ఒక ఒప్పందాన్ని ...13లో

రేవంతే టీపీసీసీ చీఫ్

పార్లమెంటు ఎన్నికల తర్వాతే కాంగ్రెస్‌కు నూతన సారథి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక... టీపీసీసీ నూతన రథసారథి ఎవరవుతారనే చర్చ మొదలైంది. పార్లమెంటు ఎన్నికల తర్వాతే టీపీసీసీ అధ్యక్షున్ని అధిష్టానం నియమిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. రేవంత్ సారథ్యంలోనే పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయని తెలిపాయి. ఏఐసీసీ అధిష్టానం కూడా పార్లమెంటు ఎన్నికల వరకు అధ్యక్షున్ని మార్చేది లేదని తేల్చి చెప్పినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి తర్వాత సమర్థవంతమైన నాయకుడెవరు? అనే చర్చలు సాగుతున్నాయి. ఏ సామాజిక తరగతికి ఇస్తారు? అనేది కూడా చర్చనీయాంశమవు తున్నది. గతంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆ పదవిలో ఉండగా, ఇప్పుడు రేవంత్‌రెడ్డి కొనసాగుతున్నారు.గతంలో ఆ పదవి ఆశించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కీలక నేతలంతా ప్రస్తుతం రాష్ట్ర మంత్రులయ్యారు. కీలకమైన నేతలందరికీ మంత్రి పదవులు దక్కాయి. మరో ఆరుగురికి మంత్రులయ్యే అవకాశం ఉన్నది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరా బాద్ జిల్లాలకు ఇప్పటివరకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం దక్కలేదు. అక్కడి నుంచి సీనియర్, జూనియర్ నేతలకు మంత్రి పదవులు దక్కే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కీలకమైన నేతలు మంత్రి పదవుల్లో ఉంటే, మిగిలిన నేతలకు టీపీసీసీ పదవి దక్కే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు చెప్పాయి. ఈసారి బీసీ సామాజిక తరగతికి పెద్ద పీట వేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటు నియోజకవర్గానికి రెండు చొప్పున మొత్తం 34 సీట్లు ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో మారిన పరిస్థితుల్లో బీసీలకు 24 సీట్లు మాత్రమే దక్కాయి. దీంతో పార్టీలో ఆ సామాజికతరగతికి చెందిన కీలకమైన నేతలు కొంత అసంతృప్తి చెందుతున్నారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్ష పదవిని ఆ తరగతికి చెందిన నేతలకు ఇచ్చే అవకాశం ఉన్నట్టు చర్చ జరుగుతున్నది. టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమాం "గౌడ్, మధు యాష్కీగౌడ్, ఓబీసీ జాతీయ నేత కత్తి వెంకటస్వామిగౌడ్‌తోపాటు మరి ...13లో



సిర్పూర్-కాగజ్‌నగర్ రైల్లో లైనర్ల పట్టివేత



- చెలరేగిన మంటలు
- బీబీనగర్‌లో రైలు నిలిపివేత

నవతెలంగాణ-భువనగిరి

సికింద్రాబాద్ నుంచి సిర్పూర్-కాగజ్‌నగర్ వెళ్లే రైలులో ఆదివారం ఉదయం 8.45 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో బీబీనగర్‌లో రైలును నిలిపివేశారు. బ్రేక్ లైనర్లు పట్టివేయడంతో ఈ మంటలు వచ్చినట్టు రైల్వే అధికారులు తెలిపారు. రైలు బ్రేక్ నుంచి మంటలు చెలరేగడంతో ప్రయాణికులు చైన్ లాగి నిలిపివేశారు. సికింద్రాబాద్ నుంచి రైల్వే సిబ్బంది వచ్చి సమస్యను గుర్తించి బ్రేక్ లైనర్లకు మరమ్మతులు చేపట్టారు. సుమారు 45 నిమిషాల పాటు రైలు నిలిపివేయడంతో ఆ మార్గం గుండా వెళ్లే రైళ్లను ఇతర మార్గం ద్వారా తరలించారు.

పలు గూడ్స్ రైళ్లను రద్దు చేశారు. పలు రైళ్లు సుమారు గంట నుంచి రెండు గంటల పాటు ఆలస్యంగా నడిచాయి. కాగా, అగ్నిప్రమాదంలో రైల్లో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

అడవులు, పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తాం : మంత్రి కొండా సురేఖ



- మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీఎఫ్ డోబ్రియల్, అటవీశాఖ అధికారులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో అడవులు, పర్యావరణ పరిరక్షణ కోసం, పచ్చదనం మరింత పెంచేందుకు కృషిచేస్తామని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖకు పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, అటవీ శాఖ ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ఇతర అధికారులు, పండితులు మంత్రి దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

భూ తగాదాలో వ్యక్తిపై చేయి చేసుకున్న ఎస్ఐ

- స్పృహ కోల్పోయి.. మృతిచెందిన బాధితుడు
- ఆస్పత్రి ఎదుట మృతుని బంధువుల ధర్నా

నవతెలంగాణ- చింతపల్లి

భూతగాదాలో ఎస్ఐ చేయి చేసుకోవడంతో ఓ వ్యక్తి స్పృహ కోల్పోవడంతో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందిన ఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో ఆదివారం జరిగింది. వివరాల్లోకెళ్తే.. మండలంలోని పాలెంతండా గ్రామానికి చెందిన నేనావత్ సూర్య(55), నేనావత్ భీమ్లా అన్నదమ్ములు. నేనావత్ సూర్య కుమారుడైన నేనావత్ రాజేష్ తన బాబాయి నేనావత్ భీమ్లా దగ్గర రూ.3 లక్షలు అప్పు తీసుకున్నాడు. ఈ విషయంలో వారిద్దరి మధ్య కొంతకాలంగా పంచాయితీ నడుస్తోంది. కాగా ఇటీవల కాలంలో సూర్య, భీమ్లా తల్లి మృతి చెందింది. తల్లి పేరు మీద ఉన్న భూమిని సమానంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గ్రామపెద్దలు సూచించారు. కాగా తన అన్న కుమారుడు రాజేష్ తనకు రూ.3 లక్షలు ఇవ్వకుండా గొడవపడుతున్నాడంటూ భీమ్లా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దాంతో ఎస్ఐ సతీష్‌రెడ్డి రాజేష్‌ను, అతని తండ్రి సూర్యను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించాడు. ఈ క్రమంలో ఎస్ఐ ఇద్దరి అన్నదమ్ముళ్లకు సర్దిచెప్పినప్పటికీ వినలేదు. అదే సమయంలో భూమి విషయంలో ఎందుకు తలదూరుస్తున్నారని రాజేష్ ఎస్ఐను ప్రశ్నించడంతో.. పోలీసులు తన కొడుకును కొడతారేమోనని.. అడ్డంగా నిలబడతాడు. ఈ క్రమంలో ఎస్ఐ సూర్యను కొట్టడంతో కింద పడి స్పృహకోల్పోయాడు. దాంతో సూర్యను దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బీపీ ఎక్కువ కావడంతో మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. ఆగ్రహించిన మృతుని బంధువులు పోలీసుల దౌర్జన్యం నశించాలంటూ ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. వ్యక్తి మరణించడంతో ఎస్ఐ స్టేషన్ నుంచి వెళ్లిపోవడమే కాక, ఫోన్‌లో కూడా అందుబాటులోకి రాలేదు. సీఐ కూడా అందుబాటులో లేకపోరు.

అట్లాంటాలో కాల్పులు - ముగ్గురు మృతి

న్యూయార్క్ : అమెరికాలోని అట్లాంటాలో శనివారం సాయంత్రం జరిగిన కాల్పుల్లో ముగ్గురు చనిపోయారు. మరొకరు గాయపడ్డారు. పీచ్‌ట్రీ రోడ్ ఎన్ఇలో స్థానిక కాలమానం ప్రకారం.. శనివారం సాయంత్రం 6.25 గంటల ప్రాంతంలో ఈ కాల్పులు చోటుచేసుకున్నట్లు అట్లాంటా పోలీసు విభాగం అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలోనే ముగ్గురు చనిపోయారని, మరొకరు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మూల హిందూత్వ ఓట్ల ఏకీకరణ వల్లే బీజేపీ గెలుపు

మీడియాపై నియంత్రణ, ధనబలం కూడా కారణమే

- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో
- ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ బిల్లులను సభా సంఘానికి పంపాలని డిమాండ్
- జమ్ముకాశ్మీర్‌లో తక్షణమే ఎన్నికలు జరపాలి

న్యూఢిల్లీ : మత, కుల ప్రాతిపదికన ప్రజల్లో చీలికలు తేవడం, మీడియాపై నియంత్రణ, ధనబలం వల్లే ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ స్పష్టమైన విజయాన్ని సాధించిందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తెలిపింది. కాంగ్రెస్ పార్టీ 2018 నాటి ఓట్ల కంటే ఎక్కువో లేదా తక్కువో ఓటింగ్ నిలబెట్టుకున్నా.. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఆ పార్టీ అధికారాన్ని కోల్పోయిందని పేర్కొంది. మూడు రాష్ట్రాల్లోనూ బీజేపీ తన ఓటు షేర్ పెంచుకుందని పొలిట్‌బ్యూరో విశ్లేషించింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. మూడు రాష్ట్రాల్లోనూ మూల హిందూత్వ ఓటు ఏకీకరణ జరిగిందని పొలిట్‌బ్యూరో ఆందోళన వ్యక్తం చేసింది. అత్యధిక స్థాయిలో మీడియా సంస్థలపై బీజేపీ నియంత్రణ కలిగివుండటం, భారీ స్థాయిలో ధనబలం, కులాల ప్రాతిపదికన విరక్తికర చీలికలు తీసుకురావడం ఆ పార్టీ విజయానికి దారితీశాయని పేర్కొంది. తెలంగాణలో రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్/బీఆర్ఎస్‌ని ఓడించి కాంగ్రెస్ నిర్ణయాత్మక విజయాన్ని సాధించిందని తెలిపింది. ఏది ఏమైనా బీజేపీ తన స్థాయిని ఇక్కడ కూడా మెరుగుపర్చుకుందని పేర్కొంది. ప్రజల జీవనోపాధులను రక్షించడానికి, ప్రజాతంత్ర హక్కులను, పౌర స్వేచ్ఛలను కాపడడానికి, గణతంత్ర భారతావని లౌకిక ప్రజాతంత్ర లక్షణాన్ని పరిరక్షించేందుకు లౌకిక, ప్రజాతంత్ర శక్తులు సాగిస్తున్న ప్రయత్నాలను రెట్టింపు చేయాల్సిన అవసరాన్ని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

మిచౌంగ్ బాధితులను ఆదుకోవాలి

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మిచౌంగ్ తుపాను కారణంగా భారీస్థాయిలో నష్టం వాటిల్లడం పట్ల సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్ర విచారం వ్యక్తం చేసింది. తమిళనాడులో 24 మంది, ఆంధ్రప్రదేశ్‌లో ఏడుగురు చొప్పున ప్రాణాలు కోల్పోయారని పేర్కొంది. వేలాది హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు ధ్వంసమయ్యాయని ఆందోళన వ్యక్తం చేసింది. ముంపు ప్రాంతాల్లో వరద నీరు నిలిచిపోవడంతో ఇంకా ముప్పు కొనసాగుతోందని పేర్కొంది.

కేంద్ర ప్రభుత్వం కష్టకాలంలో ఉన్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌కు తగినన్ని తాత్కాలిక నిధులను కూడా ఇప్పటి వరకు ఇవ్వడం లేదని పొలిట్‌బ్యూరో విమర్శించింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉదారంగా స్పందించి పునరావాసానికి అవసరమైన వనరులను, సాంకేతిక సహకారాన్ని అందించాలని కోరింది.

పాలస్తీనియన్లపై మారణకాండ

గాజాలోనూ, అలాగే వెస్ట్‌బ్యాంక్‌లోనూ పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మారణకాండలో ఇప్పటి వరకు 17 వేల మంది పౌరులు చనిపోయారని, వీరిలో 70 శాతం మంది మహిళలు, చిన్నారులే ఉన్నారని సిపిఎం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ జాతి విద్వేష దాడులకు ముగింపు పలకాలని, తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి, ఇజ్రాయిల్ బంధీలను విడుదల చేయాలని ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయని పొలిట్‌బ్యూరో తెలిపింది. తక్షణమే కాల్పుల విరమణ, ఇజ్రాయిలీ బంధీలందరినీ విడుదల చేయాలని పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఏకగ్రీవంగా తీర్మానం చేసే చివరి దశలో దానిని ఈ నెల 8న అమెరికా వీటో చేసి అడ్డుకోవడాన్ని పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. తక్షణమే కాల్పులు విరమణ ప్రకటించాల్సిందిగా మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేయాలని పొలిట్‌బ్యూరో పునరుద్ఘాటించింది.

తిరువనంతపురంలో కేంద్ర కమిటీ సమావేశం

కేరళ రాజధాని తిరువనంతపురంలో జనవరి 28 నుంచి 30 వరకు కేంద్ర కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఎం తెలిపింది.

ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ చట్టాల మార్పు బిల్లులపై...

భారత శిక్షాస్మృతి (ఐపీసీ), నేర ప్రక్రియా స్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్)లను మార్చేసేందుకు ఉద్దేశించిన బిల్లులను పార్లమెంటరీ జాయింట్ సెలెక్ట్ కమిటీ పంపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ మూడు కీలకమైన చట్టాలను మార్చేసేందుకు పార్లమెంటులో బిల్లులు ప్రవేశపెట్టి హడావిడిగా ఆమోదింపజేసుకోవాలని మోడీ ప్రభుత్వం చూస్తోంది. ఈ ముసాయిదా బిల్లులలో అనేక తీవ్రమైన లోపాలున్నాయని, ప్రజాతంత్ర హక్కులకు, పౌర స్వేచ్ఛలకు, క్రిమినల్ న్యాయ వ్యవస్థపై తీవ్ర పరిణామాలకు దారితీసే ప్రమాదముందని పేర్కొంది.

ఈ బిల్లులను సమీక్షించేందుకు లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సెలెక్ట్ కమిటీకి తప్పనిసరిగా పంపాలని డిమాండ్ చేసింది. ఆ తర్వాత మాత్రమే వాటిని చట్టాలుగా చేసుకోవచ్చునని పేర్కొంది.

జమ్ముకాశ్మీర్‌లో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి

నియోజకవర్గాల పునిర్వ్యభజన (డీలిమిటేషన్) ప్రక్రియను పూర్తి చేసి, తుది ఓటర్ల జాబితా ప్రకటించి, రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పామని చెప్పుకుంటున్నందున జమ్ముకాశ్మీర్‌లో తక్షణమే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. 2018లోనే జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాల్సివుండేది. కాశ్మీర్ పునర్విభజన చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగానే ఆ చట్టానికి సవరణలు చేస్తూ రెండు బిల్లులను లోక్‌సభ ఇటీవల ఆమోదించిందని సిపిఎం తెలిపింది. దీనిపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు రిజర్వు చేయగా..ఈ నెల 11న వెలువరించనుంది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకూ ఆగకుండానే హడావిడిగా చట్టాన్ని సవరించడం ప్రజాస్వామ్య, న్యాయ ప్రక్రియలను రెండింటినీ ఉల్లంఘించడమేనని సీపీఐ(ఎం) తప్పుబట్టింది. అంతేకాకుండా ఎన్నికైన సభ్యులుండాల్సిన శాసనసభకు సభ్యులను నామినేట్ చేసే అధికారాన్ని లెఫ్టినెంట్ గవర్నరుకు కట్టబెడుతూ ఈ సవరణలు చేశారని తెలిపింది. ఇది పూర్తిగా అప్రజాస్వామిక చర్య అని సిపిఎం ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇటువంటి నామినేషన్స్ ఏవున్నా అవి ఎన్నికైన చట్టసభ ద్వారానే జరగాలని, అంతేకాని ఏ విధంగానూ ఎన్నిక కానట్టువంటి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ద్వారా ఈ నామినేషన్లు ఉండరాదని సిపిఎం స్పష్టం చేసింది.

ఉత్తరాఖండ్‌లోని టెన్నెల్ ప్రమాదం
కార్మికులను రక్షించిన కార్మికులకు సీఐటీయూ సన్మానం



నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను రక్షించడంలో కార్మికులే కీలక పాత్ర పోషించారని కార్మిక సంఘాల నేతలు తెలిపారు. దేశంలోని కార్మికులకు తగిన వేతనాలు, ఇతర ప్రయోజనాలను డిమాండ్ చేశారు. సీఐటీయూ ప్రధాన కార్యాలయం బీటీఆర్ భవన్‌లో కార్మిక సంఘాలన్నీ ఉమ్మడిగా సిల్క్యారా సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడిన కార్మికులను సన్మానం చేశారు. మిషన్‌లో పాల్గొన్న పన్నెండు మందికి సన్మానం చేశారు. రెస్క్యూ మిషన్ చాలా కష్టతరమైనదని జట్టుకు నాయకత్వం వహించిన వకీల్ హసన్ తెలిపారు. కార్మిక వర్గాన్ని విభజించేందుకు ఒక వర్గం నిరంతరం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. రెస్క్యూ మిషన్‌లో మత భేదాలు పట్టింపు లేదని, పరస్పర అపనమ్మకం, విభజన సృష్టించే అన్ని ఎత్తుగడలకు స్వస్తి పలకాలని హసన్ పిలుపునిచ్చారు. 26 గంటల పాటు నిరంతరాయంగా పనిచేస్తూనే చిక్కుకుపోయిన వారి కుటుంబాల గురించి ఆలోచించినట్టు కార్మికుల వద్దకు తొలుత చేరుకున్న మున్నా ఖురేషీ తెలిపారు. అన్నింటికంటే, ఐదుగురు హిందూ సోదరులు, ఏడుగురు ముస్లిం సోదరులు మిషన్‌ను విజయవంతం చేశారని తెలిపారు. ఖురేషీ మతపరమైన విభేదాలను కొట్టిపారేశారు. ఇతర కార్మికులు మోను, అన్సారీ తదితరులు మాట్లాడారు. కాగా, సమావేశంలో ఢిల్లీ సైన్స్ ఫోరం ప్రతినిధి డి.రఘునందన్ మాట్లాడుతూ సిల్క్యారా టన్నెల్ సహా చార్ధామ్ ప్రాజెక్టు పర్యావరణ చట్టాలను ఉల్లంఘిస్తున్నదని విమర్శించారు. సొరంగం తప్పించుకునే మార్గం కూడా లేదని అన్నారు.

900 కిలో మీటర్ల పొడవైన ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అంచనాను దాటవేయడానికి ప్రభుత్వం దీనిని 50 చిన్న ప్రాజెక్టులుగా మార్చిందని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా సీరియస్‌గా తీసుకోలేదన్నారు.

సిఐటియు, ఏఐటియుసి, హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ, ఏఐయూటీయూసీ, టీయూసీసీ, సేవా, ఎల్పిఎఫ్, ఏఐసీసీటీయూ, యూటీయూసీ, ఎంఈసీ, యూటీయూసీ, ఎంఈసీ, ఐసీటీయూ, ఐఎఫ్టీయూ, ఎంఈసీ, ఐసీటీయూ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం జరిగింది.

విద్యుత్ శాఖలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

- బాధ్యులైన కేసీఆర్, జగదీశ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- ప్రజలకు అందుబాటులో ఉంటా :మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ విద్యుత్ సంస్థలో రూ.85 వేల కోట్ల బకాయిలకు బాధ్యులైన కేసీఆర్, జగదీశ్‌రెడ్డి, విద్యుత్ అధికారులపై తక్షణమే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగదీశ్‌రెడ్డి పదేండ్లుగా బాధ్యతలు చేపట్టిన విద్యుత్ శాఖలో రూ.85 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వివిధ శాఖల్లో ఫైల్స్ మాయం కావడం దురదృష్టకరమన్నారు. వాటిపై విచారణ చేపట్టి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో జరిగిన అవినీతిపైనా సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పిన జగదీశ్‌రెడ్డి మేనమామ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ నిర్వహిస్తూ నిరుద్యోగుల నుంచి రూ.63.60లక్షలు వసూళ్లు చేసి ఉద్యోగం, డబ్బులు తిరిగి ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డాడని తెలిపారు. కూరగాయల మార్కెట్ వ్యాపారులకు అనుకూలంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను తీర్చిదిద్దుతామన్నారు. జిల్లా కేంద్రంలో రియాల్టర్లు అక్రమంగా భూములు ఆక్రమించారని, అలాగే బీఆర్ఎస్ నాయకులకు కేటాయించిన ప్రభుత్వ భూములపైనా విచారణ జరిపి అర్హులైన పేదలకు వాటిని అందించేలా కృషి చేస్తామని తెలిపారు. దళిత, బీసీ, మైనార్టీ బంధుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరారు. పట్టణంలో పాత జాతీయ రహదారి విస్తరణలో నష్టపోయిన బాధితులకు న్యాయం చేస్తానన్నారు. తాను ఎన్నికలకు ముందు సూర్యాపేట ప్రజలకు కొన్ని హామీలు ఇచ్చానని, వాటిని నెరవేర్చడానికి ముఖ్యమంత్రితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల, భానుపురి యూనివర్సిటీ ఏర్పాటు.. తదితర విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందేలా చూస్తానని స్పష్టం చేశారు. సూర్యాపేట ఎన్నికల్లో నైతిక విజయం తనదేనని, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా తానే ఐదేండ్ల పాటు ఉంటానని, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్‌రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్ చింతమళ్ళ రమేశ్, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతుభాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బాలుగౌడ్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వెంటే కాంగ్రెస్ సర్కార్



ప్రతి పేద కుటుంబానికి రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ వర్తింపు

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- రెండు రోజుల్లో రెండు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం : ప్రారంభించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ చేసిన ఆరు గ్యారంటీల్లో రెండింటినీ రెండు రోజుల్లోనే ప్రభుత్వం అమలు చేసిందని, ఇది ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని వైద్యారోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులో తెచ్చిన మహాలక్ష్మి పథకాలను సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేట బస్టాండ్ ఆవరణలో ఆదివారం మంత్రి ప్రారంభించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం బస్సులను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీని మొదలుపెట్టామని, అదే ఆరోగ్యశ్రీతో ప్రతి పేద కుటుంబానికి రూ.10 లక్షల వరకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యాన్ని అందజేస్తామన్నారు. రూ.ఐదు లక్షల పరిమితిని రూ.పది లక్షలకు పెంచినట్టు తెలిపారు. పేదవాడు ఆరోగ్యానికి సంబంధించి అప్పులపాలు కావొద్దని, కాంగ్రెస్ సర్కారు ప్రజల వెంట ఉందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. తెలంగాణ మహిళలు ఏ పుణ్యక్షేత్రమైనా, మారుమూల ప్రాంతమైనా వెళ్లేలా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని మొదలుపెట్టామన్నారు. ఇది కాంగ్రెస్ రెండో వాగ్దానమని చెప్పారు. ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ నిర్వీర్యం కాకుండా కాపాడుతాం

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీ నిర్వీర్యం కాకుండా కొత్త ప్రభుత్వం కాపాడుకుంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో ఆటో డ్రైవర్లు బాధపడుతున్నట్టు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. అన్ని సంఘాలతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన సంఘాలను చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. మంత్రి అయ్యాక ఆయన మొదటిసారి ఆదివారం గాంధీభవన్‌కు వచ్చారు. టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. గ్యారంటీలను చేయడంలో కాంగ్రెస్‌పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి కమిట్‌మెంట్ ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకఛత్రాధిపత్యంగా ఉండదని భరోసా ఇచ్చారు. సోనియా గాంధీ ఇచ్చిన ఆరు హామీల్లో రెండు అమలు చేశామని తెలిపారు. తొమ్మిది వేలకు పైగా బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని చెప్పారు.

ప్రతి రోజు 45 లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని వివరించారు. ఈ పథకం రవాణా శాఖ పరిధిలోకి వస్తుంది కాబట్టి ఆ శాఖ మంత్రిగా చాలా సంతోషంగా ఉందన్నారు.

సచివాలయం, ప్రగతిభవన్‌కు వచ్చేందుకు గత పాలకులు ప్రజలకు అనుమతి ఇవ్వలేదని విమర్శించారు. వాటిని పూర్తిగా కొత్త ప్రభుత్వం మార్చిందని తెలిపారు. ప్రజల సమస్యలు వినేందుకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామనీ, అన్ని జిల్లాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని పొన్నం వెల్లడించారు.

రాజన్న ఆలయంలో నకి'లీలలు'

నకిలీ ధృవపత్రాలతో ఆలయ ఏఈఓ హరికిషన్ పదోన్నతి?

- ప్రవేశం తీసుకుంది సేలంలో.. పట్టా పొందింది బీహార్‌లో..
- ఆలయ రిటైర్డ్ ఉద్యోగి నామాల రాజేందర్ ఫిర్యాదుతో..
- అలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- ఇదే వరసలో మరికొందరూ...?



నవతెలంగాణ - వేములవాడ

దక్షిణాకాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నకిలీ ధృవపత్రాల భాగోతం కలకలం సృష్టించేట్టు తెలుస్తోంది. ఇప్పటికవరకు కేవలం భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, లడ్డు తయారీలో నాణ్యతా లోపం, శానిటేషన్ విభాగం నిర్లక్ష్యం, బ్లాక్‌లో టికెట్ల విక్రయం, సిబ్బంది చేతివాటం వంటి పలు విషయాల్లో వార్తల్లోకెక్కిన రాజన్న ఆలయం.. ఇప్పుడు ఏకంగా నకిలీ ధృవపత్రాలతో పదోన్నతి పొందిన ఉద్యోగుల వ్యవహార శైలితో మరోమారు సంచలనం సృష్టించనుంది. రాజన్న ఆలయంలో ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న ఎస్.హరికిషన్ నకిలీ ధృవపత్రాలు సమర్పించి పదోన్నతి పొందినట్టు సమాచారం. దీనికి తోడు ఆలయాధికారులు సైతం సీనియర్లను కాదని, హరికిషన్‌కు పదోన్నతి కల్పించి, కీలక బాధ్యతలు అప్పగించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై గతంలోనే కొంతమంది ఉద్యోగులు దేవాదాయ శాఖ కమిషనర్‌కు, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా సదరు ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదనే వాదనలు వినిపించాయి.

ప్రవేశం తీసుకుంది సేలంలో.. పట్టా పొందింది బీహార్‌లో..

హరికిషన్ నకిలీ ధృవపత్రాల విషయంలో ఆయన చేసిన తప్పును ఆయనే బయటకు తీసుకొచ్చేలా చేసుకున్నాడనే విషయం తెలుస్తోంది. ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ఇంటర్మీడియట్ అర్హత కలిగిఉన్న హరికిషన్ పదోన్నతి పొందే సమయానికి డిగ్రీ పట్టాను సంపాదించాడు. అది కూడా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏ ఒక్క యూనివర్సిటీల్లో కాకుండా తమిళనాడులోని సేలం, బీహార్‌లోని మరో యూనివర్సిటీలో డిగ్రీ చదివినట్టు పట్టాలు సమర్పించాడు. ఇందులో కనీసం ఆయన పూర్తి పేరు, తండ్రిపేరు, పుట్టిన తేదీ వంటి ప్రాథమిక వివరాలు కూడా సరిగ్గా లేకపోవడంతో అనుమానం వచ్చిన అధికారులు సదరు విద్యార్థికి సంబంధించిన అకాడమీ వివరాలు తెలపాలని కోరుతూ యూనివర్శిటీలకు లేఖలు రాశారు. వాటిపై ఇంతవరకు ఎలాంటి జవాబు రాలేదు. దీంతో హరికిషన్ సర్టిఫికేట్ల విషయంలో అనుమానాలు రెట్టింపయ్యాయి.

ఇదే వరసలో మరికొందరు..?

మరోవైపు ఈ విషయంలో కేవలం హరికిషనే కాకుండా ఇదే వరసలో మరికొంత మంది ఉద్యోగులు ఉన్నట్టు తెలుస్తోంది. హరికిషన్ మాదిరే మరికొంత మంది ఉద్యోగులు నకిలీ ధృవపత్రాలు సమర్పించి, అక్రమ మార్గంలో పదోన్నతులు పొందినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రాజన్న ఆలయంలో ఇలాంటి నకిలీలు ఉంటూ, అందులోనూ కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ అటు అధికారులను, ఇటు కింది స్థాయి ఉద్యోగులను, సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తూ కాలం వెల్లదీస్తున్న నకిలీలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి నకిలీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆలయ ఉద్యోగులు, సిబ్బందితో పాటు భక్తులు కోరుతున్నారు.

రిటైర్డ్ ఉద్యోగి ఫిర్యాదుతో వెలుగులోకి...

కొన్నేండ్లుగా నకిలీ ధృవపత్రాలపై ఆలయంలో తీవ్ర చర్చ జరుగుతున్నప్పటికీ సరైన ఆధారాలు లేకపోవడంతో ఎవరూ దీనిపై దృష్టిసారించలేదు. అయితే ఆలయంలో సూపరిండెంటెండ్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన నామాల రాజేందర్ ఈ నకిలీ తంతు విషయమై హరికిషన్‌పై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఎలాంటి స్పందన లేకపోవడంతో చివరికి నవంబర్ నెలలో హరికిషన్ నకిలీ ధృవపత్రాల విషయంలో అన్ని ఆధారాలతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్టయింది.

'గ్యారెంటీ'లేదన్న పెద్దలకు చెంపపెట్టు

ఇప్పటికే రెండు గ్యారంటీలు అమలు: ఉపముఖ్యమంత్రి భట్టి

- విశ్వసనీయతను నిలుపుకుంటాం : మంత్రి పొంగులేటి
- ప్రశాంత ఖమ్మాన్ని స్థాపిస్తాం : మంత్రి తుమ్మల
- మంత్రులకు జిల్లాల్లో ఘనస్వాగతం



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఆరు గ్యారంటీకు వారెంటీ లేదన్న పెద్దలకు చెంపపెట్టుగా ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేశామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదింట తొమ్మిది నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌ను గెలిపించి, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి తొలిసారి ముగ్గురు మంత్రులు ఆదివారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా నాయకన్‌గూడెం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారికి ఘనస్వాగతం పలికారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ.10లక్షలకు విస్తరింపజేస్తూ కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రారంభించారు. అనంతరం ఖమ్మం పాతబస్టాండ్‌లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ 'మహాలక్ష్మి' పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను కలిసి ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లామని, ప్రతి ఇంటికీ చేరేలా మేనిఫెస్టోలో పొందుపర్చామని తెలిపారు. నాటి ప్రభుత్వ పెద్దలు ఆరు గ్యారంటీలకు వారెంటీ లేదని ఎద్దేవా చేశారని, కానీ ఇప్పటికే రెండు గ్యారంటీలను అమల్లోకి తెచ్చామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు అంకితం చేశామని, తమదీ ప్రజా ప్రభుత్వంగా అభివర్ణించారు. సంపదను సృష్టించడంతో పాటు దాన్ని ప్రజల కోసం వెచ్చిస్తామని స్పష్టంచేశారు. ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ అన్ని అవకాశాలు ఉంటాయని, పోడు భూముల సమస్య, ఇండ్లు లేని వారికి గృహాల నిర్మాణం, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

మంత్రి పొంగులేటి, తుమ్మల మాట్లాడుతూ.. తమదీ ప్రజల తీర్పును అర్థం చేసుకునే ప్రభుత్వమని, వారిలో విశ్వసనీయతను నిలుపుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఖజానా మొత్తం ఖాళీ చేసి, రూ.5.50 లక్షల కోట్ల అప్పుతో తమకు పాలనను అప్పగించిందన్నారు. అయినా తాము హామీ ఇచ్చిన గ్యారంటీలను తప్పక అమలు చేస్తామన్నారు. రూ.85వేల కోట్ల అప్పుతో విద్యుత్‌శాఖను మల్లు భట్టి విక్రమార్కకు అప్పగించారని, ఆర్థిక, విద్యుత్‌శాఖలనే రెండు ముళ్ల కిరీటాలను ఆయన భరించాల్సి ఉందన్నారు. వక్ఫ్‌భూములు, ఇతర భూములు, ధరణి సమస్యలను తీర్చి రైతులకు భరోసా ఇచ్చేలా మంత్రి శ్రీనివాసరెడ్డికి రెవెన్యూ, గృహ శాఖలను ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం నీటితో ఉమ్మడి జిల్లాలో ఆరు లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేసి తన వ్యవసాయశాఖను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తానని చమత్కరిస్తూ మాట్లాడుకొచ్చారు. ఏ స్వేచ్ఛాయుత జీవనాన్ని కాంక్షించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారో.. దానిని నెరవేర్చుతామని తెలిపారు. కబ్జాకోరులు, దందాల నుంచి విముక్తి కల్పించి ప్రశాంత ఖమ్మాన్ని స్థాపిస్తామని హామీ ఇచ్చారు.

ముగ్గురు మంత్రులకు గ్రాండ్ వెల్‌కమ్..

రాష్ట్ర మంత్రివర్గంలో ఖమ్మం జిల్లా నుంచి తొలిసారి ముగ్గురు మంత్రులుగా నియమితులైన నేపథ్యంలో వారికి ఆదివారం జిల్లా శివారు నాయకన్‌గూడెం నుంచి ఘనస్వాగతం లభించింది. భారీ గజమాలతో అభిమానులు మంత్రులను స్వాగతించారు. పాలేరు నియోజకవర్గంలోని నాయకన్‌గూడెం, కూసుమంచి, వరంగల్ క్రాస్‌రోడ్డు ప్రదర్శన సాగింది. ఖమ్మంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పినపాక, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, పోట్ల నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాసరెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావీద్, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అధికారంలో ఎవరున్నా.. ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజల తరపున పోరాడేది, ప్రజా సమస్యలపై పాలకులను నిలదీసేది, ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేసేది మాత్రం కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. గ్రామాల్లో సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో అధికారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా ప్రజా సమస్యలపై పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోరాటాలు తప్పవని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను అనేక రకాల ప్రలోభాలకు గురిచేసి ప్రభుత్వ పథకాల అమలు విషయంలో శ్రద్ధ పెట్టకుండా, ఎన్నికల మేనిఫెస్టోలో అమలు కానీ వాగ్దానాలు ఇచ్చి మోసం చేసిన బీఆర్ఎస్ చరిత్రను ప్రజలు గమనించారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పగడ్బందీగా అమలు చేస్తే రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు లేకుండా ఉంటారని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తే మళ్లీ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సీపీఐ(ఎం) నాయకత్వం, కార్యకర్తలు, ప్రజలకు ఎల్లప్పుడూ చేరువలో ఉంటూ వారి సమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, పైళ్ల ఆశయ్య, రాష్ట్ర నాయకులు కూరపాటి రమేశ్, ఆనగంటి వెంకటేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, దోనూరు నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం ఎ.రేవంత్‌రెడ్డికి వీఆర్వో జేఏసీ శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి గ్రామ రెవెన్యూ అధికారుల జేఏసీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ గోల్కొండ సతీశ్, అడిషనల్ సెక్రటరీ జనరల్ పల్లెపాటి నరేశ్, నాయకులు సర్వేశ్, చింతల మురళి, ప్రతిభ, రాజమల్లు, శ్రీరామ రమేష్, మాత్ర నాయక్, నరసింహారెడ్డి, మహేష్, మేకల రమేష్, సుదర్శన్, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గత సీఎం కేసీఆర్ ఉద్యోగులను కలువకుండా దూరం పెట్టారని వారు సీఎం ఎదుట వాపోయారు. వీఆర్వో వ్యవస్థ రద్దయినప్పటి నుంచి ఇప్పటివరకూ అన్యాక్రాంతమైన భూకబ్జా వివరాలను అందేస్తామని సీఎంకు తెలిపారు. ధరణి వ్యవస్థ తీసుకొచ్చి తమను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పరిపాలన వ్యవస్థను పునర్నిర్మాణం చేయడానికి గ్రామ రెవెన్యూ అధికారులతో ఒక ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేసి పునర్వైభవానికి నాంది పలుకుతానని సీఎం హామీనిచ్చారని గోల్కొండ సతీశ్ తెలిపారు.

కొత్తగా శాసనమండలి భవనం

- రోడ్లకు మరమత్తులు
- ఢిల్లీకి వెళ్లి గడ్కరీని కలుస్తా
- తొలిరోజే తొమ్మిది ఫైళ్లపై సంతకం
- బాధ్యతలు స్వీకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

హెరిటేజ్ భవనంగా ఉన్న శాసనసభ పాత భవనాన్ని పునర్వ్యవస్థీకరించి, దానిలో శాసన మండలి కార్యకలాపాలను నిర్వహించనున్నట్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న సీఎల్పీ ఇతర పార్టీల కార్యాలయాలున్న భవనాన్ని తొలగించి పబ్లిక్ గార్డెన్ నుంచి లలితా కళాతోరణం వరకు సుందరీకరణ చేసి అసెంబ్లీ ప్రాంగణాన్ని ఒక ఉత్తమ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దనున్నట్టు వివరించారు. ఈ విషయంలో మరి కొన్ని రోజుల్లో ముఖ్యమంత్రి, శాసన మండలి చైర్మెన్, సంబంధిత అధికారులతో కలసి పరిశీలించనున్నట్టు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 5వ అంతస్తులో రూమ్ నెంబర్ 11లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కీలకమైన నిర్ణయాలకు సంబంధించిన తొమ్మిది ఫైళ్లపై మంత్రి సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం, కుందూరు జయవీర్, బాలూ నాయక్, కంభం అనిల్‌కుమార్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర, సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు మంత్రికి శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలోని రహదారులన్నింటికీ నెలరోజుల్లోగా పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రానున్న వంద రోజుల్లో తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. సీఎం ప్రారంభించిన మహాలక్ష్మి కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం కేంద్ర మంత్రి గడ్కరీని సోమవారం కలవనున్నట్టు తెలిపారు. తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేస్తానన్నారు.

సంతకాలు చేసిన ఫైళ్లు ఇవే...

- నల్గొండ జిల్లాలో నల్లగొండ నుంచి ముషంపల్లి మీదుగా ధర్మాపురం వరకు రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా మార్చేందుకు రూ. 100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం
- వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గంలో లింగంపల్లి నుంచి దుగ్యాల రోడ్డును రూ.4.15 కోట్ల వ్యయంతో బలోపేతం చేయడం.
- రాష్ట్రంలో 14 స్టేట్ రోడ్లను జాతీయ రహదారులుగా అప్-గ్రేడ్ చేయడం. వీటిలో మల్లెపల్లి నల్లగొండ రహదారి, రీజినల్ రింగ్ రోడ్ సౌత్ వైపు ఉన్న చౌటుప్పల్,- ఆమనగల్ - షాద్‌నగర్-సంగారెడ్డి రహదారి తదితర రోడ్లు ఉన్నాయి.
- హైదరాబాద్ - విజయవాడ నేషనల్ హైవే ఆరులైన్ల రోడ్డుగా మార్చడం
- నకిరేకల్-నాగార్జున సాగర్ మార్గంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడం.
- హైదరాబాద్-కల్వకుర్తి జాతీయ రహదారి 765 లోని ఒక సెక్షన్ మార్గాన్ని నాలుగు లైన్లుగా మార్చడం.
- తెలంగాణా రాష్ట్రానికి కేంద్ర రోడ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులను అధికంగా కేటాయించేందుకు ప్రతిపాదనలు.
- మరో రెండు పరిపాలనా సంబంధిత ఫైళ్లపై సంతకం

కాంగ్రెస్ ఎంపీ రూ.290 కోట్ల అక్రమ సంపాదన స్వాధీనం

- ఐటీ దాడుల్లో ఇంత బయటపడటం ఇదే తొలిసారి
- రాహుల్ గాంధీ జోడో యాత్రకు ఏర్పాటు చేసింది ధీరజ్ సాహునే : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూ ఇంట్లో ఐటీ సోదాలు నిర్వహించగా రూ.290 కోట్ల అక్రమ సంపాదన బయట పడిందనీ, ఇంత పెద్ద మొత్తంలో దొరకడం దేశచరిత్రలో ఇదే తొలిసారి అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాంచీలోని 8 బ్యాంకుల్లో లాకర్స్ ఉన్నాయని గుర్తించి ఆదాయ పన్ను శాఖ అధికారులు సీజ్ చేశారని తెలిపారు. ధీరజ్ సాహూ రాహుల్‌గాంధీకి అత్యంత సన్నిహితుడనీ, జోడో యాత్రకు ఏర్పాట్లు మొత్తం దగ్గరుండి చేశారని గుర్తుచేశారు. ఈ అక్రమ సంపాదనపై రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఆ డబ్బు ఎవరిదో రాహుల్ గాంధీ చెప్పాలని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల కోసం కూడబెడుతున్న నోట్ల గుట్టల్లా అవి ఉన్నాయని చెప్పారు. మూడుసార్లు ఓడిపోయిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభకు ఎలా పంపిందని నిలదీశారు. రాహుల్ గాంధీకి ధీరజ్ వంటి అవినీతిపరులు ఎంత మంది సన్నిహితులు ఉన్నారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చోట అవినీతి మూడు పువ్వులు, ఆరు కాయలుగా వెల్లివిరుస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి, అవినీతికి విడదియలేని బంధం ఉందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోడీకే ప్రజలు మూడోసారి పట్టం గడుతారని చెప్పారు.

నేడు, రేపు కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రాలు

సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపులో భాగంగా డిసెంబర్ 11, 12 తేదీల్లో కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రాలు సమర్పించనున్నట్టు ఆ మోర్చా రాష్ట్ర కమిటీ కన్వీనర్లు పశ్య పద్మ, టీ.సాగర్, జక్కుల వెంకటయ్య, వెంకట్రావు, పద్మ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని మగ్దూం భవన్‌లో రైతాంగ ఉద్యమ సమయంలో మోపబడిన కేసులను రద్దు చేయాలనీ, రైతు నాయకులపై నిర్బంధాలను ఆపాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు వ్యతిరేక మూడు కేంద్ర చట్టాలను రద్దు చేయాలనీ, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలనీ, విద్యుత్తు సవరణ బిల్లు 2020 రద్దు చేయాలనీ, రుణమాఫీ చట్టం చేయాలని తదితర డిమాండ్లతో 13 నెలల పాటు సాగిన ఉద్యమ సమయంలో 730 మంది రైతులు చనిపోయారని తెలిపారు.వేలాది మంది రైతులపై అక్రమ కేసులు మోపబడ్డాయన్నారు.మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయడానికి కమిటీ ఏర్పాటు చేస్తామనీ, రైతు వ్యతిరేక మూడు కేంద్ర చట్టాలను రద్దు చేస్తామనీ, రైతు సంఘాలతో చర్చించి విద్యుత్తు సవరణ బిల్లుపై నిర్ణయం తీసుకుంటామనీ రైతులపై మోపిన కేసులను ఎత్తివేస్తామని ఉద్యమాన్ని ఆపాలని ప్రధాని స్వయంగా చేసిన విజ్ఞప్తిని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వమని రైతు సంఘాలు అడిగిన విషయాన్ని గుర్తుచేశారు. వారి డిమాండ్ మేరకు లిఖిత పూర్వకంగా ప్రధానమంత్రి హామీలు ఇచ్చారని తెలిపారు. దాంతో తాత్కాలికంగా రైతాంగ ఉద్యమం ఆపినప్పటికీ నేటి వరకు లిఖితపూర్వకంగా ప్రధాన మంత్రి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఉద్యమ సమయంలో మోపిన టువంటి కేసులకు సంబంధించి తిరగతోడుతూ రైతు ఉద్యమ నాయకులను నిర్బంధించడానికి ప్రయత్నించటం, వారి ప్రయాణాలను మార్గమధ్యంలోనే నిషేధించడం లాంటి దుర్మార్గమైన చర్యలకు కేంద్రపాలకులు పాల్పడటాన్ని ఖండించారు. ఈ నేపథ్యంలోనే సంయుక్త కిసాన్ మోర్చా కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి ఈ విషయాలను విన్నవించుకోవటానికి వినతి పత్రాలను ఇవ్వాలని పిలుపునిచ్చిందని వివరించారు. అక్రమ కేసులునెత్తివేస్తామని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాలు ప్రకటించినా అమలు చేయలేదని తెలిపారు. రైతాంగానికి ప్రధానమంత్రి ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



ఉపాధ్యాయ సంక్షేమంపై నూతన ప్రభుత్వం కేంద్రీకరించాలి

ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పాలి : టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వంలో వచ్చిన మార్పుకు అనుగుణంగా విద్యారంగంలో కూడా మార్పులు రావాలనీ, విద్యా రంగాన్ని సమీక్షించాలని ఉపాధ్యాయులందరూ ఎదురుచూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటీఎఫ్) రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది. ఆదివారం హైదరాబాద్‌లోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ కొలువుదీరిన నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా శాఖ, ముఖ్యమంత్రితోనే ఉన్నందున విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తారనీ, ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలనీ, పర్యవేక్షణా వ్యవస్థను పునరుద్ధరించాలనీ, మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని వారు కోరారు. రాష్ట్రం ఏర్పడి పదేండ్లైనా సర్వీస్ అసోసియేషన్లకు గుర్తింపు ప్రక్రియను కానీ, సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని కానీ ఆలోచించలేదని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుని, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తుందని రాష్ట్రంలో ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌కు సంబంధించి తొమ్మిదన్నరేండ్లుగా గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పట్టించుకోకపోవడంతో పర్యవేక్షణ వ్యవస్థ కుంటుపడిరదని తెలిపారు. అన్ని జిల్లాలకు డీఈఓ పోస్టులు, మండలాలన్నింటికి యంఈఓ పోస్టులు, అదనపు డిప్యూటి డీఈఓ పోస్టుల మంజూరు, పదోన్నతుల ద్వారా అన్ని పాఠశాలలకు హెడ్ మాస్టర్ పోస్టులు, సబ్జెక్టు పోస్టులు భర్తీ చేయడం ప్రభుత్వ తక్షణ ప్రాధాన్యతగా ఉండాలని సూచించారు. కె.జి.బి.వి., గురుకుల, కాంట్రాక్టు తదితర సమస్యల, బదిలీలపై సంఘాలతో సానుకూల ప్రజాస్వామ్యయుత పద్ధతిలో ఎప్పటికప్పుడు చర్చించే వెసులుబాటు వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని కోరారు. అర్థాంతరంగా నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలనీ, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలనీ, మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోవాలనీ, పెండింగ్ డీఏలు మంజూరు చేయాలనీ, ట్రెజరీల్లో ఆమోదం పొంది కొన్ని నెలలుగా విడుదల కాని బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు, సిహెచ్. దుర్గాభవాని, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, పత్రిక ప్రధాన సంపాదకులు పి.మాణిక్‌రెడ్డి, కుటుంబ సంక్షేమ నిధి కార్యదర్శి యం. రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి జి.నాగమణి, రాష్ట్ర కార్యదర్శులు ఎ.వెంకటి, వి.శాంతకుమారి, బి.రాజు, కె.రవికుమార్, డి. సత్యానంద్, జి. శ్రీధర్, ఎ.సింహాచలం, ఆర్.రంజిత్‌కుమార్, యస్.వై.కొండల్‌రావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ యస్.కె. మహబూబ్ అలీతోపాటు 33 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మానవ హక్కుల ఉల్లంఘన నేరం..

- పోషకాహారం లేకపోతే మనిషి అభివృద్ధి శూన్యం
- దళిత స్త్రీశక్తి సదస్సులో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మానవ హక్కులను పొందినప్పుడే అన్ని రకాల అసమానతలు పోతాయనీ, రాజ్యాంగ విలువలు రక్షించబడతాయనీ, కానీ..పోరాడి సాధించుకున్న హక్కులు ఉల్లంఘించటం నేరమనే విషయాన్ని మర్చిపోతున్నారని వక్తలు తెలిపారు. అంతర్జాతీయ మానవహక్కుల దినం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ రిసోర్స్ సెంటర్‌లో దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో' మానవ హక్కులు ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి' అనే అంశంపై డీఎస్ఎస్ జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ అధ్యక్షతన నిర్వహించారు. అంబాసిడర్ వినోద్‌కుమార్, రిటైర్డ్ ఐడీఎఎస్ పీఎస్ఎన్ మూర్తి, ఎంవీ ఫౌండేషన్ జాతీయ కో ఆర్డినేటర్ వెంకటరెడ్డి, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ శశికళ,అడ్వకేట్ సాధిక్‌అలీ, ఐఏఎస్, ఐపీఎస్ ఫోరమ్ కన్వీనర్ సిద్దోజ్‌రావ్, ప్రొఫేసర్ శోభ తదితరులు మాట్లాడారు. జీవించే హక్కు అత్యంత ప్రధానమైనదనీ, అదే ఉల్లంఘనకు గురైతే మానవ హక్కులకు అర్థమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే తత్వం పెరిగినప్పుడే హక్కుల అమలు సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లలకు సరైన పోషకాహారం అందటం లేదని వివరించారు. ఉండటానికి ఇల్లు, కట్టుకోవటానికి బట్ట, తినటానికి తిండి లేనప్పుడు సమాజ అభివృద్ధి శూన్య మని చెప్పారు. విద్య, వైద్యం పేదలకు అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల, ముఖ్యంగా మహిళల విషయంలో హక్కుల ఉల్లం ఘన జరుగుతున్నదని వివరించారు. ఝాన్సీ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రా ల్లోని మురికి వాడలు,పాఠశాలలు, వసతి గృహాల్లో మానవ హక్కులపై 16 రోజులుగా ప్రచారం నిర్వహించినట్టు వివరించారు. 70 కేసులను గుర్తించి అధికారులతో ముఖాముఖి మాట్లాడినట్టు తెలిపారు. మహిళలపై జరుగు తున్న అఘాయిత్యాలు, దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని చెప్పారు.

భూపరిపాలనలో మార్పు రావాలి

గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి : డిప్యూటీ కలెక్టర్ల ఆత్మీయ సమ్మేళనంలో ప్రొఫెసర్ కోదండరామ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం భూపరిపాలనా వ్యవస్థలో సమూలమైన మార్పు తీసుకురావాల్సిన అవసరముందని ప్రొఫెసర్ కోదండరామ్ నొక్కిచెప్పారు. గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలనీ, అక్కడే భూ సమస్యలను పరిష్కరించే విధానాన్ని తీసుకురావాలని సూచించారు. రెవెన్యూ ఉద్యోగులను దోషులుగా చూపెట్టి మాజీ సీఎం కేసీఆర్ అన్ని రకాల భూములను మాయం చేశాడని ఆరోపించారు. తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం ఆత్మీయ సమ్మేళనం బేగంపేటలోని ఓ హోటల్‌లో జరిగింది. కోదండరామ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం భూపరిపాలనలో తీసుకొచ్చిన మార్పులతో గ్రామాల్లో గందరగోళం నెలకొందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాయలసీమ ఫ్యాక్షనిజం గ్రామాల్లో వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ..ఉద్యోగులుగా హక్కులను పొందుతూ ప్రజల హక్కుల కోసం పని చేయాలని సూచించారు. ప్రజలు ప్రశాంతంగా జీవించే విధంగా చేసే బాధ్యత రెవెన్యూ యంత్రాంగం చేతుల్లోనే ఉందన్నారు. కేసీఆర్ ఏనాడు కూడా ప్రజల కోణం నుంచి ఆలోచన చేయకపోవడంతోనే కొత్త రకమైన ఇబ్బందులు వచ్చాయన్నారు. మార్పు కోసం అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. భూమి సునీల్‌కుమార్ మాట్లాడుతూ..రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి భూ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఏపీలో గ్రామ స్థాయిలో 8 మంది ఉద్యోగులుండగా.. మన రాష్ట్రంలో ఒక్కరు కూడా లేరనీ, రెవెన్యూ అధికారులకు అధికారాలు కూడా లేకుండా కేసీఆర్ చేశారని చెప్పారు. రెవెన్యూలో 124 చట్టాలుండగా.. అవి సైతం గందరగోళంగానే ఉన్నాయన్నారు. వీటిన్నింటిని కలిపి ఒకే చట్టం చేయాలని సూచించారు. భద్రమైన హక్కులను కల్పించేలా టైటిల్ గ్యారంటీ వంటి తేవాలన్నారు. తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. హక్కులను కాపాడుకుంటూనే ప్రజలకు సేవకులుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. రెవెన్యూ వ్యవస్థలో చేయాల్సిన మార్పులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యలో వారధిలా పనిచేస్తామన్నారు.

తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులుగా వి.లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కె.రామకృష్ణ, ఎస్.ఆర్.సరిత, సెక్రటరీ జనరల్‌గా రమేష్ రాథోడ్, కోశాధికారిగా కె.వెంకట్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్స్‌గా ఎం.కృష్ణారెడ్డి, చిన్న వెంకటస్వామి, రమాదేవి, ఎం.జనార్ధన్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పి.పద్మప్రియ, ఎస్.రాజేందర్‌రెడ్డి, షేక్ అమీద్, ఎం.విజయకుమారి, ఎల్.అలివేలు, కార్యదర్శులుగా ఎం.ప్రభాకర్, వి.శేఖర్‌రెడ్డి, జీఎన్‌వీ రాజువర్మ ఈ.అర్చన, పి.రాంరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా టి.శ్యాంప్రసాద్, కేఎంవీ జనార్ధన్‌రావు, కె.వీణా, కదం సురేష్, రాథోడ్ మోహన్‌సింగ్, డి.దేవుజ, కల్చరల్ సెక్రటరీలుగా భావయ్య, కె.సురేష్, వి.శ్రీదేవి, కార్యవర్గ సభ్యులుగా ఎస్.ఎల్లారెడ్డి, శ్రీరాందత్, ఆర్.గంగాధర్, అంబదాస్ రాజేశ్వర్, వై.శ్రీనివాస్‌రెడ్డి, టి.వెంకటేష్, డి.శ్రీధర్, దూలం మధు, కోమల్‌రెడ్డి ఎన్నికయ్యారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్(విశ్రాంత) రవీంద్రబాబు ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరించారు.

ఒక అధ్యాపకుని - సామాజిక చింతన

స్నేహ అభ్యర్థన

ముఖపుస్తకం
పొంగి పొర్లుతుంది
స్నేహ అభ్యర్థనలతో
అంతా ఖండాంతర
వాసులు
నిజముఖాలో
ముసుగుముఖాలో
స్త్రీలింగాలో
పుంలింగాలో
నీరులా కనిపించే నేలో
నేలలా అనిపించే నీరో
నిజాలో, మరీచికలో
క్రాంతో, భ్రాంతో
మిత్రత్వమో, శత్రుత్వమో
మోహం కలిగించే మోములు
ఇష్టం పెంచే ముఖాలు
ఆకర్షణల వలలు విసురుతూ
అజ్ఞాతనది
అడుగున మింగేసే మడుగులెన్నో
ఒడ్డు చేర్చే పడవలెన్నో
అభ్యర్థన అంగీకరించాలా
తృణీకరించాలా
భౌతిక బంధాల గాలిపటం
దారం తెగిపోయాక
తెరల బంధాలకు తెరలేపాలా..?
ఇప్పుడు సమూహాలన్నీ
ఆ నడిసముద్రం లోతుల్లోనే
సేదతీరుతున్నాయి
కొత్త అభ్యర్థన
ఒప్పుకుందామన్నా ఇక
కుదరదంటూ గీత గీసింది
దాట వద్దంటూ సైగ చేసింది
సాంఘిక మాధ్యమ మాయాదీవి..!



- డా॥పెరుగు రామకృష్ణ,
9849230443

"పురుషులందు పుణ్య పురుషులు వేరయా" అన్నట్లు అధ్యాపకుల్లో అనేక రకాలుగా ఉంటారు. కొందరు విద్యార్థులకు బుద్ధిగా పాఠాలు చెప్పి, మానసిక ఆనందాన్ని అనుభవిస్తూ, వృత్తి నిబద్ధతను నిర్వర్తిస్తుంటారు. పిల్లలు చదువుల్లో రాణిస్తుంటే చూసి మురిసి పోతుంటారు. వారి ఎదుగుదలనే తమ ఎదుగుదలగా భావిస్తుంటారు. కొందరు విద్యను గాలికి వదిలి విద్యేతర ధర్మాలైన చిట్టీలు నిర్వహిస్తూ, ఇన్సూరెన్స్, ప్లాట్ల వ్యాపారం చేస్తూ పైసల వెంట పరుగెత్తుతుంటారు. మరికొందరు వృత్తి నిబద్ధతతో పాటు అసమ సమాజాన్ని మార్చే చైతన్యంలో భాగమవుతారు. ఈ ధోరణికి చెందినవారే వీరగోని పెంటయ్య. వీరి వ్యాసాల పుస్తకం 'రాజుల బూజులు - చదువుల సారం' ఇటీవలనే విడుదలయింది.


అధ్యాపకులు హైస్కూల్ విద్యార్థులను విహార యాత్రలకు తీసుకు పోతుంటారు. దాని లక్ష్యం విజ్ఞానంతో పాటు బాహ్య ప్రపంచంతో పరిచయాన్ని పెంచుకోవడం. రచనా నైపుణ్యం లేని అధ్యాపకులు విహారయాత్రను చూసి ఆనందించి వదిలిపెడతారు. కాని వీరగోని పెంటయ్య తాను చూసిన ప్రదేశాలను, తన అనుభవంలోనికి వచ్చిన, సంఘటనలను స్మృతిపథం నుండి ఆవిరి కాకుండా ఒడిసి పట్టుకొని అక్షరబద్ధం చేసినారు.

ఈ వ్యాసాల్లో స్థానీయత నుండి ప్రపంచ నాగరికతల వరకు తన దృష్టిపథంలోకి వచ్చిన చాలా విషయాలను రికార్డు చేసినాడు. అట్లా వాటికి తన అనుభవాలకు, అనుభూతులకు శాశ్వతత్వాన్ని కలిగించినాడు.

రాజస్థాన్ రాష్ట్రంలో 'మేవాడ్' అంటే పచ్చని ప్రాంతమని, 'మార్వాడ్' అంటే కరువు కాటకాల ప్రాంతం, ఎడారి ప్రాంతం అని అర్థం.

రాజస్థాన్ ప్రజలకు ప్రకృతి ఏమీ ఇవ్వలేదు. అందుకే అక్కడినుండి వలసపోయి దేశ విదేశాల్లో వ్యాపార సామ్రాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారు మార్వాడీలు. అక్కడి సామాన్య ప్రజల పక్క రాష్ట్రమైన హర్యాన తదితర ప్రాంతాలకు వలసలు పోతుంటారు.

వలస పోకుండ అక్కడ మిగిలినవారు యాత్రికుల మీద ఆధారపడి జీవిస్తారు. యాత్రికులను ఒంటెల మీద ఎక్కించి తిప్పుతారు. ఒంటెలు, గొర్రెల ఉన్ని, పశువుల చర్మం, చిరుతపులి లాంటి జంతువు చర్మం, ఏనుగు దంతాలతో అందమైన చేతి వృత్తుల వస్తువులు చేస్తుంటారు. అవి యాత్రికులు కొంటేనే వారికి జీవనోపాధి.



హార్మోనియం, డోలక్ తోని 'అద్భుతమైన' పాటలు పాడుతారు. అందమైన అమ్మాయిలు ఆ పాటలకు డ్యాన్స్ చేస్తుంటారు. ఇదంతా నాలుగు రాళ్ళు సంపాదించడానికే. 'ఇక్కడ మేము చేసే పనులు ఏమీ దొరకవు' (28) అంటుంటారు.

రాజస్థాన్‌లో ఎటు చూసినా మక్రానా క్వారీలు తవ్వి తీసిన మట్టి గుట్టలు కనబడతాయి. సింగరేణి ఓపెన్ కాస్టుల మాదిరిగా.

అక్కడ రాజుల కోటలను ఆధునిక టూరిస్టు హోటల్స్‌గా మార్చి ఒక్కరోజు అరవై వేల నుండి లక్షా అరవైవేలదాకా అద్దె వసూలు చేస్తున్నారు. సంపన్నులు దానిలో ఒకరోజు గడపడం సామాజిక హోదాకు చిహ్నంగా భావిస్తుంటారు. ఉదయపూర్ రాజులు, రాణులు వేసవిలో సేదతీరడానికి జలమహల్ కట్టించుకొని సేదతీరినట్లు ఈ రచన తెలుపుతుంది.

రాజులు బహు భార్యత్వం పాటించేవారు. రాజు ముసలివాడై చనిపోతే, ఆయన భార్యలందరూ ముసలి, వయసు తేడా లేకుండ సహగమనం చేయడానికి పల్లకీలో ఊరేగింపుగా వెళుతున్నట్లు పాలరాతి పలకల మీద చెక్కిన శిల్పాలు కోటల ముఖద్వారం దగ్గర దర్శనమిస్తాయి.

చరిత్రను అన్వయించే క్రమంలో కొన్ని ఆసక్తికరమైన అంశాలను ముందుకు తెస్తాడు రచయిత. జైపూర్ రాజు మాన్‌సింగ్ హిందువు. ఈయన అక్బర్ పక్షాన రాణా ప్రతాప్ మీదికి యుద్ధానికి వచ్చినాడు. రాణా ప్రతాప్‌కు మద్దతుగా అఫ్ఘాన్‌కు చెందిన రాజు హకీం సూర్‌ఖాన్ తన సైన్యంతో పాల్గొన్నాడు. "ఇది హిందూ ముస్లింల పోరాటం కాదు కదా?" (43) కేవలం అధికారం కోసం, సంపద కోసం జరిగిన యుద్ధాలను హిందూ ముస్లింల యుద్ధాలుగా ఒక సంవాదాన్ని సృష్టించి అధికారానికి వచ్చిన ఒక పార్టీ అవగాహనను పూర్వపక్షం చేసినాడు రచయిత.

ప్రపంచంలో సంపద లేని దేశాలు సంపద ఉన్న దేశాలను కాలనీలుగా ఏర్పాటు చేసుకున్నట్లే, తమ భూభాగంలో వనరులులేని మహమ్మద్ ఘోరీ, మహమ్మద్ గజనీ మన దేశం మీద దండయాత్ర చేయడానికి కారణం వాళ్ళ దేశాల్లో సంపద లేకపోవడమే అని రచయిత తన పరిశీలనగా మన ముందు పెడతాడు. ఆర్యులు కూడా పచ్చిక బయళ్ళ కోసమే మన దేశానికి వచ్చినట్లు చరిత్రకారుల అభిప్రాయం.

సోమనాథ్ దేవాలయంపైన ఘోరీ సైన్యాలు దాడి చేస్తున్నప్పుడు శూద్రులు అక్కడ ఉండి నిలువరించలేక పోయినారని, శూద్రులకు ఆలయ ప్రవేశం లేకపోవడమే అందుకు కారణం అని వివరిస్తాడు రచయిత.

"ఆధునిక పూర్వ దశలో దేవాలయాల కూల్చివేత" అన్న వ్యాసంలో రిచర్డ్ యం. ఈటన్ హిందూ, ముస్లిం రాజులు దేవాలయాలను సంపద దోచుకోవడానికి కూల్చివేసినారని సోపపత్తికంగా నిరూపించినాడు (Frontline 8/22/2018)

మధ్యప్రదేశ్ లోని భీంబెట్కా గుహలోని రాతి మీద గీసిన చిత్రాలను పరిశీలించి ఆనాటి ప్రజలకు 'దేవుడు అనేవాడు ఒకడున్నాడన్న స్పృహ లేదు' (52) అని నిర్ధారణకు వస్తాడు.

బౌద్ధమత వ్యాప్తికి శాశ్వత నిర్మాణాలైన ఆరామాలు నిర్మించినారని (56) తెలుపుతాడు.

'బాల విజ్ఞాన సర్వస్వం' చదివిన తర్వాత పఠనాసక్తి పెరిగినట్లు రచయిత తెలిపినాడు.

పి.వి.నరసింహారావు (1986)లో మానవ వనరుల అభివృద్ధి మంత్రిగా ఉన్నపుడు ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం ప్రవేశపెట్టి, విద్యలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించినాడని వివరిస్తారు.

రాజశేఖరరెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం ప్రైవేటు విద్యాలయాలు ఇబ్బడి ముబ్బడిగా పెరగడానికి దోహదం చేసింది. విద్యాలయంలో మౌలిక వసతులు ఉన్నాయా? లేవా? అధ్యాపకులు ఉన్నారా? లేరా? అన్న విషయాలు పర్యవేక్షించి నియంత్రించకుండా కేవలం అడ్మిషన్ అయిన పిల్లలందరికి ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వడం వలన ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆస్తులు పెంచుకోవడానికి, రియల్ ఎస్టేట్ దందాలు చేయడానికి ఆ పథకం ఉపయోగపడిందని అధ్యయనాలు చెప్పుతున్నాయి. డిమాండును మించి ఇంజనీరింగ్ పట్టభద్రుల ఉత్పత్తి నిరుద్యోగానికి దారి తీసింది. 2000 నుండి విద్య పూర్తి వ్యాపారంగా మారిపోయింది.

పసిపిల్లలు దేశసంపదని, వారిని సరిగా ఎదగనివ్వాలంటాడు రచయిత. 0-5 సంవత్సరాల పిల్లలకు శిక్షణ పొందిన, పిల్లల మనస్తత్వం తెలిసిన అధ్యాపకులు కావాలంటాడు. వారి పోషణ, ఆటస్థలం, ఆట వస్తువులు అరకొరగా ఉండరాదు.

ఏదైన ఒక వ్యవస్థలో మార్పు తీసుకురావాలి అనుకున్నప్పుడు ప్రజల సమ్మతిని (Consent) పాలకులు కూడగడతారు. ప్రభుత్వ విద్యా సంస్థల పనితనం మీద అపనమ్మకం ఏర్పడితేనే, ప్రైవేట్ విద్యా సంస్థలు వర్ధిల్లుతాయి. దానికోసం ప్రభుత్వ మీడియా ముఖ్యంగా రేడియో, టీ.వీల్లో ప్రభుత్వం విద్యా సంస్థకు, ప్రైవేటు విద్యాసంస్థకు మధ్యలో గల అనుకూల, ప్రతికూల అంశాల మీద చర్చిస్తూ సారాంశంలో ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గే విధంగా చర్చలు ముగిస్తారు.

ప్రభుత్వ విద్యా సంస్థలకు ఆర్థిక వనరులు, మానవ వనరులు, మౌలిక వసతులు తగ్గిస్తూ వాటి సహజ మరణానికి దారులు వేస్తారు.

మధ్యతరగతి బుద్ధిజీవులు 80, 90 దశాబ్దాకాల_వరకు విస్తృతంగా పుస్తక పఠనం చేసి దానిలోని అంశాల గురించిన చర్చ సాగించేవారు. 'ఏమి కొత్త పుస్తకాలు కొన్నారు? ఏమి కొత్త పుస్తకాలు చదివినారు?' అన్న చర్చ కుటుంబాల్లో జరిగేది. సామాజిక చింతనాపరులైన రచయితలు రాసిన నవల, కథ, కవిత్వం, వ్యాసం విరివిగా చదివేవారు. ఇప్పుడు సమూహ చింతన పోయి స్వార్థ చింతన పెరగడం వలన పుస్తక పఠనాసక్తి తగ్గింది. ఇది అనారోగ్య సమాజానికి చిహ్నం.

ఈ విధంగా వీరగోని పెంటయ్య తన సామాజిక పరిశీలనను 'రాజుల బూజులు - చదువుల సారం' వ్యాసాల సంపుటిలో వివరించినారు. సామాజిక బాధ్యత ఉన్న ప్రతి పౌరుడూ ఈ పుస్తకాన్ని చదివి, దీనిలోని అంశాలను పదుగురితో పంచుకోవలసిన అవసరం ఉంది. ఇంత మంచి వ్యాసాలు అందించిన రచయిత అభినందనీయులు.



- కందుకూరి అంజయ్య
9490222201

సాహితీ వార్తలు

17న జి.ఉమామహేశ్వర్ కథల సంపుటి పరిచయ సభ

ప్రముఖ రచయిత జి. ఉమామహేశ్వర్ కథల సంపుటి - నెమలీకలు నెమరువేతలు - పరిచయ సభ 17 డిసెంబర్ 2023 ఆదివారం ఉదయం 10.30 గంటలకు రవీంద్రభారతి మినీ హాలులో జరుగుతుంది. సభకు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అధ్యక్షత వహిస్తారు. సభలో సమ్మెట ఉమాదేవి, సుధాకర్ నీల్, కోడూరి విజయకుమార్, మామిడి హరికృష్ణ, గుడిపాటి ప్రసంగిస్తారు.

- పాలపిట్ట బుక్స్

'నానీల సుగంధం' ఆవిష్కరణ

డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ రచించిన నానీల సుగంధం పుస్తకావిష్కరణ ఈ నెల13వ తేదీ సాయంత్రం 5.30 నిమిషాలకు ఆవిష్కరణ జరుగుతుంది. ఈ సభలో ఆచార్య ఎన్.గోపి, డా॥ఎస్.రఘు, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, డా॥పి.లలితవాణి, డా॥యం.దేవేంద్ర, డా॥యస్.చంద్రయ్య పాల్గొంటారు.

- ఆదినారాయణ

'తెలకోవెల' పరిచయం - చర్చా కార్యక్రమం

జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి కథా సంపుటి 'తెలకోవెల' పరిచయం - చర్చా కార్యక్రమం ఈ నెల 17వ తేదీ పలమనేరు గంగవరం సాయిగార్డెన్స్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కె.పి.అశోక్‌కుమార్, రాము ఇటిక్యాల కెయస్వీ, ఆముదాల మురళి, ఎమ్మార్ అరుణకుమారి, గంటా మోహన్, పల్లిపట్టు నాగరాజు, దొర్నాదుల సిద్ధార్థ, వి.గురురాజారావు, భగవద్గీత బాలాజీ పాల్గొంటారు.

త్రో మై విండో కార్యక్రమం

సాహిత్య అకాడెమీ, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 16వ తేదీ సా.6.00 గం.లకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రముఖ తెలుగు, సంస్కృత పండితులు, నిఘంటు కర్త ఆచార్య రవ్వా శ్రీహరిపై ఆచార్య కె.యాదగిరి ప్రత్యేక ప్రసంగం చేస్తారు. నిర్వహణ: డా.ఎస్.రఘు.

- ఆచార్య సి.మృణాళిని

కథా సంపుటాలకు ఆహ్వానం

కందికొండ రామస్వామి స్మారక పురస్కారం 2023 కొరకు 2023 వ సంవత్సరంలో ముద్రితమైన కథా సంపుటాలను ఆహ్వానిస్తున్నాము. మూడేసి ప్రతులను జనవరి,31,2024 లోపు పంపగలరు. బహుమతి పొందిన కథా సంపుటికి నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక తరపున ఏప్రిల్ లో పదివేల నగదు. పురస్కారం, జ్ఞాపిక ప్రదానం జరుగును. ప్రతులు పంపవల్సిన చిరునామా : అబ్దుల్ వహీద్ ఖాన్, ఇంటి నెం. 15-120/4 /1, రహత్ నాగర్ కాలనీ, నాగర్ కర్నూల్ - 509209, తెలంగాణ రాష్ట్రం.

నివాళి

భద్రగిరి అభినవమొల్ల లక్ష్మీ నరసమ్మ

బాల్యం నుంచే కష్టాలతో కాపురం చేస్తూ... వివాహమైన భర్త భరోసా కరువై, అత్త ఆడబిడ్డల అరాచకాలకు గురై వివాహ బంధానికి శాశ్వతంగా దూరమైన, పుట్టింటి వారి ఆదరణతో అంకురిత దీక్ష అక్షర కృషితో తెలుగు పద్య రచనలో ప్రావీణ్యత చెంది పద్య ధారణతో పరిఢమిల్లిన భద్రాద్రి కవయిత్రి 'చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ' నేటితరం తరుణులందరికీ తలమానికంగా నిలుస్తారు.

దక్షిణ అయోధ్యగా కీర్తి గాంచిన భద్రాచలంలో పొడిచేటి వీర రాఘవచార్యులు నరసమాంబ దంపతులకు 03 జనవరి 1939న లక్ష్మి నరసమ్మ జన్మించారు, వీరి తండ్రి భద్రాద్రి రాముని ప్రధాన అర్చకునిగా 60 వసంతాల పాటు సేవలందించిన ధన్యజీవి. శ్రీరామచంద్రుడే కులదైవంగా ఆరాధించిన సంపూర్ణ ఆధ్యాత్మిక సంప్రదాయ కుటుంబం వారిది. తనదైన ఆచార సంప్రదాయాలు పాటిస్తూనే స్వయంకృషితో కష్టపడి ఇష్టంగా చదివి మెట్రిక్ పాస్ అయి, అనంతరం ఎస్.జి.బి.టి శిక్షణ పూర్తి చేసుకుని భద్రాచలం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయనిగా ఉద్యోగ ప్రస్థానం చేపట్టిన సాధ్వీమణి చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ. తెలుగు అధ్యాపకురాలుగా అధ్యాపకం చేస్తూనే అంశకాలిక విధానంలో పి.యు.సి, బి.ఎ, యం.ఎ. వంటి ఉన్నత చదువులు పూర్తిచేసి ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన అక్షర శిరోమణి ఆమె.



ఇంట్లోనే అక్షర వాతావరణం, నిత్య పారాయణ ప్రేరణలతో తనలోని భావాలకు కవన సొగబులు పులిమి, పద్య రచనలో సాధన చేసి తెలుగు సాహితీ క్షేత్రంలో ఆత్మీయ పద్య కవయిత్రిగా అందరి మన్ననలు పొందడమే కాక, భద్రాద్రి పద్య కవితా క్షేత్రానికే చిరునామాగా నిలిచింది.

తొమ్మిదేళ్ల పసిప్రాయంలో తనకు ఇష్టమైన గాంధీ తాత మరణించిన సందర్భంగా తనలోని ఆవేదనకు అక్షరూపం అందిస్తూ "భారత జనకుడు ఇక లేడు/ గాంధీ తాత ఇకలేడు".. అంటూ తన తొలి కవితను రాసింది లక్ష్మీనరసమ్మ. తరవాత విధి బలీయం, పంట కళ్లం, ఒయాసీస్సులు అనే కథలు కూడా రాశారు. అనంతర కాలంలో కేవలం పద్య రచనకే ప్రాధాన్యత ఇస్తూ కడదాకా అందులోనే కృషిచేసిన ఆమె పద్యంలో నడక, ధారణ, భావ సరళత, ఆదర్శనీయంగా ఉంటాయి.

అపర రామభక్తులైన కుటుంబ సభ్యుల ద్వారా అంది వచ్చిన ఆధ్యాత్మిక భావన ఆమె కవితా వస్తువు అయినా, సమకాలిక సామాజిక చైతన్యం వంటి అంశాలు అంతర్భాగంగా ఆమె పద్యంలో వెన్నంటి నిలుస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే లక్ష్మీనరసమ్మ పద్య కవిత్వం నిండా ఆధ్యాత్మిక అభ్యుదయ భావాలు వెల్లి విరుస్తాయి.

తనదైన ఆధ్యాత్మిక భావనలతో 1964లో 'భద్రగిరి' అనే నవల రాశారు. దానికి మహాకవి దాశరథి ఆప్త వాక్యం అందించారు.

నాటి గోల్కొండ, కృష్ణా పత్రిక, ప్రజా మాత, మన దేశం, తెలుగు తేజం, మొదలు నేటితరం ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, పత్రికలు ఆమె రచనలను విరివిగా ప్రచురిస్తూ అందించిన ప్రోత్సాహంతో అనేక పద్యాలు, కావ్యాల రూపంలో రాశారు. ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం కోసం అనేక రూపకాలు, పద్యాలు రాయడంతో పాటు ఆంధ్రదేశ వ్యాప్తంగా గల పండిత సోపతులతో అనేక అవధానాల్లో పాల్గొని తనదైన పద్య ప్రావీణ్యత ప్రతిభను చాటి అనేకమంది పండితోత్తముల అభినందలు అందుకున్నారు.

వీరి సాహసోపేతమైన సాహిత్య కృషిని మెచ్చిన కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి ఈమెకు 'అభినవమొల్ల' బిరుదు ప్రకటించగా దానిని మహాకవి మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి బలపరిచారు. బిరుదు ఆదరణతో మరింత ఉత్సాహంతో తన పద్య కావ్య రచన వేగవంతం చేసి సుమారు 22 పద్య, గద్య కావ్యాలు అందించారు. నిత్యం పద్య రచనలతో సాహితీ సేద్యం చేసే ఈమె, నానీల నాన్న డాక్టర్ ఎన్. గోపి నానీలకు ప్రేరణ పొంది నానీలు సైతం రాసి 'భద్రగిరినానీలు' పేరున ప్రచురించారు.

1981లో ఆమె రాసిన 'రామదాసు' పద్య కావ్యం బహుళ ప్రజాదరణ పొందింది. గౌతమ బుద్ధుని గాథల ఆధారంగా 'శాంతి బిక్ష' ఖండకావ్యం, ద్రవిడ ప్రబంధాల అనువాద పద్య కావ్యం అయిన 'శ్రీపదం', అక్షర తర్పణం స్మృతి కావ్యం, నీరాజనం, మాతృభూమి, దివ్య గీతాంజలి మొదలైన కావ్యాలను రాశారు. వీటికి చక్కటి ఆదరణ లభించింది.

ఈమె రాసిన భద్రాచల క్షేత్ర చరిత్ర, తానిషా, శ్రవ్య నాటకాలు ఆకాశవాణి శ్రోతలను అలరించి చారిత్రక విజ్ఞానాన్ని పంచాయి.

వందలాది సమస్యపూరణాలు, అనేక సుప్రభాతాలు, శతకాలు, సైతం రాసిన అభినవ మొల్ల సాహిత్యంపై మధురై కామరాజ్, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరగడం విశేషం.

ఆమె అవిరళ అక్షర కృషికి అనేక సంస్థల సన్మానాలు సత్కారాలు అందుకున్నారు.


ఖమ్మం జిల్లాస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారం (2004)తో పాటు, 2018లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 'రాష్ట్ర విశిష్ట మహిళా పురస్కారం' అందుకున్న ఈ మన్నెసీమ మహిళా కవితామణి అనారోగ్యంతో డిసెంబర్ 7న ఆఖరి శ్వాస విడిచారు, అఖిలాంధ్ర సాహితీవేత్తల పక్షాన అక్షర నివాళులు అర్పిద్దాం.

- డా॥అమ్మిన శ్రీనివాసరాజు,
7729883223



'ఊరిపేగు' తెంచుకు వెళ్లిపోయాడు

"ఎన్ని వెలుగులు విరజిమ్మినా
ఎప్పుడోఒకప్పుడు
తోక చుక్కలా రాలిపోవాల్సిందే... ఎంత అందంగా విరబూసినా ఎంత ఆనందాలను ఒలకబోసినా, విరజాజులు, మరుమల్లెల్లా మరునాటికి రాలిపోవాల్సిందే. లేరనుకున్నవాళ్లు ఎప్పుడో ఒకప్పుడు ఆటోల్లోంచో, ఫొటోల్లోంచో దిగిరావచ్చు, తిథిరోజైనా అతిథిగానైనా..." అంటూ రాసిన అక్షరాల జ్ఞాపకం నా మదిలో కదలాడుతూనే ఉంది. ఆయన రాసుకున్నట్టుగానే ఫొటోలో నవ్వుతూ పలకరిస్తూనే వున్నాడు. రెబ్బారం రాంబాబుగా పిలుచుకునే కొలిపాక రామారావు. ఒక్క రెండు నెలల క్రితమే తను ముప్పయ్యేండ్లుగా రాసుకుంటున్నయన్నీ మా అమ్మాయి కోరిక మేరకు వేస్తున్నానని చెప్పి 'ఊరి పేగు' అనే కవితా సంపుటిని వెలువరించి నాకు పంపాడు. ఇందులో డెబ్బయి ఐదు కవితల్లో అనేక కవితలు నాకు వాట్సప్‌లో పట్టి అభిప్రాయం కోరేవాడు. నేను కొన్ని సోపతి, దర్వాజాలో ప్రచురించాను కూడా. కనీసం నెలకోసారి ఫోన్ చేసి మాట్లాడేవాడు. ఈ నెల ఆయన పేరుతోనే వున్న వాట్సప్‌లో ఫొటో కనపడింది. నాన్న పోయారన్న రాంబాబుగారి అబ్బాయి మెసేజ్. మాట్లాడుతూనే వెళ్లిపోయినట్టుగా అనిపించింది. ఒక్క గంట మౌనంగా వుండిపోయాను.




ఖమ్మం వైరా రోడ్డులో మెడినోవా డయాగ్నస్టిక్ సెంటర్ మాకొకప్పుడు సాహిత్య కేంద్రంగా వుండింది. ఎందుకంటే దాని అధినేత డా॥హరీష్ రచయిత, సాహితీకారుడు. దానిపైనే సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగిగా రాంబాబుగారు పనిచేశారు. సాహితీస్రవంతి నిర్వహించే కవి సమ్మేళనాల్లో పాల్గొనేవారు. ప్రముఖ రచయిత నాటకకర్త బాణాల కృష్ణమాచారి శిష్యుడుగా వీరిని పరిచయం చేయడంతో మరింత దగ్గరయ్యాం. అతను మామిళ్లగూడెంలో నిర్వహించిన మాంటిసోరి స్కూల్‌లో కొన్ని సాహిత్య కార్యక్రమాలు నిర్వహించాం. చాలా నిరాడంబరంగా తాను ఎదిగొచ్చిన నేలను, పరిస్థితులను నిత్యం స్మరణలో, జ్ఞాపకాలతో జీవించిన మంచి మనిషి రాంబాబు.

"అగపడకుండా పోవడానికి, అంతర్థానమై పోనక్కరలేదు, అంతరించి పోనూ అక్కరలేదు, అవసరం లేకుండా పోతే చాలు.. చావడి ప్రపంచీకరణ చెంది, ఏడంతస్తుల మేడయినప్పుడు, అరుగు కనుమరుగయి పోయింది. విశాలం ఉండచుట్టిన కాగితంలా ఇరుకై ఊపిరాడకుండా పోతోంది" అంటూ తన ఊరి పూర్వపు జ్ఞాపకాలను, ప్రపంచీకరణ ఫలితాలను కవిత్వంలోకి తెచ్చి బాధపడతాడు రాంబాబు. "మనిషి ఊపిరిపోయినంత తేలిక కాదు/ మనుగడ ఇచ్చిన ఊరుపోవడం... మట్టి పెకలించుకుని పుట్టిన ఊరు/ పుట్టెడు దు:ఖంతో తల్లివేరు తెంచుకుని/ నేల వదిలి నీటిలోకి వలసపోతోంది... కళేబరాలు మిగిల్చినా, కరువే బాగుంది/ కనీసం మా ఊరు మాకుంది/ కాటకాలతో నెర్రెలు బాసినా మా నేలకూ, ఊరికీ ఓ పేరుంది..." అంటూ పోలవరం ముంపు ప్రాంతాలపై అక్కడి జనహృదయాన్ని అక్షరబద్ధం చేశాడు కవి. దేశంలో మతోన్మాదం, నిరంకుశత్వం ముంచుకొస్తూ, ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మారుస్తున్న పరిస్థితులపై తీవ్రంగా స్పందించేవారు రాంబాబు.

తన 'కుట్ర' కవితలో "వాడు ముసుగుతీసేస్తున్నాడు/ వాడు రాజ్యాన్ని శాసిస్తున్నాడు బహుపరాక్, మేధావులందరినీ కొనేయండి, వాళ్ల బలహీనత చిట్టా పట్టండి, నిఘా విభాగంలో భద్రపరచండి, ఎన్నికల్లో ఎవడు గెలిస్తే ఏముంది? గెలిచినోడికి గులాల్ చల్లేసి మన మందలోకి తోసేయండి" అంటూ కుట్రను బహిర్గతం చేస్తాడు.

'ధాన్యం కంకులు ధర్మం కోసం ధర్నాకు దిగాయి
ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ పండించే చేతులన్నీ దండయాత్ర ప్రకటించాయి.
మొండితనపు తొండిరాజు, మెడలు వంచి రమ్మంటూ పంచనదుల సాక్షిగా ప్రతినబూని చెబుతున్నాయి.
గోధుమ గింజల గమ్యం గొప్పోళ్ల గోదాములు కాదంటూ అంబాని, ఆదానీలు కాదూ దేశమంటే మేమంటూ అన్నం మెతుకు యుద్ధానికి సిద్ధం అయింది!' అంటూ ఆనాటి ఢిల్లీలో రైతులు చేసిన ఉద్యమాన్ని ఎంతో ఉద్రేకంగా, ఉద్వేగంగా అక్షరీకరించాడు. జ్ఞాపకాలను ఊరి జ్ఞాపకాలను, మానవ సంబంధాలను ఎంతో హృద్యంగా అక్షరబద్ధం చేసిన రాంబాబు గారు 'ఊరి పేగు' స్మృతి గీతాలను మనకందించి వెళ్లిపోయారు. సాహితీ చర్చలన్నా, కవిత్వమన్నా ఎంతో ప్రేమతో ప్రతిస్పందించే రాంబాబు మానవీయ విలువలున్న మంచి స్నేహితుడు. తన మొదటి సంపుటినే చివరి సంపుటిగా చేసి మననుండి వెళ్లిపోయిన కొలిపాక రామారావు గారికి నివాళులు.




- కె.ఆనందాచారి,
9948787660

మైలురాళ్ళు.....

తోడు..నీడ... మధ్య ఎంత పెద్ద అగాధం
అనుబంధాల నడమ ఎంత నిశ్శబ్దం, నిర్లిప్తత
ఆనందాల హరివిల్లు ఎడారుల్లో విహరిస్తుంటే
ఆశల పూల తీగను ఆకాశానికి కట్టి పెట్టాను
అజ్ఞాతపు ఛాయలు శూన్య గృహంలో
సందడి చేస్తున్నాయి
చీకటి విస్ఫోటనం నిశ్శబ్ద ప్రవాహంలో
కొట్టుకుపోతుంది
కన్నీటి బిందువు ఒకటి గుండె లోతుల్లో
భారంగా కదులుతుంది
పగలు రాత్రుల మైలురాళ్ళ సరిహద్దులను
దాటి ప్రయాణిస్తున్నాయి
అలికిడి ఆరాటాలు గుమ్మంలో
తచ్చాడుతున్నాయి
తూరుపు కొండల్లో విప్పారుతుందో ప్రాణం
పడమర మలుపుల్లో నిష్క్రమిస్తుందో
జీవం





సముద్రపు హోరు చెవుల్లో ప్రతిధ్వనిస్తుంది
ప్రేమలతలు నీ(రు)వుగా పెనవేసుకుంటున్నాయి
నిత్యం జ్ఞాపకాల చితి మండుతోంది
ఒంటరి కపోతం కన్నీరు కారుస్తుంది
వేకువ గొంతు విప్పుకుంటున్నప్పుడల్లా నేను
నీవైపోతున్న! నిలువెల్లా నీరైపోతున్న!
దిగాలుగా ఉన్న తోటలో వేల జ్ఞాపకాలు
చిగురిస్తున్నాయి.....

- ప్రమోద్ ఆవంచ, 7013272452

ఐదో రోజుకు ఒడిషా ఐటీ దాడులు..

బయటపడ్డ సంచలన విషయం



భువనేశ్వర్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఒడిషా ఇన్‌కమ్‌ట్యాక్స్(ఐటీ) దాడులు ఐదో రోజు ఆదివారం కూడా కొనసాగుతున్నాయి. జార్ఖండ్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నేత ధీరజ్‌సాహుకు చెందిన లిక్కర్ కంపెనీ కార్యాలయాల్లో జరుగుతున్న ఈ సోదాల్లో ఇప్పటివరకు రూ.300 కోట్ల లెక్కల్లోకి రాని నగదును ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ధీరజ్‌సాహుకు చెందిన బౌధ్ డిస్టిలరీతో పార్టనర్‌షిప్‌లో ఉన్న బల్దేవ్ సాహు గ్రూపు కంపెనీల్లో ఉన్న ఐటీ అధికారులు ఇవాళ ఉదయం సోదాలు నిర్వహించారు.ఐటీ అధికారులు ఈ కంపెనీల కార్యాలయాల నుంచి మరింత నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది.

మరోపక్క సాహు, ఆయన బంధువుల కంపెనీల కార్యాలయాలు, ఇండ్ల నంచి బయటపడుతున్న గుట్టలు గుట్టల సొమ్మును లెక్కించడానికి ఐటీ అధికారులు చెమటోడ్చాల్సి వస్తోంది. ఇప్పటికే ఈ డబ్బు లెక్కించేందుకు 40 కౌంటింగ్ మెషీన్లు వినియోగిస్తుండగా తాజాగా మరిన్ని మెషీన్లను, సిబ్బందిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) నుంచి రప్పించారు.సోదాల్లో దొరికిన మొత్తం అక్రమ నగదు రూ.350 కోట్ల వరకు చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

అయితే ఐదో రోజు సాహూ కంపెనీలపై జరుగుతున్న ఐటీ సోదాల్లో సంచలన విషయం బయటపడింది.నగదులో ఉన్న రూ.5 లక్షల పాలిథిన్ బ్యాగుపై ఇన్స్‌పెక్టర్ తివారీ అని పేరు రాసి ఉండడం విశేషం. కాగా, ఇదే విషయమై బీజేపీ నేషనల్ చీఫ్ జగత్ ప్రకాష్ నడ్డా ఎక్స్(ట్విటర్)లో ఒక పోస్టు చేశారు. 'మీరు పరిగెత్తి పరిగెత్తి అలసిపోవాల్సిందే..మిమ్మల్ని విడిచిపెట్టం' అని పోస్టులో నడ్డా పేర్కొన్నారు.

జాతీయ విపత్తుగా 'మిచౌంగ్'

ప్రధాన మంత్రికి చంద్రబాబు లేఖ

అమరావతి : మిచౌంగ్ తుపాను వల్ల రాష్ట్రంలో తీవ్ర నష్టం జరిగిందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఆదివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో 15 జిల్లాల్లో తుపాను తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. 100 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులు ప్రజల జీవనాన్ని దెబ్బతీశాయనీ, ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 22 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని తెలుస్తోందని తెలిపారు.

పంట నష్టపోయిన ఆవేదనతో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.10 వేలకోట్ల వరకు పంట నష్టం ఉంటుందని అంచనా వేశారు. పంటలతోపాటు పలుచోట్ల పశువులు చనిపోయాయని, చెట్లు విరిగిపడ్డాయని, దాదాపు 770 కిలోమీటర్ల మేర రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వివరించారు. తాగునీరు, నీటిపారుదల, విద్యుత్, కమ్యూనికేషన్ రంగాలకు నష్టం జరిగిందని తెలిపారు. వ్యవసాయంతోపాటు ఆక్వా రంగం కూడా నష్టపోయిందని పేర్కొన్నారు. పడవలు, వలలకు నష్టం జరగడంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారని వివరించారు. నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక బృందాన్ని పంపాలని కోరారు. జాతీయ విపత్తుగా ప్రకటిస్తే తక్షణ, మెరుగైన సహాయం బాధితులకు అందుతుందని అన్నారు.

చేతల్లో మానవత్వం చూపండి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటల్లో కాకుండా చేతల్లో కొంచెం మానవత్వం చూపాలని చంద్రబాబు కోరారు. అనంతపురం జిల్లాలో ప్రభుత్వం పెన్షన్ నిలిపివేయడంతో గిరిజన మహిళ ఆత్మహత్యకు పాల్పడిందని ఎక్స్ (ట్విట్టర్)లో పేర్కొన్నారు. ఆంక్షల పేరుతో అంధురాలి పెన్షన్ తొలగింపు కర్కశత్వం అని అన్నారు.

సీఎంను కలిసిన కోదండరామ్...



నవతెలంగాణ - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరామ్ కలిశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డిని కోదండరామ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉద్యోగుల సమస్యలపై ఇరువురు చర్చించినట్టు సమాచారం.

కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ కుప్పకూలుతుంది

మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి

బెంగళూరు : లోక్‌సభ ఎన్నికల తరువాత కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ కుప్పకూలుతుందని మాజీ ముఖ్యమంత్రి, జెడి(ఎస్) నాయకులు హెచ్‌డి కుమారస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక సీనియర్ నేత ఇప్పటికే కేంద్రంలోని బిజెపి నాయకులతో చర్చలు జరిపారని ఆరోపించారు. ఆదివారం హాసన్‌లో విలేకరులతో మాట్లాడుతూ 50 మంది ఎమ్మెల్యేలతో బయటకు వస్తానని సదరు నేత బిజెపికి హామీ ఇచ్చినట్లు సమాచారం ఉందని కుమారస్వామి తెలిపారు. అయితే ఆ కాంగ్రెస్ నేత పేరు వెల్లడించేందుకు ఆయన నిరాకరించారు. 'మహారాష్ట్రలో జరిగినట్లే ఇక్కడ కూడా జరగవచ్చు. ఎవరికీ నిజాయితీ లేదు, పార్టీకి నిబద్ధత లేదు.

ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలను వాళ్లు చూసుకుంటారు. రాజకీయాల్లో ఇదే జరుగుతుంది' అని కుమారస్వామి తెలిపారు.

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలి :

పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం జాయింట్ సమావేశం పెట్టాలి : వంగూరు రాములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలనీ, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ సమావేశం నిర్వహించాలని వీఆర్ఏ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వీఆర్ఏలందరికీ ఐడీ కార్డులు జారీ చేయాలనీ, నాలుగు నెలల వేతన బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మరణించిన వీఆర్ఏల కుటుంబాలను ఆదుకోవాలని విన్నవించారు. ఇతర జిల్లాలకు పంపిన వీఆర్ఏలను సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. వీఆర్ఏలుగానే కొనసాగించాలని జేఏసీ పేరుతో కొన్ని పత్రికల్లో వచ్చిన ప్రకటనను ఖండించారు. అది కొందరు వ్యక్తులు ఇచ్చిన ప్రకటన అని తెలిపారు.

మేడ్చల్ జిల్లాలో 'అవిశ్వాసం' టెన్షన్స్..!

మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో చర్చ

- జెడ్పీ చైర్మెన్‌పై కొనసాగుతున్న అవిశ్వాసం
- అధికార మార్పిడితో ఈ పరంపర కొనసాగే ఛాన్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో 'అవిశ్వాసం' టెన్షన్ మొదలైంది. ఎన్నికలకు ముందే పలు మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టినా.. అప్పటి అధికార పార్టీ పెద్దల బుజ్జగింపులతో ముందుకు సాగలేదు. ఎన్నికల సమయంలో పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పార్టీ మారగా.. త్వరలో మరికొందరు సైతం పార్టీ మారే అవకాశాలు ఉన్నాయి. దాంతో 'అవిశ్వాస' తీర్మానాలు మరోసారి తెరపైకి వచ్చేలా కనిపిస్తోంది. ఇప్పటికే జెడ్పీ చైర్మెన్‌పై జెడ్పీటీసీలు అవిశ్వాస తీర్మానం పెట్టారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో త్వరలో అవిశ్వాసాల పరంపర కొనసాగే అవకాశం కన్పిస్తోంది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 4 కార్పొరేషన్లు, 10 మున్సిపాల్టీలు ఉన్నాయి. బోడుప్పల్, జవహర్‌నగర్, నిజాంపేట, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లతోపాటు దమ్మాయిగూడ, దుండిగల్, ఘట్‌కేసర్, గుండ్ల పోచంపల్లి, కొంపల్లి, మేడ్చల్, నాగారం, దమాయిగూడ, పోచారం, తూంకుంట మున్సిపాల్టీల్లో దాదాపు అన్నింటినీ బీఆర్ఎస్ గెలుచుకుంది. ఎన్నికలకు ముందే స్వపక్షంలో విపక్ష నేతలుగా మారి బీఆర్ఎస్ అధిష్టానం నియమించిన మేయర్లు, చైర్మెన్లను గద్దె దించాలని ప్రయత్నాలు చేశారు. అధిష్టానం, అప్పటి జిల్లా మంత్రికి అల్టిమేటం చేసి నోటీసులు సైతం ఇచ్చారు. కానీ పార్టీ పెద్దల బుజ్జగింపులతో కాస్త వెనక్కి తగ్గారు.

ప్రస్తుతం రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో జిల్లాలోని కొందరు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొంతమంది పార్టీలు మారగా.. మరికొంత మంది త్వరలోనే కాంగ్రెస్ కండువా కప్పుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మెజార్టీ సభ్యులు ఇదే దారిలో నడిస్తే కౌన్సిల్‌లో కోరం కూడా ఉండదు. ఈ నేపథ్యంలో మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మెన్లు, వైస్ చైర్మెన్లలో టెన్షన్ నెలకొంది. కార్పొరేషన్లు, మున్సిపాల్టీలకు ఎన్నికలు జరిగి నాలుగేండ్లు కావస్తుంది. మరో ఏడాది పదవీ కాలం ఉండటంతో ఎలాగైనా పదవిని సొంతం చేసుకోవాలని కొందరు ఉవ్విళ్లూరుతున్నారు. స్థానిక నేతల మధ్య అసమ్మతి పెరిగిపోవడంతో మరికొద్ది రోజుల్లోనే వరుస అవిశ్వాస తీర్మానాల నోటీసులు ఇచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అధికార పార్టీలో చేరితే అభివృద్ధికి అడ్డంకులు ఉండవనే సాకు చూపుతూ అవిశ్వాసం పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.

మేడ్చల్‌లోనే అధికం..

జిల్లాల్లోని మేడ్చల్ నియోజకవర్గంలోనే ఎక్కువగా బీఆర్ఎస్ నేతల మధ్య సఖ్యత కొరవడింది. ఈ నియోజకవర్గంలోనే అత్యధికంగా 7 మున్సిపాల్టీలు, 3 కార్పొరేషన్లు ఉన్నాయి. నాగారం, పోచారం, తూంకుంట మున్సిపాల్టీలు మినహా మిగతా అన్నింటిలోనూ అసంతృప్తి జ్వాలలు ఉన్నట్టు సమాచారం. జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్లలో ఇప్పటికే అసమ్మతి ఉండగా, జవహర్‌నగర్‌లో గతంలోనే అవిశ్వాసం నోటీసు సైతం అందజేశారు. జవహర్‌నగర్ మేయర్‌ను మార్చాలంటూ అప్పటి జిల్లా మంత్రిపై ఒత్తిడి కూడా తీసుకొచ్చారు. అదే సమయంలో కార్పొరేషన్‌లో కీలక నేత శంకర్‌గౌడ్ సహా, తన కుమార్తె కార్పొరేటర్ నిహారికా గౌడ్ కూడా పార్టీ మారారు.

ఇదే సమయంలో మేడ్చల్, దమ్మాయిగూడ మున్సిపాల్టీల్లోనూ అవిశ్వాసానికి ప్రయత్నం చేశారు. ఇక ఎన్నికలకు ముందే ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో ఆరుగురు కౌన్సిలర్లు పార్టీ మారారు.

జెడ్పీ చైర్మెన్‌పై కొనసాగుతున్న అవిశ్వాసం

మేడ్చల్-మల్కాజిగిరి జెడ్పీ చైర్మెన్‌పై అవిశ్వాసం కొనసాగుతోంది. జిల్లా వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్‌తోపాటు మేడ్చల్, శామిర్‌పేట జెడ్పీటీసీలు వారం రోజుల క్రితమే జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసం నోటీసును అందజేశారు. కాగా బీఆర్ఎస్‌కు చెందిన జెడ్పీ చైర్మెన్ శరత్‌చంద్రారెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. జెడ్పీ చైర్మెన్ పదవికి రాజీనామా చేయకుండానే పార్టీ మారడంతో బీఆర్ఎస్ జెడ్పీటీసీలు అసంతృప్తిలో ఉన్నారు. దీంతో వారు అవిశ్వాస అస్త్రం సంధించారు.

ఐక్య పోరాటాలతో 'తపాలా'ను కాపాడుకోవాలి

ఎన్ఎఫ్‌పీఈ గుర్తింపు తొలగింపు అన్యాయం

- సీఐటీయూ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

మార్కాపురం : కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అన్నారు. ఐక్య పోరాటాలతో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రెండ్రోజులు నిర్వహించనున్న అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్-సీ, (ఎన్ఎఫ్‌పీఈ) 40వ ద్వైవార్షిక రాష్ట్ర మహాసభ ప్రకాశం జిల్లా మార్కాపురంలోని మాధవి గ్రాండ్ ఇన్‌ఫంక్షన్ హాల్‌లో ఇ శంకరనాయుడు అధ్యక్షతన ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ నేటికీ మారుమూల ప్రాంతాలకు సైతం సేవలు అందిస్తున్న తపాలా శాఖను కేంద్రం ప్రయివేటీకరించాలను కుంటోందన్నారు.

ప్రయివేటీకరణ ఆలోచనను గతంలో ఎన్ఎఫ్‌పిఇ పోరాటాలతో అడ్డుకుందని గుర్తుచేశారు. మళ్లీ అదే ప్రయత్నంలో ప్రధాని మోడీ ఉన్నారని తెలిపారు. తపాలా శాఖ ప్రయివేటీకరణను ప్రజా ఉద్యమంతో అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం తపాలా శాఖలో రూ. ఐదు లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలే ఎక్కువగా దాచుకుంటారని తెలిపారు. తపాలా శాఖ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రయివేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని విమర్శించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ తపాలా శాఖలో తమతో ఏదైనా సమస్య తీరుతుందనుకుంటే సహకరిస్తామన్నారు.

అనంతరం ఎన్ఎఫ్‌పిఇ ప్రతినిధులు, నాయకులు, తపాలా ఉద్యోగులు వందలాదిగా మార్కాపురం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్-సి కేంద్ర సంఘం నాయకులు శ్రావణ్ కుమార్, ఆర్ఎన్ శరత్‌కుమార్, అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్ అండ్ ఎంటిఎస్ కేంద్ర సంఘ కార్యదర్శి సిహెచ్ విద్యాసాగర్, అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం-జీడీఎస్ కేంద్ర సంఘ సహాయ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, తెలంగాణా రాష్ట్ర గ్రూప్-సి అధ్యక్షులు మహిందర్, పోస్టల్ అండ్ ఆర్ఎంఎస్ కేంద్ర, రాష్ట్ర సంఘ నాయకులు డి మోహనరావు, కె వెంకటేశ్వర్లు, ఎన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పార్లమెంటును తప్పుదోవ పట్టించారు

- హమాస్ పై ప్రశ్నకు ఇచ్చిన సమాధానం నాది కాదన్న మంత్రి మీనాక్షి లేఖి
- ఈ వ్యవహారంపై విచారణకు ప్రతిపక్షాలు డిమాండ్



న్యూఢిల్లీ: ప్రశ్నలకు నగదు కుంభకోణంలో తణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపి మహువా మోయిత్రా బహిష్కరణకు గురైన ఒక రోజు తర్వాత , భారతీయ జనతా పార్టీ (బిజెపి) కపటత్వాన్ని బయటపెట్టే అంశం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఎవరో ఇచ్చిన సాక్ష్యాన్ని బట్టి మహువా మొయిత్రాను దోషిగా నిర్ధారించి లోక్‌సభ నుంచి బహిష్కరించారు. హమాస్‌పై నిషేధానికి సంబంధించి పార్లమెంటులో అన్‌స్టార్డ్ క్వశ్చన్‌కు ఇచ్చిన సమాధానం తాను ఇచ్చినది కాదని, పార్లమెంటుకు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని విదేశాంగ శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి చెబితే దానిని ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. దీనిపై విచారణ జరిపించాలని విదేశాంగ శాఖ కార్యదర్శిని ఆమె కోరినా ఫలితం లేదు. ఈ స్థితిలో పార్లమెంటును తప్పుదారి పట్టించిందెవరో తేలాలంటే దీనిపై తక్షణమే విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించారా, ఇందుకు సంబంధించి ఇజ్రాయెల్ నుండి భారత్‌పై ఏదైనా ఒత్తిడి వచ్చిందా అని కాంగ్రెస్ సభ్యుడు సుధాకరన్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి మీనాక్షి లేఖి పేరుతో ఇచ్చిన సమాధానంలో ఇలా పేర్కొన్నారు"ఒక సంస్థను ఉగ్రవాదిగా పరిగణించాలా లేదా అన్నది చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) ప్రాతిపదికగా నిర్ణయించబడుతుంది. ఏదైనా సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించడం సంబంధిత ప్రభుత్వ శాఖల నిబంధనల మేరకే జరుగుతుంది." అని ఆకుకు అందని పోకకు పొందని రీతిలో ఆ సమాధానం ఉంది. బహుశా, ఈ వైఖరి పట్ల ఇజ్రాయిల్ అసంతప్తి వ్యక్తం చేసింది కాబోలు, ప్రశ్న అడిగిన ఒక రోజు తర్వాత లేఖి ఆ సమాధానంతో తనకు సంబంధం లేదని సంజాయిషీ ఇచ్చి మరో వివాదానికి తెర లేపారు. "నేను ఆ ప్రశ్న , సమాధానంతో కూడిన ఏ పత్రంపైన సంతకం చేయలేదు," అని ఎక్స్ (ట్విట్టర్)లో ఒక పోస్టుకు బదులిచ్చారు.. ఆ వెంటనే లోక్‌సభ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రశ్నను అప్‌లోడ్ చేయడం గురించి మరో ట్వీట్ ఉంది. లేఖి ఆ సమాధానం సిద్ధం చేయకపోతే, ఎవరు చేశారు అని ఆ ట్వీట్‌లో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు లేఖి స్పందిస్తూ, "విచారణ జరిపిస్తే అసలు దోషి ఎవరో తేలిపోతుంది" అని అన్నారు. ఆ తరువాత లేఖి విలేకరులతో మాట్లాడుతూ, "నా ప్రమేయం లేకుండా ఈ ప్రశ్న సమాధానం ఇచ్చిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విదేశాంగ కార్యదర్శిని కోరాను." అని చెప్పారు. ఇది ప్రభుత్వ వ్యవహారమని, దీంతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆమె సెలవిచ్చారు. లోక్‌సభ వెబ్‌సైట్‌లో కూడా ప్రశ్న ఎలా అప్‌లోడ్ చేశారనే ప్రశ్నకు ఆమె ఇలా అన్నారు, ఈ ప్రశ్నను తీసివేయమని విదేశాంగ కార్యదర్శిని కోరాను. ఒకసారి లోక్‌సభ వెబ్‌సైట్‌లో ఉంటే, దిద్దుబాటు చేయడానికి ముందు కొన్ని విధానాలు, సవరణలు అవసరమని ఆయన నాకు చెప్పారని లేఖి అన్నారు. ఆ వెంటనే విదేశాంగశాఖ ఒక వివరణ ఇస్తూ "డిసెంబరు 8న లోక్‌సభలో ఓ అన్‌స్టార్డ్ క్వశ్చన్‌కు సమాధానం ఇచ్చిన మంత్రి పేరు వి మురళీధరన్‌కు బదులు పొరపాటున మీనాక్షి లేఖి అని వచ్చింది, ఈ సాంకేతిక లోపాన్ని అంతర్గతంగా పరిష్కరిస్తామని తెలిపింది. మీనాక్షి లేఖి అభిప్రాయానికి, విదేశాంగ శాఖకు చెందిన అధికారి ఇచ్చిన వివరణకు పొంతన కుదరడం లేదు. మోడీ ప్రభుత్వం నిర్ణయాలు చేస్తున్న తీరు, ఆయన కేబినెట్ మంత్రులకే వాటిపట్ల స్పష్టత కొరవడిందనేది దీనిని బట్టి స్పష్టమవుతోంది. దీనిపై కె. సుధాకరన్ 'ది వైర్'తో మాట్లాడుతూ , "కాంగ్రెస్ ఎప్పుడూ పాలస్తీనా పక్షాన నిలుస్తుంది. ఈ ఫ్లిప్ ఫ్లాప్' (ముందొక మాట వెనకొక మాట) పార్లమెంటరీ ప్రత్యేక హక్కును ఉల్లంఘించడమే కాదు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 ప్రకారం మంత్రి ప్రమాణ స్వీకార ఉల్లంఘన కూడా. ఇజ్రాయెల్, పాలస్తీనా విషయంలో బిజెపి ఎప్పుడూ సందిగ్ధ వైఖరినే కలిగి ఉంది. స్పష్టత కోసం చేసే ప్రయత్నంలో, ప్రశ్న ఉంచబడింది. ఇప్పుడు ఆమె సంతకం చేయలేదని చెప్పారు.శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది కూడా ఎక్స్‌పై కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. "ఎవరో సమర్పించిన ప్రశ్నలను అడగడం నిన్న ఒక ఎంపీని బహిష్కరించడానికి దారితీసింది. ఈరోజు, ఒక మంత్రి పార్లమెంటులో ప్రశ్నకు ఇచ్చిన సమాధానానికి తన ఆమోదం లేదని చెప్పారు. దీనిపైనా విచారణ జరపాలి కదా? అని అన్నారు.హమాస్‌పై నిషేధం విధించాలని ఇజ్రాయెల్ భారత్‌ను కోరుతోంది ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాను నిషేధించడంతో భారత్ కూడా హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఇటీవల రాయబారి నౌర్ గిలోన్ అన్నారు . హమాస్‌పై నిషేధించే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఇజ్రాయెల్‌కు భారతదేశం సూచించిందా అని అడిగినప్పుడు, గిలోన్, "మేము మా వైపు నుండి ఏమి చేయాలనుకున్నామో అది చేశామని చెప్పారు.

నూతన విద్యా విధానంతో పేదలకు విద్య దూరం

సమాజ మార్పులో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలి

- ఏపీ యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పీడీఎఫ్ పూర్వ ఫ్లోర్ లీడర్ బాలసుబ్రమణ్యం

ఏలూరు : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అమలు చేస్తూ పేదలకు విద్యను దూరం చేస్తోందని పిడిఎఫ్ పూర్వ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. సమాజ మార్పులో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఏలూరులోని చలసాని గార్డెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 49వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం చివరి రోజు ఆదివారం ప్రతినిధుల సభ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ శాస్త్రీయ విద్యనందించే దిశగా మంచి బడికి పునాదులు వేయాలన్నారు. కేరళ తరహాలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అందరికీ ఉచిత నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వ జోక్యం పెరగాలని, వాటిని నియంత్రించాలని అన్నారు. నూతన విద్యావిధానం పేరుతో కేంద్రం నుండి వచ్చిన పాఠ్య పుస్తకాలనే బోధించడం తగదన్నారు. ఈ పాఠాలు వాస్తవ చరిత్రను కప్పిపుచ్చి అవాస్తవాలు విద్యార్థుల మెదడులో చొప్పిస్తున్నాయని పేర్కొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు.

మంచి పిఆర్‌సి ఇస్తామని, సిపిఎస్ రద్దు చేస్తామని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, డిఎ బకాయిలు లేకుండా చెల్లిస్తామని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. పాత పెన్షన్ పునరుద్ధరించకపోగా మరింత ప్రమాదకరంగా జిపిఎస్ తీసుకొచ్చారన్నారు. వీటిని ప్రశ్నిస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

మానవ హక్కులు మృగ్యం

- గాజాలో ఇజ్రాయిల్ దాష్టీకాలకు అంతం లేదా?
- మృతప్రాయమైన ఐరాస డిక్లరేషన్
- అంతర్జాతీయ సమాజం మౌనం



గాజా స్ట్రిప్ : 1948 డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రపంచ దేశాలన్నింటికీ వర్తించేలా మానవ హక్కుల డిక్లరేషన్‌ను ఆమోదించింది. అయితే ఇప్పుడు దానికి అర్థమేముంది? విలువ ఏముంది? అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని అన్ని దేశాలు ఆదివారం ఘనంగా జరుపుకున్నాయి. మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామంటూ గొప్పగా ప్రతిజ్ఞలు చేశాయి. అయితే ఇజ్రాయిల్ దాడులతో భీతిల్లుతున్న గాజా నుండి వస్తున్న వార్తలు, చిత్రాలు ఈ ప్రతిజ్ఞలను అవహేళన చేస్తున్నాయి.

హమాస్ మిలిటెంట్లు అక్టోబర్ 7న దాడులు జరిపి అనేక మంది ఇజ్రాయిలీలను హతమార్చిన మర్నాడే గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ప్రకటించింది. అప్పటి నుండి ఇజ్రాయిల్ దళాలు జరుపుతున్న వైమానిక దాడులు, కురిపిస్తున్న బాంబుల వర్షం కారణంగా పదిహేను వేల మంది పాలస్తీనియన్ల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వీరిలో ఆరు వేల మంది అభం శుభం తెలియని చిన్నారులేనన్న కఠోర వాస్తవం హృదయాలను కదిలించివేస్తోంది. ఇప్పుడు 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ఆమోదించిన మానవ హక్కుల డిక్లరేషన్‌లో ఏముందో చూద్దాం...'మానవ కుటుంబంలోని సభ్యులందరి స్వాభావిక గౌరవానికి, సమానమైన, విడదీయరాని హక్కులకు గుర్తింపు అనేది ప్రపంచంలోని స్వేచ్ఛ, న్యాయం, శాంతికి పునాది' అని ఆ డిక్లరేషన్ తెలిపింది. అయితే మానవ హక్కుల దినోత్సవం రోజున ఆ డిక్లరేషన్ మృతప్రాయమైపోయింది.

అంతకుముందు కూడా తమ విదేశీ విధాన లక్ష్యాలను సాధించడానికి సంపన్న, పశ్చిమ దేశాలు మానవ హక్కులను ఓ ఆయుధంగా వాడుకున్నాయన్నది సుస్పష్టం. మానవ హక్కుల డిక్లరేషన్‌కు కొద్ది నెలల ముందు ఇవే పశ్చిమ దేశాల సాయంతో ఇజ్రాయిల్ దేశం ఉనికిలోకి వచ్చింది. ఫలితంగా ఏడున్నర లక్షల మంది పాలస్తీనియన్లను తమ నివాసాల నుండి, మాతృభూమి నుండి తరిమేశారు. ఇజ్రాయిల్‌లోని 80% జనాభా దేశం నుండి బహిష్కరణకు గురికావడమో లేదా పొరుగు దేశాలకు పారిపోయి అక్కడ చెప్పుకోవడానికి తమకు దేశమన్నదేలేని స్థానికులుగా మిగిలిపోవడమో జరిగింది.

చలనం లేని ఇజ్రాయిల్

మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని, అంతర్జాతీయ చట్టాలను బేఖాతరు చేస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నప్పటికీ ఇజ్రాయిల్ ఎంత మాత్రం చలించడం లేదు. గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయిల్ నిరంతరాయంగా యుద్ధం చేస్తోంది. సాయుధ ఘర్షణలు జరుగుతున్న ప్రాంతాలలో సైతం పౌరులకు రక్షణ కల్పించాలన్న ఐరాస ప్రాథమిక సూత్రాలను కూడా తుంగలో తొక్కుతోంది. పాలస్తీనా ప్రజల, ఆక్రమిత ప్రాంతాలలోని ఇతర అరబ్బుల మానవ హక్కులకు భంగం కలిగేలా ఇజ్రాయిల్ చేపట్టిన చర్యలపై విచారణ జరిపేందుకు ఐరాస 1968లో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. అక్రమంగా నివసిస్తున్న వారు ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాలలో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని ఇటీవల విడుదలైన ఓ నివేదిక తెలిపింది.

మానవ హక్కుల డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండాలంటూ 1970 డిసెంబర్ 15న ఆమోదించిన తీర్మానంలో ఐరాస సర్వసభ్య సమావేశం ఇజ్రాయిల్‌ను కోరింది. 1989లో బాలల హక్కులపై ఐరాస కన్వెన్షన్‌ను ఆమోదించారు. దీనిని 1991లో ఇజ్రాయిల్ సమర్థించింది. అయితే వెస్ట్‌బ్యాంక్‌కు ఇది వర్తించదంటూ మెలిక పెట్టింది. గాజా స్ట్రిప్‌లో బాలల హక్కుల ఉల్లంఘనలు తరచూ చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఐరాస నడుపుతున్న పాఠశాలలు సహా విద్యకు సంబంధించిన మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. చిన్నారులపై యథేచ్ఛగా బాంబు దాడులు జరుగుతున్నాయి. మానవ హక్కులకు సంబంధించిన ఐరాస తీర్మానాలపై ఇజ్రాయిల్ 1991 వరకూ సంతకమే చేయలేదు. పైగా పాలస్తీనా ప్రజల హక్కులను నిరాకరిస్తూ 2018లో ఓ చట్టాన్ని తీసుకొచ్చింది.

రోజుకు 170 మంది చిన్నారులు బలి

గాజాపై యుద్ధం చేసిన 40 రోజులలో ప్రతి రోజూ ఇజ్రాయిల్ 170 మంది చిన్నారులను పొట్టనపెట్టుకున్నదని అల్ జజీరా ఛానల్ తెలిపింది. చిన్నారులకు గాజా స్మశానవాటిక అయిందని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ నవంబర్ 6న ప్రకటించారు. జరుగుతున్న దారుణాలకు ఇజ్రాయిల్‌ను బాధ్యురాలిని చేయడంలో ప్రపంచదేశాలు విఫలమయ్యాయని పాలస్తీనియన్ క్రానికల్ పత్రిక ఆరోపించింది. మొత్తంమీద మానవ హక్కుల డిక్లరేషన్ల ఉనికిని నాశనం చేసేందుకు బాంబు దాడులు జరుగుతున్నాయి. ఆ డిక్లరేషన్లు చిన్నారుల

మిజోరంలో పారని బీజేపీ పాచిక

- అధికారంలో భాగస్వామిని చేసేందుకు జడ్‌పీఎం ససేమిరా
- కమలదళం హిందూత్వ అజెండాయే కారణం



న్యూఢిల్లీ : మిజోరంలో ఏర్పడిన నూతన ప్రభుత్వంలో చేరాలని ఆశించిన బీజేపీకి ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీని అధికార కూటమిలో చేర్చుకునేందుకు లాల్‌దుహోమా నేతృత్వంలోని జోరాం పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పీఎం) పార్టీ నిరాకరించింది. దీంతో ఈశాన్య రాష్ట్రాలన్నింటిలోనూ అధికార భాగస్వామిగా ఉంటూ తన ప్రాభవాన్ని ప్రదర్శించాలని తహతహలాడిన కమలదళానికి భంగపాటు తప్పలేదు. ఎందుకంటే ఈశాన్య రాష్ట్రాలలో ఒక్క మిజోరంలో మినహా మిగిలిన రాష్ట్రాలన్నింటిలోనూ బీజేపీ అధికార కూటమిలో కొనసాగుతోంది.

మిజోరం శాసనసభలో బీజేపీ తన బలాన్ని ఒకటి నుంచి రెండుకు పెంచుకోగలిగింది. 2018 ఎన్నికలలో బీజేపీతో కలిసి పోటీ చేసేందుకు మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) నిరాకరించింది. బీజేపీ నేతృత్వంలోని ఈశాన్య రాష్ట్రాల ప్రజాస్వామిక కూటమి (ఎన్ఈడీఏ)లో ఎంఎన్ఎఫ్ భాగస్వామిగా ఉంది. అయినప్పటికీ అది బీజేపీతో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే బరిలో దిగింది. ఎన్నికలలో ఘన విజయం సాధించిన తర్వాత కూడా ఆ పార్టీ బీజేపీని మంత్రిమండలిలో చేర్చుకోలేదు. ఇప్పుడు కూడా అదే సీన్ రిపీట్ అయింది. కాకపోతే అధికార పార్టీలు మారాయి. ఎంఎన్ఎఫ్‌తో పోలిస్తే కేంద్రంలోని అధికార బీజేపీతో జడ్‌పీఎం పార్టీయే సన్నిహితంగా ఉంటోంది. అయినప్పటికీ ప్రభుత్వంలో కమలదళానికి చోటు కల్పించలేదు. మిజో పార్టీలు 'ఎక్కడైనా బావే కానీ...' అనే ధోరణితో వ్యవహరించడం గమనార్హం.

ఈసారి ఎలాగైనా ప్రభుత్వంలో చేరాలని బీజేపీ ఉవ్విళ్లూరింది. ఓట్ల లెక్కింపు జరిగిన రోజున ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వంలో తమ పార్టీ భాగస్వామిగా చేరుతుందని ఢంకా బజాయించి మరీ చెప్పారు. క్యాబినెట్‌లో కనీసం ఒక బీజేపీ ఎమ్మెల్యేకు అయినా చోటు ఇవ్వాలని లాల్‌దుహోమాపై ఒత్తిడి వచ్చిందని జడ్‌పీఎం వర్గాలు తెలిపాయి. అయితే జడ్‌పీఎం నాయకత్వం అందుకు ససేమిరా అన్నది. అందుకు కారణం లేకపోలేదు. మిజోరంలో క్రైస్తవ జనాభా ఎక్కువ. బీజేపీ అవలంబించే హిందూత్వ రాజకీయాల గురించి మిజోలకు బాగా తెలుసు. అందుకే గత ఎన్నికలలో ఎంఎన్ఎఫ్ కానీ, ఈ ఎన్నికలలో జడ్‌పీఎం కానీ బీజేపీని దూరం పెట్టాయి.

లాల్‌దుహోమా ఆదివారం నాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తొలి రోజే ఆయన తన పార్టీ సహచరులతో కలిసి మిజోరం చర్చి నాయకత్వ కమిటీ పెద్దలతో సమావేశమయ్యారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరునాడు జడ్‌పీఎం కేంద్ర కార్యాలయంలో క్రైస్తవ మత పెద్దలు ప్రార్థనలు కూడా జరిపారు. రాష్ట్రంలో రెండో అతి పెద్ద సమాజంగా ఉన్న మారాలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలోనే బీజేపీ రెండు స్థానాలు గెలుచుకుంది. మారాలు కూడా క్రైస్తవులే. అయితే వారు బీజేపీ హిందూత్వ సిద్ధాంతాన్ని పెద్దగా పట్టించుకోలేదు. మారాలలో కీలక నేతలుగా ఉన్న వారు మారా స్వయంపాలిత మండలిపై పెత్తనం చెలాయిస్తున్నారు. వారు చెప్పిన దానికల్లా మారాలు తల ఊపుతారు. బీజేపీని సమర్థించాలని మారా నేతలు నిర్ణయించడంతో వారు కూడా దానికి అనుగుణంగానే ఓటేశారు. అయితే మారాలు, బీజేపీ నేతల మధ్య ఈ స్నేహబంధం ఎన్ని రోజులు కొనసాగుతోందో చెప్పలేము.

స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్‌టీయూసీ)

- రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సంజీవరెడ్డి, జి.అబ్రహం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్‌టీయూసీ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ జి.సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.అబ్రహం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని నారాయణగూడలో గల ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. అందులో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా సయ్యద్ మహమూద్, గంట సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా వైడి బెస్ సుశీల్, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ అఫీజ్‌ఖాన్‌లు కమిటీలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మేనేజ్‌మెంట్‌ను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు.

ప్రజాదర్బార్‌కు తరలి వస్తున్న ప్రజలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ఆదివారం మూడో రోజు నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజలు తరలి వచ్చారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు పెద్దఎత్తున ప్రజాదర్బార్‌కు వచ్చారు. తమ సమస్యలను లిఖితపూర్వకంగా ప్రజాదర్బార్‌లో సమర్పించారు. ఇప్పటికే సమస్యలను చెప్పుకున్న వారికి సంబంధిత శాఖ త్వరలోనే పరిశీలిస్తుందని సందేశాన్ని పంపిస్తున్నారు. సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తేనున్నట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ అదనపు కలెక్టర్ మధుసూదన్, జీహెచ్ఎంసీ అధికారులు ముషారఫ్ అలీ, రవికుమార్ ప్రజాదర్బార్ నిర్వహణను సమన్వయం చేశారు.

ఇజ్రాయిల్ కు అత్యవసర ఆయుధ సరఫరాకు బైడెన్ ఆమోదం



న్యూయార్క్ : అమెరికన్ కాంగ్రెస్ ఆమోదంతో పనిలేకుండా ఇజ్రాయిల్‌కు ట్యాంకుల్లో వాడే మందుగుండు(షెల్స్) ను సరఫరా చెయ్యాలని జో బైడెన్ నిర్ణయించాడు. గాజాలో హమస్ పైన ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధానికి మద్దతుగా 106.5మిలియన్ల విలువచేసే ఆయుధ సామాగ్రిని ఇజ్రాయిల్‌కు సరఫరా చేయటానికి కాంగ్రెస్ ప్రమేయం లేకుండా బైడెన్ అత్యవసర అనుమతిని ఇచ్చారు. ఇజ్రాయిల్‌కు అత్యవసరంగా ట్యాంకు షెల్స్ సరఫరా చేయవలసిన అవసరం ఏర్పడిందన్న విషయాన్ని గమనించాలని అమెరికా విదేశాంగ శాఖ కాంగ్రెస్‌కు తెలిపింది. అమెరికా జాతీయ భద్రతా ప్రయోజనాలను పరిరక్షించటానికి మాత్రమే అమెరికా అధ్యక్షుడు అత్యవసర నిర్ణయాలను తీసుకోగలుగుతాడు.

ఇలా ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరా చేయటానికి అత్యవసర ఆమోదం ఇవ్వటం అంతకు ముందు బైడెన్ ప్రతిపాదిత 106బిల్లియన్ల సప్లిమెంటల్ సెక్యూరిటీ వ్యయాన్ని అమెరికన్ కాంగ్రెస్ తిరస్కరించిన నేపథ్యంలో జరిగింది. అలా తిరస్కరింపబడిన 106బిల్లియన్ల వ్యయ ప్రతిపాదనలో 14.3బిల్లియన్ల విలువైన మద్దతు ఇజ్రాయిల్ కు ఉద్దేశింపబడింది. ఇజ్రాయిల్, ఉక్రెయిన్ రెండు దేశాలకు కలిపి మద్దతు వ్యయాన్ని ఆమోదించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ పట్టుపట్టాడు. అందుకు రిపబ్లికన్లు ఒప్పుకోలేదు. ఉక్రెయిన్ కు అప్పటికే 113బిల్లియన్ డాలర్ల సహాయాన్ని అందించామని, రష్యాపైన గెలవటానికి కావలసిన వ్యూహం లేకుండా బైడెన్ ప్రభుత్వం అనవసరంగా యుద్ధాన్ని కొనసాగిస్తోందని రిపబ్లికన్లు విమర్శిస్తున్నారు. గాజాలో పౌరుల మరణాలను అదుపుచేయాలనే షరతుతో మాత్రమే ఇజ్రాయిల్ కు సైనిక సహాయం అందించాలని కొందరు డెమోక్రాట్లు కోరుతున్నారు.

నాగా మహిళ హత్య కేసులో సీబీఐ చార్జిషీట్

- మణిపూర్ హింస



ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో చెలరేగిన జాతి హింసలో నాగా మహిళ హత్య కేసులో సీబీఐ చార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఈ ఏడాది జులై 15న 55 ఏండ్ల నాగా మహిళను హత్య చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎనిమిది మంది పేర్లను సీబీఐ చార్జిషీట్‌లో పేర్కొన్నది. ఇంఫాల్ తూర్పు జిల్లా సావోంబంగ్ గ్రామంలో మహిళ హత్యకు గురైంది. మెయిటీ మిలిటెంట్ గ్రూప్ అరంబై టెంగోల్ సభ్యులు ఆమెను హత్య చేశారని యునైటెడ్ నాగా కౌన్సిల్ ఆరోపించింది. మరేమ్‌ను మీరా పైబిస్ అనే మెయిటీ మహిళల సంఘం పట్టుకుని, ఉరిశిక్ష కోసం అరంబై టెంగోల్‌కు అప్పగించిందని కూడా వెల్లడించింది. ఈ కేసులో ఛార్జిషీట్‌ను గువహతిలోని ప్రత్యేక సీబీఐ జడ్జి ముందు దాఖలు చేసినట్టు సీబీఐ ఒక ప్రకటనలో తెలిపింది. "జులై 15 న మధ్యాహ్నం 12.10 గంటలకు సావోంబంగ్ గేట్ వద్ద సాయుధ దుండగులతో సహా 100 మంది వ్యక్తులతో కూడిన గుంపు బలవంతంగా ఒక మహిళను నిర్బంధించింది. అదే రోజు మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నిందితుల ప్రమేయం ఉన్నట్టు సీబీఐ విచారణలో తేలింది. ఇతర నిందితులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నాం" అని సీబీఐ పేర్కొన్నది. మణిపూర్‌లో మెయిటీలు మెజారిటీగా ఉండగా.. తర్వాత నాగాలు రెండో అతిపెద్ద సమూహంగా ఉన్నారు. మణిపూర్‌లో ఈ ఏడాది మే 3 నుంచి మెయిటీలు, కుకీల మధ్య జాతి సంఘర్షణ జరుగుతున్నది. ఈ హింసాకాండలో 200 మందికి పైగా మరణించగా.. దాదాపు 60,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణుదేవ్ సాయ్..

- మాజీ సీఎంను కాదని బీజేపీ అధిష్టానం కీలక నిర్ణయం..

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణుదేవ్ సాయ్‌ను బీజేపీ అధిష్టానం ఎంపిక చేసింది. రాయ్‌పూర్‌లో జరిగిన బీజేపీ ఎమ్మెల్యేల సమావేశంలో విష్ణుదేవ్‌ను బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. విష్ణుదేవ్ సాయి గతంలో కేంద్రమంత్రిగా పనిచేశారు. 2020 వరకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నెరవేర్చారు. మాజీ సీఎం రమణ్‌సింగ్‌ను కాదని ఆయన్ను ఎంపిక చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆదివాసీ సామాజిక వర్గానికి చెందిన విష్ణుదేవ్ సాయ్‌ను బీజేపీ హైకమాండ్ సీఎంగా ఎంపిక చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సీఎం పదవి కోసం మాజీ సీఎం రమణ్‌సింగ్, రేణుకాసింగ్, అరుణ్ సావ్, విష్ణుదేవ్ సాయ్, ఓపీ చౌదరి పోటీ పడ్డారు. చివరకు ఎమ్మెల్యేలు విష్ణుదేవ్ సాయ్ వైపు మొగ్గు చూపడంతో భారతీయ జనతాపార్టీ అధిష్టానం అతని పేరును ప్రకటించింది. ముగ్గురు కేంద్ర పరిశీలకుల పర్యవేక్షణలో కొత్త సీఎం ఎన్నిక జరిగింది. డిసెంబర్ 3న వెలువడిన ఛత్తీస్‌గఢ్ ఫలితాల తరువాత సీఎం ఎవరన్న దానిపై చర్చ నడుస్తూ వస్తోంది. బీజేపీ కేంద్ర నాయకత్వం నియమించిన పరిశీలకుడు కేంద్ర మంత్రి అర్జున్ ముండా, సర్బానంద సోనోవాల్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ గౌతమ్ సమక్షంలో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ సావ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రమణ్ సింగ్ కూడా హాజరయ్యారు. వీరితోపాటు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 54 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలుపొందిన విషయం తెలిసిందే.

మేనల్లుడే రాజకీయ వారసుడు

- ప్రకటించిన బీఎస్పీ అధినేత్రి మాయావతి
- పార్టీలో కీలకం కానున్న ఆకాశ్ ఆనంద్



లక్నో : బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి తన వారసు డిగా మేనల్లుడు ఆకాష్ ఆనంద్(28)ను ప్రకటిం చారు. దీంతో 2024లో రాబోయే లోక్‌సభ ఎన్నికలకు ముందు మాయావతి తన రాజకీయ వారసుడి పేరును ప్రకటించటం ప్రాధాన్యతను సంతరించుకున్నది. దీంతో చిన్న వయసులోనే ఆకాశ్ ఆనంద్ పార్టీలో ఆయన కీలకం కానున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పార్టీ సన్నాహాలను పరిశీలించడానికి మాయావతి లక్నోలో ఏర్పాటు చేసిన అఖిల భారత బీఎస్పీ సమావేశంలో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికలకు ముందు బీఎస్పీని బలోపేతం చేసే బాధ్యతను కూడా ఆకాష్‌కు అప్పగించారు.ఆకాష్ ఆనంద్ గత సంవత్సరం నుంచి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. ఆనంద్ మాయావతి తమ్ముడు ఆనంద్ కుమార్ కుమారుడు. ఆనంద్ కుమార్ 2019లో పార్టీ ఉపాధ్యక్షుడిగా, ఆకాష్ ఆనంద్ జాతీయ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ సమావేశానికి హాజరైన బీఎస్పీ నేత ఉదయవీర్ సింగ్ మాట్లాడుతూ.. "బీఎస్పీ అధినేత్రి మాయావతి తన వారసుడిగా ఆకాష్ ఆనంద్‌ను ప్రకటించారు. ఆకాష్ ఆనంద్ బీఎస్పీ ఉనికిని, పార్టీ బలహీనంగా ఉన్న చోట ఎన్నికల సన్నాహాలను పరిశీలిస్తారు. బెహెన్ జీ (మాయావతి) యూపీ, ఉత్తరాఖండ్‌లలో పార్టీకి నాయకత్వం వహిస్తారు. ఆనంద్ జీ ఇతర రాష్ట్రాల్లో పార్టీకి నాయకత్వం వహిస్తారు" అని తెలిపారు.

హామీలు అమలు చేయాలి

- ప్రొఫెసర్ కె.లక్ష్మీ నారయణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ దళితులకిచ్చిన హమీలను అమలు చేయాలని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.లక్ష్మి నారాయణ డిమాండ్ చేశారు. దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని హైదర్‌గూడ మాలిక్ చాంబర్‌లో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా 'కొత్త ప్రభుత్వం దళితుల అకాంక్షలు' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హమీలను అమలు చేయకపోవటం వల్లనే ఒటమి పాలయిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తమ ఆశలు నేరవేరుస్తుందనే నమ్మకంతో ఓటు వేశారని గుర్తు చేశారు. వారి ఆశలను వమ్ము చేయవద్దన్నారు. విద్యకు బడ్జెట్‌లో 15 శాతం నిధులను కేటాయించి, దాన్ని బలోపేతం చేయాలని సూచించారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం దళితుల సంక్షేమం,అభివృద్ధి రక్షణలకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకొవాలన్నారు...ఎస్సీ ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షతన హైపవర్ కమిటి వేసి ప్రతి ఆరునెల్లకోసారి సమిక్షించాలని కోరారు. దళితుల పై జరుగుతున్న దాడులను ఆరికట్టాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి, సామాజిక భద్రత తదితర చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో భామ్‌సేఫ్ కేంద్ర కమిటి సభ్యులు డాక్టర్ కుమార్,డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబాషి సంజీవ్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవితేజ, సతీష్,నవిన్,కవిత తదితరులు పాల్గొన్నారు.

యూపీలో రోడ్డు ప్రమాదం..

- చిన్నారితో సహా 8 మంది సజీవ దహనం

లక్నో : హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బరేలీ వద్ద జాతీయ రహదారిపై వేగంగా వచ్చిన కారు ట్రక్కును ఢీకొట్టింది. చిన్నారితో సహా ఎనిమిది మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. ఈ ఘోర ఘటన ఉత్తరప్రదేశ్‌లో శనివారం (డిసెంబర్ 9) రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని బోజిపురా సమీపంలో బరేలీ వద్ద జాతీయ రహదారిపై ఎనిమిది మంది ప్రయాణికులతో వస్తున్న కారు ట్రక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన తర్వాత కారు డోర్లు జామ్ అయ్యి, తెరుచుకోలేదు. కారులోని సెంట్రల్ లాక్ పడిపోవడంతో ఎవరూ బయటికి రాలేకపోతారు. దీంతో కారులో ఉన్న ఎనిమిది మంది మంటలకు ఆహుతయ్యారు. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉంది. మంటల్లో దగ్ధమైన కారు, ట్రక్కు నైనిటాల్ హైవే పక్కనే కనిపించాయి. ప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చేటప్పటికే మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైనట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో కారు పంక్చర్ అయినందున ఎదురుగా ఉన్న ట్రక్కును కారు ఢీ కొట్టినట్టు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కారులో ఉన్న ఎనిమిది మంది సజీవ దహనమయ్యారని బరేలీ సీనియర్ సూపరింటెండెంట్ సుశీల్ చంద్ర భాన్ ధులే చెప్పారు.

రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య పంజాబ్‌లోనే అధికం..

- ఎన్‌సీఆర్‌బీ నివేదిక



చండీఘర్ : పంజాబ్‌లో 2021 -2022లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికంటే మృతుల సంఖ్య అధికంగా ఉన్నట్టు ఎన్‌సీఆర్‌బీ నివేదిక తెలిపింది. పొరుగున ఉన్న హర్యానాతో పోలిస్తే.. పంజాబ్‌లో రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య అధికంగా ఉందని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) ఆదివారం విడుదల చేసిన నివేదికలో తెలిపింది.

పంజాబ్‌లో గతేడాది 6,122 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 4,688 మంది మరణించగా, 3,372 మంది గాయపడ్డారు. 2021లో 6,097 రోడ్డు ప్రమాదాల్లో 4,516 మంది మరణించగా, 3,034 మంది గాయపడ్డారు. హర్యానాలో 2021లో 10,049 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, ఆ సంఖ్య 2022లో స్వల్పంగా 10,654కి పెరిగింది. 2021లో హర్యానాలో 4,983 మంది మరణించగా, 2022లో 5,228 మంది మరణించారు. ఈ ప్రమాదాల్లో రెండేండ్లలో వరుసగా 7,972 మంది, 8,353 మంది గాయపడ్డారు. నివేదిక ప్రకారం.. హర్యానాలో 2022లో ఎస్‌యూవీ, కార్ల ప్రమాదాల్లో 660 మంది మరణించగా, 1,398 మంది గాయపడ్డారు. ఆదే ఏడాది పంజాబ్‌లో 1,101 మరణించగా, 861 మంది గాయాలపాలయ్యారు. అయితే రెండు రాష్ట్రాల్లోనూ మోటార్ బైక్ ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య అధికంగా ఉన్నట్టు నివేదిక తెలిపింది. గతేడాది బైక్ ప్రమాదాల్లో 2,182 మంది మృతిచెందగా, 3,420 మంది గాయపడ్డారు. పంజాబ్‌లో 2,099 మంది మరణించగా, 1,663 మంది గాయాలపాలయ్యారు. అలాగే సైకిల్ ప్రమాదాల్లో పంజాబ్‌లో 215 మంది మరణించగా, 112 మంది గాయపడ్డారు. హర్యానాలో 114 మంది మరణించగా, 120 మంది గాయాలపాలయ్యారు. దీంతో పంజాబ్ ప్రభుత్వం ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక బందాన్ని నియమించాలని నిర్ణయించింది. సడక్ సురాఖ్య ఫోర్స్ (రోడ్ సేఫ్టీ ఫోర్స్) సిబ్బందిని మోహరిస్తున్నామని అధికారులు తెలిపారు.

అదనపు టీఎంసీ వరద కాలువ తవ్వకాలకు బ్రేక్

సర్కారు మార్పుతో స్తంభించిన పనులు

- ఇండ్లకు తరలిన కూలీలు
- షెడ్లకు పరిమితమైన లారీలు, ప్రొక్లైనర్లు
- కొత్త సర్కారు ఆదేశాలిస్తేనే పనులు
- పలు గ్రామాల భూ నిర్వాసితులకు అందని పరిహారం



నవతెలంగాణ - గంగాధర


కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపట్టిన 1.1 అదనపు టీఎంసీ వరద కాలువ తవ్వకం పనులకు బ్రేక్ పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ పనులు ప్రభుత్వ మార్పుతో స్తంభించాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలం కొదురుపాకలో నిర్మించిన మిడ్ మానేరు జలాశయానికి మరింత నీరు చేర్చేలా చేపట్టిన అదనపు టీఎంసీ వరద కాలువ తవ్వకాలు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలిస్తే తప్పా కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు.

ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరు జలాశయం వరకు అదనపు టీఎంసీ కాలువ తవ్వకానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెండర్ ప్రక్రియ పూర్తై భూసేకరణ పూర్తి కాగా, 80 శాతం మేరకు భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపులు జరిగాయి. ఇంకా 20శాతం మేరకు పలు గ్రామాల్లోని భూనిర్వాసితులకు చెల్లించాల్సి ఉంది. కాని భూసేకరణ, పరిహారం చెల్లింపులు పూర్తి కావడానికే సుమారు ఏడాది పట్టగా, తవ్వకాలు కూడా అదే సమయంలో ప్రారంభమయ్యాయి. రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనా పట్టించుకోని ప్రభుత్వం.. సంబంధిత రెవెన్యూశాఖ ద్వారా శరవేగంగా భూసేకరణ పూర్తి చేయించి నష్ట పరిహారం చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ చేశారు. అదే తరహాలో ఎన్నికల్లోపే కాలువ తవ్వకాలు పూర్తి చేసేలా అధికార యంత్రాగం చర్యలు చేపట్టి ఆరు నుంచి పది కిలో మీటర్లకు ఒక బిట్టుగా విభజించి ఒక్కో కాంట్రాక్టర్‌కు ఒక బిట్టు తవ్వకం బాధ్యతలు అప్పగించారు. అయినా కాలువ తవ్వకాల్లో తీవ్ర జాప్యం ఏర్పడగా, ఆలోపే ఎన్నికలు ముంచుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వ మార్పుతో సంబంధిత కాంట్రాక్టర్లు తవ్వకాలను నిలిపి వేయగా, పనులు లేక కార్మికులు ఊళ్లకు వెళ్లిపోయారు. దాంతో తవ్వకాలకు ఉపయోగించే ప్రొక్లైనర్లు, లారీలు వరద కాలువ తవ్వకాల సమీపంలో వేసుకున్న షెడ్లకే పరిమితమయ్యాయి.

3 మండలాల రైతాంగానికి తీవ్ర నష్టం

ప్రభుత్వం చేపట్టిన అదనపు టీఎంసీ వరద కాలువ వల్ల చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర, రామడుగు, బోయినిపల్లి మండల్లాలోని అనేక గ్రామాల రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామంలో ఇండ్లు కోల్పోతున్నారు. కొండన్నపల్లి, న్యాలకొండపల్లి, కురిక్యాల గ్రామాల పరిధిలో సుమారు వేయి ఎకరాల మేరకు వ్యవసాయ భూములు ఉండగా, ఇప్పటికే తవ్వకం చేపట్టిన వరద కాలువ, నిజామాబాద్-కరీంనగర్, కొత్తపల్లి -మనోహరాబాద్ రైల్వేలైన్లలో సుమారు 400 ఎకరాల మేరకు భూములను కోల్పోయారు. ప్రస్తుతం చేపట్టే 1.1 టీఎంసీ అదనపు వరద కాలువ తవ్వకాల్లో కొండన్నపల్లిలోని సుమారు 50 నివాస గృహాలు, న్యాలకొండపల్లి శివారులో ఉన్న 63.2 ఎకరాలు, కురిక్యాల శివారులో ఉన్న 52.15 ఎకరాలు, నాగిరెడ్డిపూర్ శివారులో ఉన్న 33.36 ఎకరాలు మొత్తంగా 149.13 ఎకరాల మేరకు కొండన్నపల్లి పరిసర గ్రామాల రైతులు భూములను కోల్పోయారు. అదనపు టీఎంసీ కాలువ తవ్వకాల వల్ల గంగాధర, రామడుగు, బోయినపల్లి మండలాల్లోని 14 గ్రామాల్లో 639 ఎకరాల భూములు కోల్పోయి చాలా మంది రైతులు సెంట్ భూమి లేని రైతులుగా మారగా, రైతులు రైతు కూలీలుగా మారారు.

కొత్త సర్కారు ఆదేశాలిస్తేనే పనులు



అదనపు టీఎంసీ వరద కాలువ తవ్వకం పనులు ప్రస్తుతం నిలిచి పోగా, కొత్త సర్కారు నుండి ఆదేశాలు వెలువడితే తప్పా పనులు ముందుకు సాగే పరిస్థితులు లేవని సంబంధిత కాంట్రాక్టర్లు స్పష్టం చేసినట్టు వర్కర్లు వాపోయారు. వైఎస్ఆర్ హయాంలో చేపట్టిన వరద కాలువను ఆనుకునే అదనపు టీఎంసీ వరద కాలువ తవ్వకం పనులు సాగుతున్నాయి. దీని ద్వారా రైతాంగానికి, ప్రాజెక్టులకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుతుందో లేదో కాని భూములు కోల్పోయిన రైతులు మాత్రం లబోదిబోమని మొత్తుకుంటున్నారు.

వరద కాలువ తవ్వకాలు, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణలో వేలాది ఎకరాల భూములు కోల్పోయిన రైతులు.. రైతు కూలీలుగా మారారు.

దాంతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లి ఆందోళన చెందుతుంటే మరోసారి అదనపు టీఎంసీ వరద కాలువ తవ్వకాల పేరుతో ఉన్న భూములు కోల్పోయి రైతులు కోలుకోలేని స్థితికి చేరారు. అదనపు టీఎంసీ వరద కాలువ తవ్వకాలు వద్దంటూ, ఉన్న భూములు ఊడ్చుకుపోతున్నాయంటూ రైతులు గగ్గోలు పెట్టినా ప్రభుత్వం పట్టించుకోకపోగా, బలవంతంగా భూసేకరణ పూర్తి చేసి తవ్వకాలు చేపట్టారు.

రజక సంఘం ఆధ్వర్యంలో
కార్తీకమాస వనభోజనాల మహెూత్సవం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్ బీ డివిజన్ పరిధిలోని 6వ ఫేజ్‌లో ఆదివారం నవ చైతన్య రజక సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావులు హాజరై శివాలయం, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రజకుల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. రజకులు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేర రహిత సమాజానికి సీసీ కెమెరాలు కీలకం



నవతెలంగాణ - బాలానగర్

నేర రహిత సమాజ నిర్మాణానికి సీసీ కెమెరాలు ఎంతో కీలకమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రజల సహకారంతో నేరాలను అదుపు చేసేందుకు కృషి చేస్తున్నామని ఇందులో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆదివారం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భవానీ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఉండడం వల్ల ప్రజలందరికీ రక్షణ మార్గమన్నారు. ఒక్క సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తూము జగదీష్, తలారి రాము తదితరులు పాల్గొన్నారు.

రిట్రేట్ కాలనీలో పాటిల్ కట్ట 'టీ' పాయింట్ ప్రారంభం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఓల్డ్ ఆల్వాల్ రిట్రేట్ కాలనీలో హుస్సేన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాటిల్‌కట్ట టీ పాయింట్‌ను ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం మైనంపల్లి మాట్లాడుతూ... వినియోగదారులకు నాణ్యతతో కూడిన రుచికరమైన 'టీని అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని సూచించారు. అప్పుడే వ్యాపారం అభివృద్ధిలోకి వస్తుందని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు సూర్య కిరణ్, దేవేందర్, వీ.వీ ఆర్. మధు, వసీం, కొండల్ రెడ్డి, కృష్ణ గౌడ్, అశోక్ రెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు, వృద్ధులకు
ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

- ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ
- ఆరోగ్య శ్రీ, ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, చేయూత పథకాన్ని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకాన్ని, ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రతిమా సింగ్, శేరిలింగంపల్లి డీఎంహెచ్ఓ డాక్టర్ మల్లికార్జున్, డీవైడీఎంహెచ్ఓ, డాక్టర్ సృజన, హెచ్‌సీయూ డిపో మేనేజర్ మురళీధర్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి జగదీశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సాయి బాబా, మాధవరం రంగరావులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.5 లక్షల పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచిందన్నారు. ఈ అవకాశాన్ని దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలు, తెల్ల రేషన్ కార్డులు కలిగిన వారు ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రుల్లో వినియోగించుకోవాలన్నారు. 1672 ప్యాకేజీలు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కవర్ చేయబడతాయని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద డయాలసిస్ రోగులకు ఉచితంగా చికిత్స చేస్తారని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో వైద్యానికి పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 28 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంలో భాగంగా రిబ్బన్ కట్ చేసి ఉచిత బస్ టికెట్లను మహిళలకు అందచేశారు. ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా వికలాంగులకు, వృద్ధులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ.. ఇంత మంచి కార్యక్రమాన్ని పేద ప్రజలు అందరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ చందర్, హాస్పిటల్ స్టాఫ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను
ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ- మల్కాజిగిరి

మల్కాజిగిరి ప్రభుత్వ ఆస్పత్రిలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కార్పొరేటర్లు, ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడం అభినందనీయమన్నారు. మహాలక్ష్మి ద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో మహిళలకు ఎంతో ఉపయోగమని తెలిపారు. ఈ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రావణ్, సునీత రాము యాదవ్, సునీత శేఖర్ యాదవ్, క్యానం రాజ్యలక్ష్మీ మల్కాజిగిరి తహశీల్దార్ వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ కోటియ నాయక్, హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రసాద్ బాబు, ఆర్ఎంవో సంగీత్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సరస్వతి, ఆరోగ్యశ్రీ సభ్యులు హరి కిరణ్, సుమన్, అధికారులు, సిబ్బంది, ఆశా వర్కర్స్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి నిర్ణయాలతో ప్రజలకు మేలు



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి రమేష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు హర్షనీయమని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ నేతృత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుతో కూకట్‌పల్లి నియోజకవర్గం మోతీ నగర్‌లో కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమానికి బండి రమేష్ హాజరై కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి పీజేఆర్, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే పథకం ప్రారంభించినందుకు సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ కేక్ కట్ చేసి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలని అమల్లోకి తీసుకుని వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ బాబా, రేష్మ, రాజశేఖర్ రెడ్డి, భాక్రి, రహీం, శ్రీనివాస్ ఉన్నారు.

ఘనంగా నల్ల పోచమ్మ వార్షికోత్సవం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని రుక్మిణి ఎంక్లేవ్ మచ్చ బొల్లారం రైల్వే గేటు దగ్గర గల నల్ల పోచమ్మ దేవాలయం వార్షికోత్సవ ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సతీమణి వాణి హనుమంతరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అన్నారు. అమ్మ వారి దయతో మల్కాజిగిరి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుట్నాల కృష్ణ, నరసింహ, యాదగిరి, నర్సింగరావు, రవీంద్ర, శ్యామ్, లడ్డు, నరేందర్ రెడ్డి, గణేష్, సుగుణ, అనిత, మేఘన తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించండి



- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి 'టాప్రా' బాధ్యుల వినతి

నవతెలంగాణ-మల్కాజిగిరి

పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని 'టాప్రా' బాధ్యుల కోరారు. ఆదివారం ఎమ్మెల్యే మర్రిని బోయిన్ పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ - 'టాప్రా' బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని మర్రికి విన్నవించారు. తక్కువ పెన్షన్‌తో నెట్టుకు వస్తున్న ఈ.పీ.ఎస్.-95 పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున "ఆసరా" పెన్షన్ అందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 'టాప్రా' రాష్ట్ర అధ్యక్షుడు పి. నారాయణరెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి టి. బాలగంగాధరరావు, కోశాధికారి భగవంతరెడ్డి, మల్కాజిగిరి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఆర్.అశోక్, కార్యదర్శి విజయ కుమార్, సభ్యులు రవి ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్‌లోని వారి నివాసంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మిత్రహిల్స్, అల్లపూర్ సొసైటీ, జానకిరాం టవర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. నా మీద విశ్వాసం ఉంచి మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల రుణపడి ఉంటనానన్నారు. తన వెన్నంటి నడిపించిన కేసీఆర్, కేటీఆర్‌లకు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పోరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, ఉద్యమ కారులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

భట్టు దీవెన.. బ్రహ్మ దీవెన : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ భట్రాజు కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని, భట్టు దీవెన.. బ్రహ్మ దీవెనని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద అన్నారు. ఆదివారం జీడిమెట్ల ప్రాంతంలోని శ్రీ నల్ల గుట్ట లక్ష్మీ నరసింహస్వామి ప్రాంగణంలో మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ భట్రాజు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 20వ వార్షిక, కార్తీక మాస వనభోజన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భట్టు దీవెన - బ్రహ్మ దీవెన అని పెద్దలు అనేవారని, నిజంగా ఆ మాటను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో భట్రాజు కులస్తులంతా ఐకమత్యంతో తనను గెలిపించినందుకు రుణపడి ఉంటానన్నారు. మీ ఆశీస్సులు నాపై ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. అనంతరం భట్రాజు సంక్షేమ సంఘం పెద్దలు కీర్తిశేషులు ఉడుమూడి విజయలక్ష్మి, నారాయణరాజు, శారదల జ్ఞాపకార్థం పేద విద్యార్థులు 20మందికి ఉపకార వేతనాలను ఆయన కుటుంబ సభ్యులు కుల పెద్దలతో కలిసి అందజేశారు. భట్రాజు సంఘం భవన నిర్మాణ ఏర్పాట్లకు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్ర మంలో భట్రాజు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, సాహితీ కార్యదర్శి చక్రాల రేవతి నంద్, జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, కార్యదర్శి యల్. కృష్ణం రాజు, నియోజకవర్గ అధ్యక్షులు రాధాకృష్ణ భట్, ప్రధాన కార్యదర్శి ఎస్. పాపరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి కూరపాటి శ్రీరామరాజు, ప్రచార కార్యదర్శి సరస్వతీ నరేందర్ రాజు, యువజన విభాగం అధ్యక్షులు పోరంకి శ్యాంప్రసాద్ రాజు, సభ్యులు రాఘవ రాజు, మహాశివ బట్టు, శివాజీ రాజు, గోపాల కృష్ణమరాజు,పి. జనార్దన్ రాజు, కృష్ణార్జున రాజు, అశోక్ రాజు, వి.శ్రీనివాసరాజు,వి. శేషంరాజు, హరిణి, పరమేశ్వరి, సుజాత, సత్యవాణి, బి. ఉష, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కేపీ. వివేకానంద హ్యాట్రిక్ గెలుపుతో
మొక్కు చెల్లించుకున్న అభిమానుల



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద హ్యాట్రిక్ విజయం సాధించాలని బాలయ్య నగర్ వాసులు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి మొక్కారు. డిసెంబర్ 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద హ్యాట్రిక్ విజయం సాధించాడు. దీంతో బాలయ్య నగర్ వాసులు ఆదివారం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామికి తమ మొక్కులు చెల్లించుకునేందుకు కుత్బుల్లాపూర్ నుంచి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ పాదయాత్రలో ఈ. పార్వతి, నాగేష్, సిహెచ్. సాయిలు, గంగయ్య, హనుమంతు, శ్యాంసుందర్, జి. సాయిలు, చిన్న లక్ష్మీ, సుజాత, దుర్గ, సంగమ్మ, రేణుక, కవిత, గణేష్, ఆంజనేయులు, కుమార్, రాజు, శ్రీకాంత్, రిషి, శేఖర్, రవి, రుక్కమ్మ డి. రాజు, ఈ. నాగరాజ్ లతోపాటు దాదాపు 35 మంది పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వన సమారాధనలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం తృతీయ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్షులు శంకర్, నర్సింహారావు, సుధాకర్‌ల నేతృత్వంలో చేపట్టిన ఈ సమారాధనలో హైదర్‌నగర్, ప్రగతీనగర్, ఆదిత్యనగర్, సమతనగర్, తులసీనగర్, శ్రీనివాస్నగర్, మియాపూర్, చందానగర్ సహా పరిసర ప్రాంతాల నుంచి వెయ్యిమందికి పైగా బ్రాహ్మణ కుటుంబాలు హాజరయ్యాయి. ప్రముఖ చలన చిత్ర నటులు కృష్ణమూర్తి, కేదారీ శంకర్, సారిపల్లి సతీష్ ,, సుజాత, లక్ష్మీ కల్యాణి, సునీతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనలు కుటుంబాల మధ్య సమిష్టి తత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎస్ఎస్ ఛైర్మెన్ చకిలం సుధాకర్, వెస్ట్ జోన్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవ, రమేష్, కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కరుణాకర్, భువనేశ్వరి, విజయ , వెంకట రమణి, కల్యాణీ, రాయప్రోలు రాఘవ శర్మ, భవానీ, మియాపూర్ సంఘం ప్రతినిధులు పీఆర్‌కే మూర్తి, సోమయాజులు, రామడుగు కమల, మన్విత, శివ ,తెన్నేటి శ్రీనివాస్, రమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అతులను అలరించాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే కేపీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన భవనాన్ని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కుల భవనాల ఏర్పాటుకు వీలైన చోట భూమిని కేటాయిస్తూ రానున్న రోజుల్లో కూడా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుదామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఛైర్మెన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు రషీద్, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ఛైర్మన్ రేగురి ప్రవీణ్ గుప్తా ,ప్రధాన కార్యదర్శి ఉప్పల చంద్రశేఖర్ గుప్తా, అదనపు ప్రధాన కార్యదర్శి యెర్రం శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి ధారం సతీష్ గుప్తా, కార్యక్రమ నిర్వాహకులు తేరాల శ్రీనివాస్ గుప్తా, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం గౌరవ ఛైర్మెన్ కాచం కైలాసం గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..శాసనసభ ఎన్నికల్లో మూసాపేట డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు ప్రజలందరూ ఏకతాటిపై బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని అన్నారు. డివిజన్‌లో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సతీష్ గౌడ్, నరసింహ యాదవ్, ముందడీ శ్రీనివాసరావు, సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్‌గౌడ్, గోపాల్, కొండల్, పాల్గొన్నారు.

కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర ఫారెస్ట్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎండోమెంట్ మంత్రి కొండా సురేఖను చర్లపల్లి ఈసీ నగర్ కాలనీ అధ్యక్షులు బూడిద శ్రావణ్ కుమార్ గౌడ్, కంటెస్టెడ్ కార్పొరేట్ పొలపాక అంజయ్య, ఇండియా జాతీయ కబడ్డీ క్రీడాకారుడు పోలగోని శ్రావణ్ కుమార్ గౌడ్, ఇంజ మల్లేష్, అహ్మద్‌లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆయన క్యాంప్ కార్యాలయంలో చక్రి పురం కాలనీ అధ్యక్షుడు మొగిలి రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కట్కూరి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు డీఎం. కొండారెడ్డి, ఎస్. అశోక్, కోశాధికారి అర్జున్ వరాల, సంయుక్త కార్యదర్శి జగన్ మోహన్‌రెడ్డి, జి. మురళీ, మాన్‌సింగ్, బ్రహ్మం, వెంకటేష్ గుప్తా, వెంకటరెడ్డి, నజీర్, వెంకటేష్ తదితరులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డికి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

కార్యకర్తలకు రుణపడి ఉంటా : ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ-కాప్రా

అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు రుణపడి ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ నుంచి 6 వేలపైగా ఓట్ల మెజార్టీ ఇచ్చారని, డివిజన్ వాసులకు, బీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలుపుతూ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన గెలుపు కోసం మీ కుటుంబంలో ఒకడిగా అనుకొని కష్టపడి పని చేశారని తెలిపారు. దానికి మీ అందరికీ రుణపడి ఉంటానని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నానని భరోసానిచ్చారు. పిల్లల చదువులకు ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడే వారికీ, పెద్దల ఆరోగ్య విషయంలో కానీ, ఉద్యోగాల కోసం కానీ, వ్యాపారాలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తానన్నారు. కేసీఆర్ కోలుకోవాలని ప్రార్థనలు చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాలేదని ఎవరూ అధైర్యపడద్దని, కార్యకర్తలందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ.. బండారి లక్ష్మారెడ్డికి టికెట్ ఇచ్చిన నాటి నుంచి పోలింగ్ తేదీ వరకు విశ్రాంతి లేకుండా ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. బండారి ఎమ్మెల్యే కాకముందే 30 ఏండ్లుగా పరిష్కారం కానీ రైల్వే జోన్, ఓపెన్ జోన్‌లలో ఉన్న డైమండ్స్ కాలనీ న్యూ నరసింహ కాలనీ తిరుమలానగర్ ఎక్స్టెన్షన్ కాలనీలను రెసిడెన్షియల్ కాలనీలుగా మార్పు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడానికి కృషి చేశారని తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల అధ్యక్షులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్, సెక్రటరీ మధు ముదిరాజ్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గోపి కృష్ణ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

గోపి కృష్ణ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీ 20వ వార్డులో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్, కోశాధికారి నర్సింగ్‌రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. కాలనీ సభ్యులు ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, 20వ వార్డు కౌన్సిలర్ సుమిత్ర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్



నవతెలంగాణ-కీసర

కార్తీక మాసం సందర్భంగా చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో వారిని ఆలయంలోకి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం మహా మండపంలో స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలతో ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ హరి పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచడం ద్వారా అభినందనీయం అని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో మహిళలకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మనోహర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణ రావు, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజు, బండారు శ్రీవాణి, దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఊరేగింపులో ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీలోని శ్రీ గణపతి దేవాలయం నుంచి సందీప్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీఅయ్యప్పస్వామి ఊరేగింపు కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ, భవానీ నగర్ కాలనీలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

సీపీఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి

కణం రాజేంద్రన్ మృతి పట్ల సీపీఐ సంతాపం



నవతెలంగాణ-కాప్రా

సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ, కేరళ రాష్ట్ర కార్యదర్శి కణం రాజేంద్రన్ కొచ్చిన్‌లో తీవ్రమైన గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో రాజేంద్రన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ మాట్లాడుతూ..కణం రాజేంద్రన్ 1950, నవంబరు 10న కొట్టాయం జిల్లా కొట్టిక్కల్లో జన్మించారని తెలిపారు. ఏఐవైఎఫ్ నేతగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయన, 1969లో 19 ఏండ్ల వయస్సులో ఏఐవైఎఫ్ కార్యదర్శిగా ఎన్నికయ్యారని చెప్పారు. రెండేండ్ల తర్వాత సీపీఐ సభ్యత్వం పొందారని పేర్కొన్నారు. ఈయన రెండుసార్లు కొట్టాయం జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారని తెలిపారు. 1982, 1987లో వజూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారని చెప్పారు. కేరళ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌కు రాష్ట్ర కార్యదర్శిగా, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, కేఈడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడిగా, ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేశారని అన్నారు. రాజేంద్రన్ చాలా ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకులన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వ ఏర్పాటులో కీలకమైన పాత్ర పోషించారని వెల్లడించారు. వారి అకాల మరణం వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ కాప్రా కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సహదేవ్, జోషి, పాల్గొన్నారు.

రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాన-సీటీబ్యూరో

మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి పబ్లిక్ హెల్త్ సెంటర్‌లో బీపీఎల్ కుటుంబాలకు పెంచిన రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా పథకం పోస్టర్‌ను కూకట్ పల్లి జోన్ డిఎంహెచ్‌ఓ రామ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రూ.5 లక్షల వరకే ఆరోగ్య బీమా ఉండగా, ప్రస్తుతం ఇది రూ.10 లక్షలకు పెరిగిందని తెలిపారు.

ఈ స్కీమ్ లో భాగంగా 1672 వైద్య సేవలు కవర్ అవుతాయని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఉన్న అన్ని ఆసుపత్రుల్లో ఇది అమలవుతుందని తెలిపారు. అనంతరం మహిళలకు ఉచిత బస్సు కు సంబంధించిన మహాలక్ష్మి పథకాన్ని కూడా జండా ఊపి వారు ప్రారంభించారు.

కాంగ్రెస్ పేదల ప్రభుత్వం : మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నదని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారమే మహాలక్ష్మి పథకం ప్రారంభించామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జవహర్ నగర్ కార్పొరేషన్‌లో మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్, కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ.. ఆరుగ్యారంటీలతో ప్రభుత్వం పేదలకు భరోసా కల్పిస్తుందన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు వినయ్, బొబ్బిలి మంజుల, సరిత, రేసు లక్ష్మియాదవ్, రాజుయాదవ్, వెంకటేష్, పద్మారావు, నగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు చేసిన అఫ్జల్ ఖాన్



నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆదివారం శామీర్‌పేట్‌లోని సయ్యద్ జలాలుద్దీన్ ముల్తానీ బాబా దర్గాలో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అజ్మత్, సోహైల్ తదితరులున్నారు.

ఘనంగా కాపు కులాల వన భోజనాల కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా కాపు కులాల సామూహిక వన భోజన కార్యక్రమం సందడిగా జరిగింది. ఆదివారం మధురానగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలోని కాపు సంఘం ప్లాట్ల స్థలంలో కాపు కులాల ఐక్య వేదిక అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు బొండాడ ఇంజనీరింగ్స్ అధినేత బొండాడ రాఘవేంద్రరావు, ప్రైమ్ 9 సీఎండీ బండి రఘువీర్, యూఏస్‌లోని సిగ్నులు సాఫ్ట్‌వేర్ సంస్థ అధినేత రమణ క్రోసూరిలు అతిథులగా హాజరైయ్యారు. సందర్భంగా వేదికపై అతిథులను సన్మానించారు. అనంతరం పూజలు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కాపు కులాల ఐక్యవేదిక కార్యదర్శి దాసరి ప్రసాద్, కోశాధికారి నాగు, ప్రతినిధులు డిఎల్ ప్రసాద్, దేవరకొండ శ్రీనివాసరావు, జీవీఎస్ రావు నానాజీ, రామ్మోహన్, సత్యనారాయణ, శేషు, శంకర్ బాబు, నాయుడు, రామారావు తదితరులున్నారు.

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి

సీతక్కను కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-కీసర

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పులబొకేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాసరి రాంరెడ్డి, సత్యనారాయణ యాదవ్, కృష్ణ యాదవ్, రవి, కార్తీక్ రెడ్డి, వినీత్‌రెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం



- అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆల్ ఇండియా అబ్జర్వడ్ డాక్టర్ సోలపోగుల స్వాములు

నవతెలంగాణ-జవహర్‌నగర్

క్రీడలతోనే శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడలపై ప్రతి ఒక్కరిలోనూ పోటీతత్వం పెరగాలని అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆల్ ఇండియా అబ్జర్వర్ డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. ఆదివారం తెలంగాణ క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి అండర్ 14,16విభాగాలలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎఫ్ఎస్ఐ అబ్జర్వర్ సోలపోగుల స్వాములు హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ క్రీడాకారులకు అంతర్జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని చెప్పారు. చిన్నప్పటి నుంచే నైపుణ్యంతో కూడిన ఆటలు నేర్చుకోవాలని సూచించారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన 13మంది క్రీడాకారులను అభినందించారు. అండర్ 14, 16 విభాగాల అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహంగా సాగాయని ఆర్గనైజర్ కూరపాటి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షుడు ప్రభు కుమార్, సెక్రటరీ స్టాన్లీజోన్స్, సమ్మన్న, ప్రభుదాస్, అశోక్, దయాశ్, వీర శేఖర్, ప్రశాంత్, నరేష్, సురేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతోనే విప్లవాత్మక మార్పులు



- క్రాంతికీన్ అకాడమీ ప్రిన్సిపాల్ కల్యాణి

నవతెలంగాణ-జవహర్‌నగర్

నాణ్యమైన విద్యతోనే దేశంలో విప్లవాత్మక మార్పులు సంభవిస్తాయని, పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని క్రాంతికీన్ అకాడమీ ప్రిన్సిపాల్ కల్యాణి సూచించారు. దమ్మాయిగూడ క్రాంతికీన్ అకాడమీ ఫర్ సైనిక్, ఆర్ఎంఎస్ ఆధ్వర్యంలో మిలటరీ స్కూల్స్ నమూనా పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహించగా 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సందర్భంగా ప్రిన్సిపాల్ కల్యాణి మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే విద్యార్థులు చదువులో ప్రావీణ్యం సాధించాలని, విద్యే భవిష్యత్తును నిర్దేశిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగే ఆర్ఎంఎస్ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ నమూనా పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులు చేయలేని అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్‌ను 5వ తరగతి చదివే పిల్లలు పట్టు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతికీన్ అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రేష్ యాదవ్‌ను కలిసిన శామీర్‌పేట నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట

మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును శామీర్‌పేట కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, స్థానిక ఎంపీటీసీ సాయిబాబా, ఆనంద్ గౌడ్, వెంకటేష్, బుచ్చిబాబు, నర్సింగ్ రావు, శేఖర్, ఎల్లం, శ్రీను, రమేష్ తదితరులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి రామాలయంలో అయ్యప్ప సేవా సమితి గురుస్వామి రుద్రగోని వెంకటేష్‌గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో కేశవ్ గురుస్వామి 32వ మండల మహాపడి పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసీనగర్ విజయ గణపతి దేవాలయం నుంచి రామాలయం వరకు కర్పూర హారతితో ఊరేగించారు. అనంతరం అభిషేకం, పడి హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియాల జనార్ధన్ అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు డి నాథం, కె సురేశ్, ఎంనర్సింహచారి, బాబుగౌడ్, లక్ష్మణ్, రాంకోటి, నందు, నాయకులు రుద్రగోని రాంచందర్ గౌడ్,నాథం గౌడ్, రమేష్ బీరప్ప,గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

LOSS OF DOCUMENT

All the General public is hereby informed that my client **Sri GURU GOVIND AGARWAL S/o. MAHABIR PRASAD AGARWAL,** Mobile : 9346107835 Ph# R/o. H.No.10-3-3/28, East Marredpally, Secunderabad - 500026, Telangana State, has lost the Original document i.e Registered Sale Deed No.8078/2003 registered before the Joint Sub-Registrar of Medchal, which is Original Title Deed in respect of Farm Land Plot bearing No.164, in Survey No.51, 88 & 89, admeasuring 500 Sq.Yards, or 418.00 Sq.meters, Situated at Somaram Village under Gram Panchayat Somara, Mandal Medchal, District – Medchal, Telangana State, while my client was travelling from his residence at East Marredpally to Secunderabad on 04-12-2023.

In case any Person(s) or claimant has come into possession of the said original document, the same be restored to us within 7 days from the date of publication of this notice, failing it will be presumed that the above said property is free from encumbrances and any claim in respect thereof against my client will proceed further and complete the transaction. No further objections will be entertained and it shall be Null and Void and ineffective and shall be deemed to have been waived.

RAMESH ANANG M G
Advocate
12-5-82 South Lallaguda
Secunderabad - 500017
Mobile: 98495 46939

దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆదివారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ -2 చైతన్య నగర్ కాలనీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కొట్టం శివ యాదవ్, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, బద్రీనాథ్, మురళి, రాజు, వంశీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాదినోత్సవంలో మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

క్రీడాదినోత్సవం సందర్భంగా హయత్ నగర్‌లోని ఫాధర్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు మల్ రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పంజాల జైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలను

ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి డివిజన్ నగర్ పరిధిలో వనస్థలిపురం ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10లక్షలు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు మొద్దు లచ్చి రెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, కళ్లెం నవ జీవన్ రెడ్డి, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, హాస్పిటల్ సూపరిటెండెంట్ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

'బ్లాక్ మ్యాజిక్' మోసగాడు అరెస్ట్



- నిందితుడి వద్ద నుండి కారు, రూ.1,50,000 నగదు, మొబైల్ ఫోన్, కార్బన్ కీ ప్యాడ్ మొబైల్ ఫోన్ స్వాధీనం


నవతెలంగాణ- వనస్థలిపురం


బ్లాక్ మ్యాజిక్ పేరుతో అమాయకులైన ప్రజలను మోసం చేస్తున్న ఘరానా మోసగాడిని వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. సీఐ జలంధర్ రెడ్డి నేతృత్వంలో ఎస్సై ఏడుకొండలు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడకు చెందిన కోట్ల హరికృష్ణ వృత్తిరీత్యా ఎలక్ట్రీషన్. సాయిబ్ నగర్ వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్నాడు. 2018 సంవత్సరంలో యూట్యూబ్ ద్వారా రెట్టింపు మొత్తం బంగారు వస్తువులు వంటి మ్యాజిక్ నిందితుడు నేర్చుకున్నాడు. 2019 సంవత్సరంలో నిందితుడు రైల్లో ప్రయాణిస్తూ స్టువర్టుపురానికి చెందిన ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. రైల్లో వేరే ప్రయాణికుడిని మోసం చేయడానికి ప్రయత్నించగా.. స్టేట్ పురం పీఎస్‌లో కేసు నమోదు చేశారు. 2023 జులైలో నిందితులు నగరానికి వచ్చి సాహెబ్ నగర్ వెంకటేశ్వర కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఏర్పరచుకున్నాడు. కమలా నగర్‌కు చెందిన పురవంతు వీరయ్యతో నిందితులకు పరిచయం ఏర్పడింది. నిందితుడు హరికృష్ణ తనకు మాయాజాలం తెలుసునని, మొత్తం మరియు బంగారం రెట్టింపు చేస్తానని వీరయ్యకు వంద రూపాయలు ఇచ్చాడు. దీంతో వీరయ్య నిందితులకు 74 సంఖ్యగల 500 నోట్లు ఇచ్చాడు. అదే సమయంలో నిందితుడు మోసం చేయడం ద్వారా 74 సంఖ్య గల 500 నోటులతో పాటు 26 సంఖ్య గల 500 నోట్లు జోడించి మొత్తం 100 సంఖ్యగల 500 నోట్లు వీరయ్యకు ఇచ్చాడు. ఇదేవిధంగా బంగారం కూడా రెట్టింపు చేయగలనని నిందితుడు వీరయ్యను నమ్మించాడు.

కొన్ని రోజుల అనంతరం వీరయ్య నిందితుడికి లక్ష రూపాయలు ఇచ్చాడు. నిందితుడు ఒక అట్ట పెట్టిలో డబ్బు ఉంచి 40 రోజులు వరకు ముట్టుకోవద్దని అన్నాడు. వీరయ్య 40 రోజుల అనంతరం పెట్టి తెరవడంతో దాంట్లో వార్తాపత్రికలు ఉన్నాయి. మోసపోయానని తెలుసుకున్న వీరయ్య వెంటనే వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడు ఇదేవిధంగా కొంతమంది అమాయక ప్రజలను మోసం చేస్తూ వచ్చిన నగదుతో తొర్రూరులో కృష్ణయ్యకు చెందిన డబల్ బెడ్ రూమ్ ఇంటిని రూ.40 లక్షలకు కొనుగోలు నిమిత్తం మాట్లాడి, మూడు లక్షల రూపాయలు అడ్వాన్స్‌గా ఇచ్చాడు. నిందితుడు ఇదేవిధంగా మోసాలకు పాల్పడుతూ టీఎస్ 07 హెచ్ ఎల్ 6272 నెంబర్ గల ట్రెజర్ కారును కొనుగోలు చేశాడు.

ఇదేవిధంగా బీఎన్‌రెడ్డి నగర్ సమీపంలోని బంగారం దుకాణంలో కొంత బంగారాన్ని విక్రయించాడు. వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడు హరికృష్ణను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి కారు, లక్ష యాభై వేలు నగదు, మొబైల్ ఫోన్, కార్బన్ కీప్యాడ్ మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

విజయ దుర్గాదేవి ఆలయ పాలక మండలి ఎన్నిక





నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గాభవాని నగర్ అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ విజయ దుర్గా దేవి ఆలయం నూతన పాలక మండలి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ సామ రంగారెడ్డి, వైస్ చైర్మన్ రాంరెడ్డి, జనరల్ సెక్రెటరీ బుచ్చి రెడ్డి, ట్రెజరర్ యాదగిరి రెడ్డిలను ఎన్నుకున్నారు. తర్వాత వారికి పూల మాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం దుర్గా భవాని నగర్ అధ్యక్షులు లట్టుపల్లి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుతోట వెంకట్ మాట్లాడుతూ భక్తుల సహాయ సహకారాలతో ఆలయం అభివృద్ధి చెందుతుందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో దురాలోచనకు దూరంగా ఉండి..నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిషికాంత్ రెడ్డి, విటలేష్, తిరుమల్ రెడ్డి, బద్రి రావు, సురేందర్, శ్రీనివాస్ గౌడ్, కుమార్, శేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నర్సిరెడ్డి, శేషి, లక్ష్మారెడ్డి, యాదగిరి రెడ్డి, యశ్వంత్, రత్నమాచారి, మురళీధర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రఘుమా రెడ్డి, దామోదర రెడ్డి, కృష్ణయ్య శంకర్, కృష్ణ, సుధాకర్, అనిల్, విజయలక్ష్మి, వెంకటరెడ్డి, రాజేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలే సబితమ్మను గెలిపించాయి'



నవతెలంగాణ - బడంగ్‌పేట్

అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఈ ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాయని మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ పుష్పమ్మ కొండల్ యాదవ్ అన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో ఆదివారం కౌన్సిలర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తర్వాత బొకేను అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ముఖ్యంగా జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గౌడ సంఘం నాయకులు ఈ.సూర్య కుమార్ గౌడ్, మహ్మదీయ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమీర్ ఖాన్, ఉపాధ్యక్షులు ఖద్దీర్ ఖాన్, కాలనీ వాసులు, పార్టీ నాయకులు సతీష్ కుమార్, ఈ.విశాల్ గౌడ్, మినాజ్, అమీర్, ఇమ్రాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డిని ఆదివారం ఆమె నివాసంలో జల్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితమ్మను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి

సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం



ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ- సంతోష్ నగర్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమని మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. ఈ మేరకు ఆదివారం రాజీవ్ ఆరోగ్య స్కీం రూ.10లక్షలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కార్పొరేటర్ ఎండి సైఫుద్దీన్ షఫీ, డీఎం, ఎం.ఎన్ ఏరియా ఆసుపత్రి మలక్‌పేట్ ఆర్ఎంఓ, సూపరిటెండెంట్, వైద్య అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సిబ్బంది, ఎంఐఎం యాక్టివ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం



నవతెలంగాణ - ధూల్ పేట్

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యమయ్యారు. ఇంట్లో నుండి బయటికి వెళ్ళిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మల్లేపల్లి సీతారాం బాగ్ ఇండియన్ గ్యాస్ ప్రాంతానికి చెందిన బి.నరేష్ మున్సిపల్ డాగ్స్ క్యాచింగ్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. సెప్టెంబర్ 29న మధ్యాహ్నం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లాడు. కుటుంబీకులు రోజువారీగా డ్యూటీకి వెళ్లి ఉంటారని అనుకున్నారు. మూడు మాసాలుగా ఆయన కనిపించకపోవడంతో బంధుమిత్రులను, రక్త సంబంధీకులు శ్రేయోభిలాషులను వాకాబు చేశారు. ఫలితం లేకపోవడంతో కుమారుడు చంద్రశేఖర్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు హబీంనగర్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

కిరాణ షాపుకెళ్లిన బాలుడు అదృశ్యం..

కిరాణం షాపుకు వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమైన ఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ ఆలబండ ప్రాంతానికి చెందిన హీనా కౌసర్ కు మహమ్మద్ సాహిల్ ఖాన్(19), మహమ్మద్ సోహెబ్ ఖాన్(16), మహమ్మద్ సాహిల్ ఖాన్(10)లు ముగ్గురు సంతానం. రెండవ బాబు మహమ్మద్ సోహెబ్ ఖాన్ ఈ నెల 5న మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో దగ్గర్లోని మూస కిరాణ షాపుకు వెళ్తున్నానని వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాలేదు. దీంతో తల్లి హీనా కౌసర్ చుట్టుపక్కల వెతికి చూశారు. ఎంతకీ ఆచూకీ తెలియకపోవడంతో పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ రాష్ట్ర నాయకులు పిచర్ల వెంకటేశ్వర్ రావు సంస్మరణ సభను ఆదివారం పిఅండ్ టి కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యమ నాయకులు కొండ్ర శ్రీనివాస్, బీరెల్లి వెంకట్ రెడ్డి, రంగా రెడ్డి, కంచర్ల శేఖర్ తదితరులు హాజరై నివాళులర్పించారు.

నవతెలంగాణ - చైతన్యపురి

అయ్యప్ప పడి పూజలో అమరేందర్ రెడ్డి

నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 14వ డివిజన్ మల్లాపూర్‌లోని వై.ఎ.ఆర్ గార్డెన్‌లో ఆదివారం మన్నే సదానంద రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన 18వ మెట్టు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో కంటెస్టెంట్ ఎమ్మెల్యే పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం కల్గి ఉండాలని అన్నారు. భక్తి భావం కల్గి ఉన్నపుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నే బలవంత రెడ్డి, వంగేటి మధుసూదన్ రెడ్డి అరవింద గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బద్దం, మల్లారెడ్డి, మేకల సంజీవ తదితరులు పాల్గొన్నారు.



'బాంధవ్యాల పటిష్టానికి

మనమేం చేయాలో ఆలోచించాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

కుటుంబ విలువలు దిగజారుతున్నాయని ఆందోళన చెందేకంటే.. బాంధవ్యాల పటిష్టానికి మన వంతుగా మనమేం చేయాలో ఆలోచించాలని ఖురాన్ తెలుగు అనువాదకులు ముహమ్మద్ అజీజుర్రహ్మాన్ అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ మలక్‌పేట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చాదర్ ఘాట్లోని మెస్కో కన్వెన్షన్ సెంటర్లో 'పటిష్ట కుటుంబం పటిష్ట సమాజం' అనే అంశంపై జరిగిన గెట్ టు గెదర్‌లో ఆయన ప్రసంగించారు. కుటుంబ విచ్ఛిన్నం అయితే సమాజం కూడా విచ్ఛిన్నం అవుతుందన్నారు. నేటి సమాజంలో ఒకే ఇంట్లో జీవిస్తున్నప్పటికీ భార్యాభర్తలు, తోబుట్టువులు, ఇతర కుటుంబ సభ్యుల మధ్య అప్యాయతలు, అనుబంధాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యామిలీ వాల్యూస్, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాల గురించి ఖురాన్ బోధనలను వివరించారు. సోల్జర్స్ ఆఫ్ క్రిస్ట్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు బిషప్ డాక్టర్ కె.జె ఉదయ్ రాయ్ భూషణ్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు మధ్య నమ్మకం, పారదర్శకత ఉండాలన్నారు. మంచి కుటుంబం ఏర్పడినప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జమాతె ఇస్లామీ హింద్ మలక్ పేట శాఖ అధ్యక్షుడు ముజీబుల్ అలా, సాయి చైతన్య జూనియర్ కాలేజీ చైర్మన్ సీహెచ్ సురేశ్ బాబు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాలేశ్వరం శంకరం, ఓలిసిటీ చర్చెస్ కమిటీ ప్రెసిడెంట్ బురగల ఆనందం, జమాతె ఇస్లామీ హింద్ మలపేట శాఖ సందేశ విభాగం కార్యదర్శి సలీం అహ్మదాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

'బృందావన్' కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ విడోస్ కాలనీ నూతన సంక్షేమ సంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ అతిత్వరలోనే ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు శశికాంత్, ఉపాధ్యక్షులు లింగారెడ్డి, జనరల్ సెక్రటరీ జగన్మోహన్ చారి, జాయింట్ సెక్రటరీ రాజు, ట్రెజరీ, వేణు, సభ్యులు శివ, గోపాల కృష్ణ, ప్రభాకర్, రమణ, సురేష్, రఘుమారెడ్డి, రాఘవేందర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఆదివారం కామినేని హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో కార్పొరేటర్ పాల్గొని మాట్లాడారు. కామినేని హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్లు, జైపాల్ రెడ్డి, రవి శంకర్, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, హాస్పిటల్ డాక్టర్లు కార్తీక్, వంశీ, స్టెల్లా, లక్ష్మీ ప్రియ పాల్గొన్నారు.

కార్తీక వనభోజన మహోత్సవంలో కార్పొరేటర్



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ ఛత్రపతి శివాజీ గ్రౌండ్‌లో కాపు, తెలగ, బలిజ ఒంటరి సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 36వ కార్తీక వనభోజన మహోత్సవానికి బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ అంజి ప్రసాద్, అధ్యక్షులు ఎస్వీఆర్ నాయుడు, అసోసియేషన్ అధ్యక్షులు భీమ్ శంకర్రావు, సెక్రటరీ శ్రీనివాస్‌రావు, ట్రెజరర్ రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మారేశ్వర్ రావు, లీలనాథ్, నాయుడు, కాజ శ్రీనివాస్, రామ్ గోపాల్, పార్టీ నాయకులు శ్రీధర్ రావు, శ్రవణ్ రెడ్డి, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

డివిజన్ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో రివ్యూ మీటింగ్



నవతెలంగాణ - హయత్ నగర్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి డివిజన్ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో, శక్తి కేంద్ర ఇంచార్జులతో కలిసి బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిలు ఆదివారం కార్పొరేటర్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చాయని అన్నారు. కార్యకర్తలు ఎవ్వరూ కూడా అధైర్య పడవద్దని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను తెలుసుకొని కార్పొరేటర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డవారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి కళ్యాణ మండపంలో వస్త్ర ప్రదర్శన

● హాజరైన కార్పొరేటర్ దీపిక నరేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

వెస్ట్ మారేడ్‌పల్లి పద్మశాలి కళ్యాణ మండపంలో పలువురు మహిళలు వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ,విశిష్ఠ అతిథిగా హాజరై, హాజరయ్యారు. అనంతరం వస్త్ర ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బహుముఖ ప్రతిభను నిరూపించుకుంటున్న మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, మహిళలు తమ ప్రతిభతో బయటికి వస్తు న్నారని, ప్రతి విషయంలోనూ రోజురోజుకు బలపడుతున్నారన్నారు.

నేటి నుంచి ప్రజావాణి కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తామ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. ప్రస్తుతం శాసన సభ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

పలు చోట్ల మహాలక్ష్మి ఆరోగ్య బీమా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల పథకాలు ప్రారంభం











నవతెలంగాణ-బంజారాహిల్స్

మహాలక్ష్మి పథకము ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల ఆరోగ్య బీమా వంటి పథకాలను ఆదివారం ప్రారంభించారు.అనంతరం పోస్టర్‌ను ఎస్‌బీటీ నగర్ బంజారాహిల్స్‌లో బస్సులో ప్రయాణిస్తూ స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ అమ లు చేసిన ఆరోగ్యశ్రీ పోస్టర్లను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి విడుదల చేశారు.

మహిళలకు ఉచిత ప్రయాణం బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ ఆదివారం ఎర్రగడ్డ డివిజన్‌లో ఆర్టీసీబస్‌లో మహిళాలతో కలిసి ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఆర్టీసీబస్‌లో ఉచిత ప్రయాణం వికలాంగులకు కూడా వర్తింప చేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంజీవ్, కార్యదర్శి షరీఫ్ ఖురేషి ,డివిజన్ నాయకులు నజీర్, జావీద్, అజీమ్, సయ్య ద్, సర్థార్, అక్తర్, చోటూ, ఫయాజ్, గఫూర్,అబ్దుల్ సమద్, ఉమర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.లాస్యనందిత కంటోన్మెంట్ నాలుగోవార్డ్‌లోని పికెట్ డిస్పెన్సరీలో ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, రెవెన్యూ అధికారులు, ఆశావర్కర్లు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు. లాస్యనందిత ఎమ్మెల్యే అయిన తర్వాత పాల్గొన్న తొలి అధికారిక కార్యక్రమం ఇదే కావ డంతో స్థానికులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందితకు ఘనస్వాగతం పలికి, శుభా కాంక్షలు తెలిపారు. వైద్యులు ఆశావర్కర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్ తో పాటు స్పెషల్ ఆఫీసర్ నర్సయ్య, ఎమ్మార్వో అశోక్ కుమార్, ఎస్పీహెచ్‌ఓ డాక్టర్ రాజకుమారి, డాక్టర్ విశాల్ రాజ్, స్థానిక డిపో మేనేజర్ రామ్మోహన్, ఆశావర్కర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నరేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నందితకు సన్మానం

సికింద్రాబాద్ పెరమళ్ళ దేవాలయ ధర్మకర్త నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం డబుల్ బెడ్ రూమ్ వాసులు ఎమ్మెల్యే లాస్య నందితను ఆమె సోదరి నివేదితలను ఘనంగా సన్మానించారు.బాలరాజు, రఫిక్, అహ్మద్ తోఫిక్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆటా ఆధ్వర్యంలో సామాజిక ఆర్థిక సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆటా ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలో 20 రోజుల పాటు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ఆ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆటా వేడుకల చైర్, ఎలక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా కోరారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

అనంతరం ఆయ న మాట్లాడుతూ ఆటా సంస్థ 1991లో స్థాపించబడి గత 31 ఏళ్లుగా అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు.రెండేళ్ల కోసారి నిర్వహించనున్న సేవా కార్యక్రమాలలో 15 రకాల కార్యక్ర మాలనూ సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ముందుగా తెలుగు రాష్ట్రాలలోని తెలంగాణలోని శ్రీశైలం లో ప్రారంభించి ఈ నెల 30 రవీంద్ర భారతిలో జరిగే సమావేశంతో ముగుస్తుందన్నారు.2024 జూన్ 7,8,9 తేదీలలో అమెరికాలో అట్లాంటా నగరంలో జరగనున్న ఆటా సదస్సును నిర్వహిస్తున్నామని, ఆ సదస్సుకి తెలుగు రాష్ట్రాల అన్ని రంగాల ప్రముఖులు హాజరు అవుతారని,ఆ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటా వేడుకల కో చైర్ వేణు సంకినేని, ఆటా సెక్రెటరీ రామకృష్ణారెడ్డి అల, ఆటా కోశాధికారి సతీష్‌రెడ్డి, 18వ ఆటా కాన్ఫరెన్స్ నేషనల్ కో ఆర్డినేటర్ సాయి సుధిని, ఆటా జాయింట్ సెక్రటరీ రవీందర్ గూడూరు, మీడియా కో-ఆర్డినేటర్ ఈశ్వర్ బండా, పాస్ట్ ప్రెసిడెంట్ కరుణాకర్ మాధవరం, ఆటా బోర్డు ఆఫ్ ట్రస్టీస్ నరసింహారెడ్డి ద్యాసాని, కాశీ కొత్త, రఘువీర్ మరిపెద్ది, రాజ్ కక్కెర్ల, ఆటా ఇండియా కో ఆర్డినేటర్ అమృత్ ముళ్ళపూడి, సినీ నటుడు, కల్చరల్ అడ్వైజరీ లోహిత్, కో ఆర్డినేటర్ శశికాంత్, మీడియా కో ఆర్డినేటర్ వెంకటేశ్వర రావు సిహెచ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలకు కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తాం





● తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్/అమీర్‌పేట

ప్రజోపయోగమైన ఆరు గ్యారెంటీల కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం అమీర్‌పేటలోని 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం కింద రూ.10లక్షల ఉచిత వైద్య సేవలను ఆయన ప్రారంభించారు. అదే విధంగా బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస 6 గ్యారెంటీలను ప్రకటించిందని, వాటిని వెంటనే అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని చెప్పారు. మహాలక్ష్మి కార్యక్రమం క్రింద మహి ళలకు రూ.2500 రూపాయల ఆర్థిక సహాయం పంపిణీ, రూ.4 వేల రూపాయల పెన్షన్, 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ పంపిణీల అమలు కోసం అర్హులు ఎదురు చూస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ దశరథ, ఆరోగ్యశ్రీ అధికారి దశరథ సింగ్, తహసీల్దార్ భీమయ్యగౌడ్, కూకట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇషాక్, బీఆర్ఎస్ఇన్‌చార్జి హన్మంతరావు, జనరల్ సెక్రెటరీ సంతోష్, నాయకులు అశోక్ యాదవ్, గులాబ్ సింగ్, గుడిగే శ్రీనివాస్ యాదవ్, గోపిలాల్ చౌహాన్, రాణి కౌర్, కర్నాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ బస్సును సనత్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6గ్యారంటీలను వెంటనే తెలం గాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి మాట నిలబెట్టుకోవాలని, అందుకు బిఆర్ఎస్ నాయకులుగా మేము సహకారం అందిస్తామన్నారు.

లాలపెట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా మడిపడగ శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ-ఓయూ

లాలపెట్ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా మడిపడగ శ్రీనివాస్‌గుప్తా నియమి తులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం సభ్యు లు సమావేశంలో ఎన్ని కల ద్వారా ఎన్నిక య్యారు. సమీప అభ్యర్థి లక్ష్మణ్ పై గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా పందిరి సాంబశివరావు, కోశాధికారి ఎన్ శెట్టిభాస్కర్‌లు నియమితులయ్యారు. శాశ్వత గౌరవ అధ్యక్షుడు నేతి రాములు గుప్తా ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 350 సభ్యత్వాన్ని పెంపొందించి, సంఘానికి సేవా కార్యక్రమాలు నిరుపేద వైశ్యులకు వివాహాలు జరి పించటానికి కృషి చేస్తానని, ఇతర వర్గాల నిరుపేదలకు కూడా సహాయ సహకారాలు అందిస్తామనన్నారు. ఈ నెల 31న,లాలపెట్ నఫీజ్ గార్డెన్‌లో జరిగే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

లాలపెట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు



నవతెలంగాణ-ఓయూ

లాలపెట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఓయూలో కార్తీక మాస వనబోజనాలు నిర్వహించారు. కార్య క్రమంలో భాగంగా మహిళలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అనంతరం పలు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించి ఉల్లా సంగా ఉత్సహం గడిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మడిపడగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివరావు, కోశాధికారి ఎన్ శెట్టి. భాస్కర్, మాజీ అధ్యక్షుడు కృష్ణ, ఇంగు వెంకటేశం, మహిళలు సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ఓయూ

ఉప్పల్ నియోజకవర్గ హబ్సిగూడ డివిజన్ పరి ధిలోని స్థానికుడు శ్యామ్ కుమార్ అనే వ్యక్తి ఆది వా రం మృతి చెందారు. ఈ విషయన్నీ తెలు సుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన వంతుగా ఆర్థి క సాయాన్ని బాధిత కుటుంబానికి రూ.5000ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ మాజీ కౌన్సిలర్స్ కైలాసపతి గౌడ్,వి యాదగిరి హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ నేత సోమిరెడ్డి నాయకులు పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల పరమేశ్వర్ తన వంతు సాయం చేసినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

బోర్వెల్ ప్రారంభించిన కార్పొరేటర్ నరసింహ యాదవ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్పల్లి ఫ్రెండ్స్ కాలనీలో ఆదివారం కార్పొరేటర్ నరసింహ యాదవ్ బోరువెల్లిని ప్రారంభించారు. ఫ్రెండ్స్ కాలనీలో కాలనీ వాసులకు ఇబ్బంది గమనించి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సొంత నిధులతో బోర్వెల్ మోటర్ పైప్‌లైన్ రూ.2 లక్షలతో వేయించారు. కాగా ఆదివారం బోర్వెల్ నివాసులకు అంకితం చేశారు. దీంతో మంచినీటి సమస్య తీరిందని ఫ్రెండ్స్ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాములు గిరి చందర్‌గౌడ్, రాజ్‌కుమారి నరసమ్మ, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి, పెంటన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ఆహారపు అలవాట్లపై అవగాహన అవసరం

● సీఎంఈ సదస్సులో వక్తలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

జీవన విధానంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలను రక్షించేందుకు వైద్యులు ఆహారపు అలవాట్లపై ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించాలని ఫిజీషియన్స్ అసోసియేషన్ ఫర్ న్యూట్రిషన్ (పిఏఎన్) సదస్సులో డాక్టర్లు సూచించారు. ఆదివారం బంజారా హిల్స్ లోని ఓ హెూటల్లో పాన్ ఆధ్వర్యంలో వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాన్ మెడికల్ డైరెక్టర్ రెజీనా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బద్రీనాథ్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రత్యూష నేరెళ్ల, రాజేందర్, అమ్రిత, ప్రాప్తి లతో కలిసి మాట్లాడారు. ఆహార అలవాట్లు, కనీస శారీరక శ్రమ లేకపోవడంతో యుక్త వయసులోనే బిపి, షుగర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలను తేడా లేకుండా ప్రతి ఒక్కరు తీవ్రమైన ఒత్తిడికి గురి కావడం, జంక్ ఫుడ్ సేవించడం, వ్యాయామం లేకపోవడం పెను ప్రమాదానికి దారితీస్తుందన్నారు.వ్యాధుల బారిన పడకముందే ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వివిధ సామాజిక మాధ్య మాలలో ఎలాంటి శాస్త్రీయ పరిశోధన జరపకుండా ఆహా రపు అలవాట్లపై వీడియోలు చేస్తున్నడంతో తికమక కు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి శాస్త్రీయ పరిశోధన జరిపి ఆహారపు అలవాట్లపై అంతర్జాతీయ స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ప్రాథమికంగా వైద్యులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించామని తెలిపారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా వైద్యులు పాల్గొన్నారు.

13 రోజుల పాటు సేవా డేస్ నిర్వహిస్తున్నాం

● తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షుడు వంశీ రెడ్డి..



నవతెలంగాణ-బంజారాహిల్స్

జన్మ భూమి కోసం ఏదైనా చేయాలనే తపనతోనే తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఏర్పాటు చేశామని టీటీఏ అధ్యక్షుడు వంశీ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆది వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేశారు. అనంతరం తమ సంస్థ ఆధ్వర్యంలో చేయబోయే సేవా డేస్ బ్రోచర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. తమ సంస్థ 35 రాష్ట్రాల్లో విస్తరించి ఉందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విదేశాల్లో ఉంటున్న వారికి సేవ చేసేందుకు తమది గుర్తింపు పొందిన సంస్థ అని అన్నా రు.డిసెంబర్ 11 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నెలలో 13 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ నుంచి తామంతా అమెరికా వెళ్లి ఎంతో కొంత సంపాదించి ఎంతో మంది దాతల సహకారం తో జన్మభూమి కోసం పని చేస్తున్నామని అన్నారు.కరోనా సమయం లో కూడా పెద్ద ఎత్తున రెమెడీసివర్ ఇంజెక్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు సైతం అందిస్తున్నామని తెలిపారు. 15 వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు అందించమని తెలిపారు. తమ అసోసియేషన్ ద్వారా సహాయం అవసరమైన వారందరికీ సేవలు అందిస్తామని అన్నారు. 11వ తేదీన హైదరాబాద్‌లోని మాసబ్ట్యాంక్ లో రెడ్ క్రాస్‌గౌట్ స్కూల్ లో (స్పాన్సర్‌షిప్‌బి నరసింహ పేరుక,స్రవంతి రామకృష్ణ అవలూర్)లినిర్వహించే మెడికల్ క్యాంపుతో తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ సేవాడేస్ కార్యక్రమాన్ని అంకురార్పణ చేయనుంది.ప్రతిరోజూ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించనున్నట్లు, తెలంగాణ అంతటా నిర్వహి ంచనున్నట్లు తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ ప్రసిడెంట్ వంశిరెడ్డి కంచరకుంట ప్రసిడెంట్ ఎలెక్టా నవీన్‌రెడ్డి మలిపెద్ది,సేవాడేస్ కార్యక్రమానికి కోఆర్డినేటర్ సురేష్,వెంకన్న రెడ్డిలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కో ఆర్డినేటర్ వెంకన్నగారి సురేష్ రెడ్డి, దుర్గా ప్రసాద్, ప్రసాద్ కునారాపు, నర్సింహ పెరుక, హెల్త్ అండ్ వెల్నెస్ అడ్వైజర్ దూధిపాల జ్యోతి రెడ్డి, నవీన్ రెడ్డి, కవితారెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లి ప్లేగ్రౌండ్‌లో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడల్లో ఫైనల్‌కు చేరుకున్న జట్టును ఆదివారం బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అభి నందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం నుంచి గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాల జోనల్ లెవల్ క్రీడా పోటీలు జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. ఇందులో భాగంగా రెండోరోజు ఫైనల్‌కు చేరిన కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, చెస్ , క్యారం బోర్డు , టెన్నికాయిట్ జట్లను కలిసి ప్రతాప్ అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయినపల్లి ప్లే గ్రౌండ్‌లో జరగటం హర్షనీయమని అన్నారు. కార్య క్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్, బానోతు లాలూనాయక్, గిరిజన శాఖక్రిడాస్పోర్ట్స్ అధికారిని జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్ వేడుకలు



● ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్ వేడుకలను ఆదివారం గ్రాండ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో ఎస్‌పీఆర్‌హిల్స్‌లోని క్రికెట్ మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు రాజ్ ప్రకాష్‌పాల్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 7000 మంది ప్రజలతో గ్రాండ్ క్రిస్మస్ సెలెబ్రేషన్స్ చేసుకోవడం చాల ఆనందంగా ఉందని, దేశంలో ఇతర రాష్ట్రాలలో ఎవరు చేయని విధంగా ఈ రోజు ఇంత పెద్ద ఎత్తులో సెమీ క్రిస్మస్ వేడుకలు జరగ డం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజకుమార్ పటేల్, దేదీప్య రావు, విద్యా సాగర్ పాల్, డాక్టర్ యేసురాజు, జోసెఫ్ నాగేశ్వర్‌రావు, ఎస్ విజయ్ కుమార్, ఎం.రాకేష్ క్రిస్టోఫర్, యువత కమిటీ పాల్గొన్నారు.

పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న శ్రీనివాస్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ అమీర్‌పేట

కార్తీక మాసఉత్సవాలలో భాగంగా ఆదివారం ఎస్ ఆర్ నగర్‌లో శ్రీవినాయక స్వామి ఆలయంలో శ్రీపార్వతి, పరమేశ్వరుల కల్యాణం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహెూ త్సవానికి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరయ్యారు. ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం నిర్వహకులు శాలువ, పూలమాలలతో సత్కరించి తీర్థప్రసా దాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాసరావు, సంధ్యారాణి, శివ,కళ్యాణ్, శ్రీనివాస్ యాద వ్, వినోద్ కుమార్, విటల్ నారాయణ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడ్లు హన్మంతరావు, జనరల్ సెక్రె టరీ సంతోష్, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కర్ణా కర్ రెడ్డి, గులాబ్ సింగ్, ఉత్తమ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మారుతి సుజుకి కారు షోరూంలో సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం


- ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గంలో మారుతి సుజుకి షోరూం సర్వీసింగ్ సెంటర్‌ను మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, హెడ్ సర్వీస్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, జీఎం నవీన్, సర్వీస్ మేనేజర్ రమేష్‌లతో కలిసి సర్వీసింగ్ సెంటర్‌ను మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చుట్టూ గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేందుకు మారుతి సుజుకి షోరూం ప్రారంభించామని అన్నారు. ఆర్కే సాహు మోటర్ నుంచి అవుట్ లైట్ ప్రారంభించామని మారుతి సుజుకి షోరూంలో నేక్సా, హేరిన కారులు అమ్మకాలు, దానితోపాటు అన్ని రకాల మారుతి కార్లకు సర్వీసింగ్ చేస్తామన్నారు. ఇంటింటికీ వెళ్లి సర్వీసింగ్ చేస్తామని అన్నారు. 15 మంది సిబ్బందితో సర్వీసింగ్ కేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. దీన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. దస్తప్ప, మారుతి సుజుకి షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన కొమ్మిడి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-మొయినాబాద్

నూతన శాసనసభ స్పీకర్ డాక్టర్ గడ్డం ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా చేవెళ్ల కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు కొమ్మిడి వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..!



- 15 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభం
- ఉచిత ప్రయాణంతో బస్సుల్లో మహిళల సందడి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం రూపాయలు10 లక్ష లకు పెంపు పథకంతో పాటు మహిళలకు ఉచిత ప్రయా ణం మహాలక్ష్మి పథకాన్ని హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజక వర్గాలలో స్థానిక శాసనసభ్యులు వివిధ ప్రదేశాల్లో ఆదివారం జెండా ఊపి ప్రారం భిం చారు. కాంగ్రెస ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ప్రభుత్వం ఏర్పాటు కాగానే రెండు గ్యారంటీలను శనివారం నుంచి అమలుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

- నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవతెలంగాణ-మొయినాబాద్

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మొయినాబాద్ మండలంలో గతంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పార్టీ కార్యకర్త జయకర్ కుటుంబాన్ని ఆదివారం ఆయన పరామర్శించారు. కుటుంబీకులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా నిచ్చారు. కార్యకర్తల కోసం బీఆ ర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మృతుడి కుటుంబానికి అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, జడ్పీటీసీ కాలే శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాహుఫ్, అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మహబూబ్, యూత్ ప్రెసిడెంట్ పరమేష్, సూరి యాదవ్ షాబాద్ ప్రవీణ్, పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం ప్రారంభంలో రసాభస





- ఎమ్మెల్యే కాలే యాదయ్య, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వివాదం
- పోలీసుల జోక్యంతో సర్దుమణిగిన వివాదం

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్లలో మహాలక్ష్మి పథకం ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, అధికార పార్టీ నాయకుల మధ్య వాగ్వాదం జరి గింది. మాజీ ముఖ్యమంత్రి ప్రవే శపెట్టిన పథకాలపై మాట్లాడు తుండగా.. అధికార పార్టీ నాయకులు ప్రస్తుత పథకాలపై మాట్లాడని చెప్పడంతో గొడవ రాజుకుంది. కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి భీం భరత్ వర్గీయులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే యాదయ్య వర్గీయుల మధ్య మాటల యు ద్ధం నడిచింది. భీం భరత్‌కు ఏం అధికారం ఉంద ని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారని బీఆర్ఎస్ నేతలు నిలదీశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు స్టేజ్ దిగారు. పోలీసులు కలగజేసుకొని గొడవను ఆపారు.

ఆర్టీసీ బస్‌లో మహిళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమంకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం అధికారులపై రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్య నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్‌కు మెసేజ్ చేశామని అధికారులు సమాధానం ఇవ్వగా.. స్మార్ట్ ఫోన్ లేని వాళ్ళు, చదువు రాని వారు ఏం చేయాలి, ఒక్క ఫోన్ చేయవచ్చు గదా ఆయన మండిపడ్డారు. జరిగిన దానికి చింతిస్తున్నామని మరో మారు ఇలాంటి సంఘటన పునరావృత్తం కాకుండా చూస్తామని వెల్లడించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షలు పథకాన్ని ప్రారంభిం చారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడారు.. మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలు బాగున్నాయని అన్నా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం ప్రవేశపెట్ట డం సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వం వేరైనప్పటికీ ప్రవేశపెట్టిన కార్యక్రమాలు మంచి అయితే మెచ్చుకుంటామన్నారు.ఎప్పటికీ కొనసాగాలని ఆకాంక్షించారు చేవెళ్ల ఆర్డీఓ సాయిరాం, తహసీల్దార్ బి.కృష్ణయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీం భరత్, చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మి ట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమ య్య, నరహరిరెడ్డి, కొత్త కాపు శ్రీలతప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యశంకర్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జునరెడ్డి, పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

- దివ్య శ్రీ శక్తి అపార్ట్‌మెంట్ ఓనర్స్ కో-ఆపరేటివ్ మెయింటెనెన్స్ సొసైటీ సభ్యుల ఆందోళన



నవతెలంగాణ-మియాపూర్

ఓ బడా బిల్డర్ ఒప్పందాల ప్రకారం అపార్ట్‌మెంట్ నిర్మించకుండా తమ అధీనంలో ఉన్న స్థలాన్ని సైతం ఆక్రమించి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ దివ్య శ్రీ శక్తి అపార్ట్‌మెంట్ ఓనర్స్ కోఆపరేటివ్ మెయింటెనెన్స్ సొసైటీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. సొసైటీ సభ్యు ల కథనం ప్రకారం.. మియాపూర్ మయూరీనగర్‌లోని దివ్య శ్రీ శక్తి అపార్ట్ మెంట్స్‌ను 2010 నిర్మించారు. సదరు బిల్డర్, ఎన్.వీ రత్తయ్య అండ్ కం ప్రీ–సేల్ దశలో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ఏర్పాటు చేసి అందులో హాల్స్, ఓ ఎన్–ఎయిర్ థియేటర్లు, స్విమ్మింగ్ పూల్స్, బ్యాడ్మింటన్ కోర్టులు, క్లబ్ హౌస్ అనేక ఇతర సౌకర్యాలతో నిర్మించి ఇస్తామని హామీఇచ్చాడు. పదేండ్లు గడుస్తున్నాక్లబ్‌హౌస్ నిర్మించకపోగా చట్టవిరుద్ధంగా కొంత కమర్షియల్ స్థలాన్ని సైతం ఆక్రమించారని సొసైటీ సభ్యులు ఆరో పించా రు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఒప్పం దాలను తుంగలో తొక్కిన సదరు బిల్డర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దివ్య శ్రీ శక్తి అపార్ట్‌మెంట్ ఓనర్స్ కోఆపరేటివ్ మెయింటెనెన్స్ సొసైటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సుధీర్ అడుసుమిల్లి, సభ్యులు పాల్గొన్నారు.

గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి నాయకులు



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని పట్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ సురేష్‌కుమార్, రమేష్‌లు ఆదివారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయన్న, జహీరాబాద్ డాక్టర్ సీతారామరాజు, నాయకులు రాములుయాదవ్, వెంకటేశంలు ఆదివారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను శాలువా పూలమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

మహారాజశ్రీ గౌరవనీయ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, ఖమ్మం.
ఇ.ఎ. నెం. 6/2023 ఇన్
ఇ.పి. నెం. 29/2014

బిట్వీన్ :
పర్వతనేని నాగేశ్వరరావు ...డి.హెచ్ఆర్ /వాది
మరియు
యాస రామభద్రయ్య ....జె.డిఆర్/ప్రతివాది

టు,
యాస గోవిందరావు, తండ్రి : యాస రామభద్రయ్య, నివాసం : ఇ.నెం. 8-3-222/1/5, ప్లాట్ నెం. 201, మదురానగర్, యుసుఫ్‌గూడ, హైద్రాబాద్.

నోటీస్

పైన తెలిపిన ఇ.పి. నెం. 29/2014లో మీరు ప్రతివాది అయి ఉన్నారు. సదరు ఇ.పి.లో మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులను పంపినప్పటికీ మీకు నోటీసులు ముట్టనందున ఈ ప్రకటన ద్వారా యాస గోవిందరావు గారికి తెలియచేయునది ఏమనగా పైన తెలిపిన ఇ.పి నెం. 29/2014 కేసు గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు ఖమ్మం నందు ది. 15-12-2023న వాయిదా ఉన్నది. కావున ఆ రోజు ఉ.గం. 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు లేదా అభ్యంతరాలు తెలియచేయగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో//
ఖమ్మం
ది.10-12-2023
కొల్లి సత్యనారాయణ
వాదితరపు న్యాయవాది
ఖమ్మం.
సెల్ : 9399322422

"IN THE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII th M.M.HAYATHNAGAR.R.R.DIST. AT HAYATHNAGAR.
O.S. NO. 905 OF 2023

Between:
1. Mula Balamma w/o Late.Mula Samaiah @ Swamy age: 75 Years. occ: House wife,
2. Mula.Jangaiah, s/o Late.Mula Samaiah @ Swamy age: 45 Years. occ: Labour,
3. A.Rani@MUla Rani, d/o Late.Mula Samaiah @ Swamy, age: 53 Years. occ: House wife,
4. R.Manga@MUla.Manga, d/o Late.Mula Samaiah @ Swamy, age: 35 Years. occ: House wife,
5. N.Laxmi@Mula.Laxmi, D/o Late.Mula Samaiah @ Swamy, age: 32 Years. occ: House wife,
6. Mula.Lavanya w/o Late.Mula Krishna, age: 40Yrs.occ:Housewife.
7. Mula.Shiva S/o Late.Mula Krishna, age: 23 Yrs.occ: Student.
8. Mula.Bharath S/o Late.Mula Krishna, age: 20 Yrs.occ: Student.
9. Mula.Mahesh, S/o Late. Mula Balaiah, age: 45 Yrs. occ: Business.
10. Mula.Saleesh, S/o Late. Mula Balaiah, age: 42 Yrs. occ: Business.
11. Mula.Ramesh, S/o Late. Mula Balaiah, age: 40 Yrs. occ: Driver.
12. Mula.Venkatesh, S/o Late. Mula Balaiah, age: 38 Yrs. occ: Business.
13. Mula.Srinivas, S/o Late. Mula Balaiah, age: 36 Yrs. occ:Business.all R/o. Taramathipet Village, Abdullapurmet Mandal .R.R.Dist. ...Plaintiffs.

and

1. Tahsildar, Abdullapurmet Mandal. off at Abdullapurmet Village, R. R. Dist.
2. All Concern.
3. S.Theju Kumar s/o Late Shankaru. Gangeiah, age: 62 years. occ: Business.
4.S.Vijay Kumar s/o Late Shankaru.Gangelah, age: 58 years. occ: Business.
5. S.Srikanth s/o Late Shankaru.Gangeiah, age: 56 years. occ: Business.
6.S.Jaya Prakashs/oLate Shankaru.Gangelah, age: 54 years. occ: Service.
7.Cheguri.Ilaiah s/o Late. Cheguri. Jangaiah. age: 50 Years. occ, Business.
8.Cheguri.Narsimha s/o Late. Cheguri. Beeraiah. age: 75 Years. occ; Business.
9.Cheguri.Ramulu. s/o Late. Cheguri. Beeraiah. age: 70 Years. occ, Business.
10.Cheguri.Venkatesh s/o Late. Cheguri. Yadaiah. age: 48 Years. occ; Business.
11.Cheguri.Srisailam s/o Late. Cheguri. Yadaiah. age: 45 Years. occ; Business. All R/o Taramathipet Village, Abdullapurmet Mandal.R.R.Dist. ...Defendants

To, All Concern (Defendant.No.2)
Sir, Please take notice that the above plaintiffS filed the suit against defendants for status declaration LRs/grand children's of Protected Tenent. Late. Mula Kistaiah s/o Late Mula.Sayanna in respect of Lands in Sy.No. 224 to 228 to an extent of Acr. 68-37 gts of Taramathipet Village, Abdullapurmet Mandal.R.R.Dist. and this Hon'ble court ordered for paper publication against def.NO.2 all Concern and posted the matter on 29-12-2023, and any body having objection have to appear in the above court either in person or through advocate otherwise the matter will be decided in favour of the plaintiffs against you, hence this notice (By order of the court).
At: Hayathnagar
R. PRABHAKAR, Advocate
Counsel for plaintiffs"
Date: 9-12-2023

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE, CUM II ADDL. METROPOLITAN MAGISTRATE, AT: MALKAJGIRI
O.S. No. 905 OF 2023

Between:
Myadara Krishna Sai and Others ..Plaintiffs
AND
1. THE TAHSILDAR, Alwal Mandal Medchal-Malkajgiri District.
2. ALL CONCERNED ...Defendants

To,
ALL Concerned (D2)
Please take notice that the Plaintiffs herein has filed the above Suit for declaration of Plaintiff's as legal heirs of the deceased Late Myadara Komaraiah in respect of the Suit Schedule Property. The above Said case is posted to 20-12-2023 at 10.30 a.m. In the above Court, If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(By order of the Hon'ble Court)
Sd/- M/s. V. SRIKANTH, K. ROHIT, Advocates,
H.No.2-10-6/61, Rukmini Enclave, Bollarum, Alwal Mandal, Medchal-Malkajgiri District.
Cell: 98490 39638

IN THE COURT OF THE PRL DISTRICT JUDGE AT : SANGAREDDY
MV.O.P. No. 225 of 2022

Between:
Naikoti Lachamma (@ Laxmi and others .....Claimants.
And
K. Pentaiah and others. .... Respondents

NOTICE

To,
K. Pentaiah, S/o K. Narsimulu, Age : Major, Occ; Rider of Scooty Twowheeler Vehicle bearing No.TS08GW6387 R/o H. No. 1-63/1, Gagillapur (v),Dundigal (M), Medchal District
Take notice that the above Claimants have filed claim for compensation on thedeath of N. Durgaiah in the Motor vehicle accident against you and otherbefore the Hon'ble PRL DISTRICT JUDGE AT SANGAREDDY. The saidcase is posted 05-01-2024 for your appearance before the said court at about 10.30 a.m
Hence I hereby call upon you to appear before the above said court on theabove said date and time either in person or through and advocate thoroughlyinstructed by you, otherwise the matter will be heard and determine asexparte in absence of you.
(BY ORDER OF THE COURT)
CH. PRAKASH, Advocates,
9397307080
Sangareddy

IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE AT: SECUNDERABAD
A.S. No. 8 OF 2021

Between:
Amir Abbas Ali Khan died per Lrs., & Others ...Appellants
And
Ippagunti Ramadevi and Others ...Respondents

To
1. Sri D.Krishna Murthy S/o D.Subramanyam, Aged:72 years, Occ:Advocate, R/o.Flat No.'B'. 101, Anuradha Apartments, Adikmet, Hyderabad.
2. Smt. S.Janaki W/o Sri D. Krishna Murthy, Aged:67 years, Occ:House Wife, R/o.Flat No.'B'. 101, Anuradha Apartments, Adikmet, Hyderabad
This is to bring to your kind notice that the appellant filed the present appeal against you and the said proceedings stands posted to 21/12/2023. You are hereby called upon to appear before the court of Hon'ble XXVII Addl. Chief Judge, Secunderabad, on 21/12/2023 at 10.30A.M failing which the court shall proceed with the next step in the matter.
// Issued under the Orders of the Court //
A.SRINIVAS REDDY
ADVOCATE
H.No.6-1-136, F.No.102,'B'-BLOCK SUNRISE ENCLAVE, BALARAM COLONY, PADAMRAO NAGAR, SECUNDERABAD-500025, PH:9247140685

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE: C.C.C, AT: SECUNDERABAD
O.P. No. 271 Of 2023

Between:
Smt. Arakala Padma @ A. Padma & Others ... Petitioners
AND
Mr. Akula Manoj Kumar & others ... Respondents

To,
1. Mr. Akula Manoj Kumar S/o AkulaYadagiri Aged about: 24 Years, Occ: Business (Owner cum Driver of the Crime Vehicle,) R/o. H. No. 1-37/1241, Anna Nagar, BalamRai, Secunderabad Hyderabad-500003.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 1) for compensation of Rs.41,00,000/- and the same is posted for your appearance on 08.08.2023.
You are advised to appear on 13.12.2023 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.
(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off : #: 1-10-98/20, 2 nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic,Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9849531963

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL CHIEF JUDGE,CITY CIVIL COURT, AT:: HYDERABAD.
C.M.A. No. 107 of 2021

Between:-
KOTHAPALLY SHANTHAIAH VIDHYA SAGAR & Another .....Appellants
AND
SMT.AKUNOORI RAJA RAO ELIZABETH RANI .....Respondent

To
SMT.AKUNOORI RAJA RAO ELIZABETH RANI D/o.Late Sri. Kothapally A Shanthaiah,W/o. Late Sri. Akunoori K.Raja Rao, Aged 53 years, Occ: Housewife, R/o. Partition in SRT -29,New H.No.1-7-1046/29/D (Old H.No.1-7-1046/29) SRT Colony, Musheerabad, Hyderabad – 20. .....Respondent
It is hereby informed / called that my client's Kothapally Shanthaiah Vidhya Sagar & Kothapally Shanthaiah Shanthi Kumar filed a C.M.A. No.107 of 2021 against the order and decree passed in I.A. No.498 of 2018 in O.S. No.991 of 2018, dated. 29-04-2019, on the file of the Hon'ble X Junior Civil Judge, City Civil Court, Hyderabad. The Hon'ble Court has sent you notice and it was returned as unclaimed and thus the Hon'ble Court ordered for paper publication in the above Appeal as your presence is must on 19-12-2023 at 10:30 A.M., failing which matter will be decided as per law in your absence.
(By order of the court)
B. SHANKER
ADVOCATE
6-3-563/34/1, Zoin Villa, Erramanzil Road, Somajiguda, Hyd.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE -CUM XIV ADDI TIONAL METRO POLITAN MAGISTRATE: HAYATH NAGAR COURT AT: RANGA REDDY
O.S. NO. 902 OF 2023

Between:
Smt. . Sumera Meher & Others ...Petitioners/ Plaintiffs
And
The Tahsildar Abdullahpurmet & All Concern ...Respondents/Defendants
All concerned (Defendant No.2)

NOTICE

a) Please take notice that the Plaintiffs herein have filed the above suit to declare the Plaintiffs as legal heirs and owner of property of Late Syed Yakoob is resident of Malakpet, Hyderabad.
The above suit is posted to 28.12.2023. Any person/persons having any objection or claim for declaring the Plaintiffs as legal heirs of late Late Syed Yaokoob may approach the Hon'ble Court in person or through Advocate, on the said date at 10.30 AM, failing which the suit will be decided treating as no objection to an| person/ persons.
(BY ORDER OF THE COURT)
Syed Noor Mohd
ADVOCATES
OFFICE .D.No 22-1-1053, Kali Khaber, Want M.G Bus Station, Hyd - 500 002. Resi: H.No, 16-3-935, Near Raj Durbar Hotel Chanchalguda. Hyd-500 024

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT AT : MAHESHWARAM
IA.NO. OF 2023
IN
O.S.NO.52 OF 2023

Between:
Jaitharam Jaganmohan Reddy and another ....Petitioners/ Plaintiffs
AND
M.S.Satyanarayana And Others ....Respondents/Defendant

To
R.2. Smt. Mulle Mehja Devi W/o. Padmarao, Age : 60 Years, Occ : House Wife,
R-3. K. Shamrao S/o. Shankaraiah, Age : 64 Years, Occ: Business, Both Are R/o. H.No. 18/7/466/A, Near Railway Station, Uppuguda, Hyderabad.
Please take the notice that the above named Plaintiffs have filed a suit for declaration against you and others in respect of suit schedule property and the same is posted to 10-01-2024 at 10.30 am for your appearance before the above said court hence you are hereby directed to be present before the above mentioned court at 10.30 am on the above said date either personally or through your counsel duly authorized, failing which the matter will be decided in your counsel duly authorized, failing which the matter will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
S.SRINIVAS
Advocate
H.No. 23-72/2/1, Madhura Nagar, Shamshabad, Rangareddy District
Cell : 9848333864

IN THE COURT OF THE XX JUNIOR CIVIL JUDGE :: CITY CIVIL COURTS :: AT :: HYDERABAD.
O.S. No. 4852 OF 2022

Between:
Ajay Kumar S. Shah ...Plaintiff
AND
V. Sudershan ...Defendant

To,
V. Sudershan, Son of Danaiah, Aged: Major, occupation: Business, Carrying business from shop/mulgi No. 6,I floor, covered by Municipal No. 4-4-230/B/7/F,Inderbagh, Sultan Bazar, Hyderabad.
Also at:-House No. 2-122, Sai Nagar Colony,Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad.
Sir,
Take notice that the Plaintiff herein has filed the above referred suit for suit for eviction, recovery of arrears of rent and mesne profits. In the said suit you are arrayed as party Defendant, wherein you are required to enter appearance personally or through duly instructed counsel on 13-12-2023 at 10:30 A.M. in the court. On your failure to appear on the said date you will be set exparte and the matter will be decided in your absence.
(By order of the Court)
Sri.Sancheti Deepak
Aanand Chandarana
Aditya Lalwani
Pratik Bang
Advocates
M/s. S. Balchand Deepak &Co.
Advocates & Solicitors
3-5-1/5, Ramkote,
Hyderabad. 500001.
Counsel for Plaintiffs

IN THE COURT OF THE HON'BLE IST ADDL JUNIOR CIVIL JUDGE CUM XII ADDL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJIGIRI DIST, AT : KUKATPALLY
O.S.No.58 of 2023

Between:
THE KARUR VYSYA BANK LIMITED, KUKATPALLY BRANCH, HYDERABAD ....Plaintiff.
And
M/S CORPORATE WHEELZ AND OTHERS ....Defendant

To,
(1) M/s Corporate Wheelz ,Prop.Thota Nageswara Rao S/o. Late T.Koteshwara Rao , Aged about: 29 yrs, Office At HNo: 2-23-B/194,Phase-3.HMTHills, Bhagyanagar Society,Kukatpally,Hyd
(2) Thota Nageswara Rao S/o. Late T.Koteshwara Rao , Aged about: 29 yrs, flat no:301,Plot No: 1424-25,Verva Apaertments,Apuroopa Township,Pragathi Nagar, Kukatpally, Hyderabad.
(3) T.V.S,S.H.Prasad S/o Late T.Koteshweara Rao , Aged about: 38yrs, Plot No: 235,Ground Floor,Bhagyanagar Phase- 3, Kukatpally,Hyderabad-500085.
Whereas, the above Plaintiff has filed the above suit against you and others for Recovery of Amount of Rs. 4,68.775.22 paisa and other reliefs and the matter is posted for your appearance on 05-01-2024 at 10-30 am, either in person or through an Advocate, failing which the suit will be heard and determined ex-parte.
(BY ORDER OF THE COURT)
C.RAMA KUMARI ,
ADVOCATE, HYDERABAD.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT AT : MAHESHWARAM
O.S.NO.52 OF 2023

Between:
Jaitharam Jaganmohan Reddy and another ....Petitioners/ Plaintiffs
AND
M.S. Satyanarayana And Others ....Respondents/Defendant

To
R.2. Smt. Mullemehja Devi W/o. Padmarao, Age : 60 Years, Occ : House Wife,
R-3. K. Shamrao S/o. Shankaraiah, Age : 64 Years, Occ: Business, Both Are R/o. H.No. 18/7/466/A, Near Railway Station, Uppuguda, Hyderabad.
Please take the notice that the above named Plaintiffs has filed a **Suit for Declaration against you and others in respect of Suit Schedule Property 'A' I.E. Sy.No. 158/(ఆ)/2, Ac:3-20 Gts, Suit Schedule Property 'B' I.E. Sy.No. 158/(ఆ)/1,Ac: 1-20, Situtated At Ghattupally Village, Mahesh waram Mandal, Rangareddy District** and the above case is posted to 10-1-2024 at 10.30 am for your appearance before the above said court hence you are hereby directed to be present before the above mentioned court at 10.30 am on the above said date either personally or through your counsel duly authorized, failing which the matter will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
S.SRINIVAS
Advocate
H.No. 23-72/2/1,
Madhura Nagar, Shamshabad,
Rangareddy District
Cell : 9848333864

IN THE COURT OF THE HON'BLE I ADDL. DIST RICT AND SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S. No. 921 of 2022

Between:
Sri Chinthi Reddy Devendar Reddy ... Plaintiff
AND
Smt. M. Savitri Devi @ Madduru Savitri & 7 others ... Defendants

To,
1. Sri Kilaru Dileep S/o Sri K. Madhava Rao,Aged about 51 years, Occupation: Business,R/o D. No.12-13-245, Street No.15, Tarnaka,Secunderabad.
2. Sri Anne Sreenath S/o Sri Nagendra babu,Aged about 55 years, Occupation: Business, R/o D. No.12-13-245, Street No.15, Tarnaka,Secunderabad.
3. Greater Hyderabad Municipal Corporation,Office at Lower Tank Bund, Hyderabad, Rep. by its Commissioner.
4. Greater Hyderabad Municipal Corporation,Office at Lower Tank Bund, Hyderabad,
Rep. by its Chief City Planner.
Please take notice that the Plaintiff herein filed above Suit for Declaration and Possession to declare him as owner and possessor of the open Plots bearing Nos. 2 &3,admeasuring 765.72 Sq. Yards or 640.14 Sq. Mtrs., in Sy. Nos. 159 & 258, situated at Karthikeya Nagar, Nacharam Village, Uppal Mandal, R.R. District (now Medchal-Malkajgiri District) Telangana, to declare that the decree dated 11-12-2009 passed in O.S. No.202/2005 on the file of Principal Senior Civil Judge, Ranga Reddy District is null and void and not binding on the Plaintiff and to declare the building permission dated 06-01-2018 in Permit No.C1/16015/2018 obtained by the 1 st Defendant in favour of the 4 th Defendant may be declared as null and void and the said Suit is stand posted on 15-15-2023 for your appearance. Hence, you are hereby directed to appear before the above Hon`ble Court on 15-12-2023 at 10:30 a.m. either in person or through an Advocate, otherwise the matter will be decided on the merits.
//By order of the Court//
B.HARI KRISHNA
Advocate,
H. No.2-4-69/1/B,Gandhinagar, Uppal, Hyderabad-500039.
Phone-9160803007.

IN THE COURT OF THE HON'BLE XTH JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD .
O.S. NO. 5459 OF 2023

Between:
1) C.Murali Krishna S/o Late Krishna Mohan Rao ,Age: 64yrs,Occ:Retired Employee, R/o 1-4-879/72,,Flat No:102,2nd Floor, Udaya Island B-Block, SBI Officers Colony,Bakaram, Hyd.
2) Smt. B.Subrahmanya Padmaja D/o Late Krishna Mohan Rao W/o B.KrishnaSundara SivaRao,Age: 62 yrs, Occ: House wife, R/o ,Flat No:103,E-Block, Aparna Serene, Kondapur ,Hyderabad
3) Smt.Ananda Rao Venkata Satya Kalyani D/o Late Krishna Mohan Rao ,W/o Late Ananda Rao Satyanaryana, Age: 60yrs,Occ: Housewife, R/o Hno:1-3-183/40/51/1/A,SBI Colony ,Gandhinagar, Hyderabad--500080
4) Smt. B,Venkata Savithri D/o Late Krishna Mohan Rao, W/o Srinivas Rao, Age: 57yrs,Occ:Housewife, R/o Hno: 3-2- 362,Avulamanda, R.P.Road,Secunderabad,Hyd.
5) C.Satya Srinivas S/o Late Krishna Mohan Rao ,Age: 55 yrs, Occ: Employee, R/o 1-4-879/72,, Flat No:202,1stfloor,Udaya Island B -Block, SBI Officers Colony, Bakaram, Hyderabad ....PLAINTIFFS
Andy
1) MRO,Musheerabad Mandal,Hyderabad-500080.
2) All concerned --- Defendants

To, All Concerned
Please take notice that the above suit filed by the plaintiffs against all concern and MRO Musheerabad Mandal, Hyderabad to declare the status of the plaintiffs as legal heirs of deceased Late Krishna Mohan Rao and Late. Durgamba before the above said court, as per the court order the plaintiffs issued the notice to all concern through publication in Nava Telangana local daily news paper to concern person/ persons for your appearance on 08-01-2024 at 10-30 A.M. before the above said court. Please make it convenient and attend on said date either in person or through an advocate; otherwise, the matter will be decided in your absence as per law.
(BY ORDER OF THE HON'BLE COURT)
C.RAMA KUMARI,
ADVOCATE, HYDERABAD



ఇటీవలే నూతనంగా మంత్రిగా నియమితులైన దామోదర్ రాజనర్సింహన్ని కాంగ్రెస్ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్‌మర్యాద పూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.
- నవతెలంగాణ-ఓయూ

కేసీఆర్ కోలుకోవాలని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-అంబర్‌పేట

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆయన సతీ మణి కాలేరు పద్మతో కలిసి మాజీ సీఎం కేసీఆర్ కోలుకోవాలని అంబర్‌పేట మహంకాళి టెంపుల్‌లోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోర శ్రీరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జన్మ దినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు నా జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దామోదర రాజనర్సింహను కలిసిన సుజాత రాథోడ్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రిజిస్టర్ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుజాత రాథోడ్ ఆదివారం ఆయన నివా సంలో కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, హరిత, కవిత, విద్యాసాగర్, రవి, పాండు పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలు ప్రారంభం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీల అమలులో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. దీనిలో భాగంగా రాజీవ్‌ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాన్ని ఆదివారం గన్‌ఫౌండ్రి డివిజన్ లోని ఆలియా ప్రభుత్వ పాఠశాలలో గోషామహల్ నియోజకవర్గంలో ప్రారంభిం చా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్, కార్పొరేటర్ శశికళ కృష్ణ, నాంపల్లి తహసిల్దార్ ప్రేమ్ కుమార్, పానీపూర క్లస్టర్ మల్లేశ్వరి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రామ్ చందర్, డాక్టర్ రఫత్ తన్వీర్, డాక్టర్ అరవింద్, ఈనెల ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలి

- ఎన్ హెచ్‌ఎం ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వం లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎన్‌హెచ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని తెలంగాణ ఎన్‌హెచ్‌ఎం ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వం లక్ష్మారెడ్డి అన్నారు. ఆది వారం కోఠిలోని కార్యాల యంలో మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎంలో ల్యాబ్ టెక్నీషియన్లుగా దాదాపు 25 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, గత ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుందని నమ్మ కంతో ఎదురు చూశామని, ఆ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయినా మా సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖర్చులకు తగ్గట్టు జీతాలు ఇవ్వాలని, ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

కోఠిలో మహాలక్ష్మి పథకం ప్రారంభం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్ ప్రయాణం మహాలక్ష్మి పథకాన్ని ఆదివారం కోఠిలో గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజాసింగ్, జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గన్ ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్, నాంపల్లి మండల తాహసిల్దార్ ప్రేమ్ కుమార్, శైలేందర్ యాదవ్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ - ముషీరాబాద్

స్కై ఫౌండేష న్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అనాథలకు 242 అన్నదాన కార్య క్రమం నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఫౌండే షన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అనా థలకు నిరాశ్రయులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలన్నారు. నిరాశ్రయు లకు ఆశ్రయం కల్పించి కుటీర పరిశ్రమల్లో శిక్షణ అందించి స్వయం ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిక,అఖిల్, హరీష్ కుమార్, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సమాజ నిర్మాతలు బాలలే

- పద్మభూషణ్ డాక్టర్ కే ఐ వరప్రసాద్‌రెడ్డి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఉత్తమ సమాజ నిర్మాణానికి బాలల్లో భాషాభిమానం, నైతిక విలువల పట్ల అనురక్తి అత్యంత ప్రధానమని, అందుకు మనం శ్రద్ధాసక్తులతో కృషి సాగించాలని శాంతా వసంతా ట్రస్టు అధ్యక్షులు పద్మభూషణ్ డాక్టర్ కే.ఐ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వరప్రసాద్ రెడ్డి మాతృమూర్తి శాంతమ్మ స్మృత్యర్థం వెలువరించిన పిల్లల పాటల పరిమళం, విజ్ఞానం వికాసం గ్రంథాల ఆవిష్కరణ ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలలలో రచనాపరమైన ప్రావీణ్యం కల్పించేందుకు తెలంగాణ సారస్వత పరిషత్తు చేస్తున్న కృషిని అభినందిస్తున్నానని, ముందు ముందు తమ సంస్థ తరపున సౌజన్యాన్ని అంది స్తామని తెలిపారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ బాలలు, యువతలో ఉత్తమ అభిరుచిని కల్పించేందుకు పరిషత్తు కొంతకాలంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. బాల సాహిత్య సమ్మేళనం, యువ రచయిత్రుల సమ్మేళనం, బాలల కోసం ప్రత్యేక గ్రంథాల ప్రచురణ కార్యక్రమాలు కొన సాగుతున్నాయని అన్నారు. బాల సాహిత్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ పిల్లల పాటల పరిమళం గ్రంథానికి, విజ్ఞానం వికాసం గ్రంథానికి ప్రముఖ రచయిత్రి శాంతి ప్రబోధ సంపాదకత్వం వహించారు.

ఈ సందర్భంగా వారిని పరిషత్తు తరపున సత్కరించారు. ఈ పుస్తకా లకు వ్యాసాలు అందించిన రచయితలను, చిత్రకా రులను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేశారు. ప్రముఖ పత్రికా రచయిత చీకోలు సుందరయ్య 123 ఉత్తమ గ్రంథాలపై రాసిన వ్యాసాలతో కూడిన చదివి చూద్దాం పుస్తకాన్ని డాక్టర్ కే ఐ వరప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రముఖ బాల సాహితీవేత్త గరిపెల్లి అశోక్, పరిషత్ కోశాధికారి మంత్రి రామారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాహిని పలు కళా ప్రక్రియలకు వేదిక



నవతెలంగాణ-కల్చరల్

వాహిని సంస్థ పిల్లలకి యువతకు భిన్న కళా ప్రక్రియలలో శిక్షణ ఇస్తూ జాతి సంస్కృతిని పరిరక్షణలో భాగస్వామ్యులు ఇనారని వివిధ రంగ ప్రము ఖులు ప్రశంసించారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ద్వితీ య వార్షకోత్సవం నృత్య వాయిద్య సంగీత భరితం గా జరిగింది. బాలలు పాడిన శ్లోకాలు, పిల్లలు చేసిన శాస్త్రీయ నృత్యాలు యువత వీణా వాదనంతో ప్రేక్షకులు పరవశిరిచారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న విద్యా వేత్త డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జాతి మనుగడకు సంస్కృతి ఆధారమని కళలే సంస్కృతి కి చిరునామా అన్నారు.

తల్లి తండ్రులు పిల్లల ప్రథమ గురువులనీ వారికి సంస్కృతి ని నేర్పితే సమాజం లో పలు రుగ్మతలు నివారించవచ్చని అయన అన్నారు వాహిని నిర్వహణలో లక్ష్మీ ప్రియ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. జర్నలిస్ట్ స్వప్న మాట్లాడుతూ కళలు ఆత్మ విశ్వాసం మానసిక స్థైర్యం ఇస్తాయని అన్నారు.నిద్ర ఆహారంతో పాటు కళల అభ్యాసం నిత్య జీవితంలో భాగం కావాలని అప్పుడు ఎలాంటి వత్తిడినైన తట్టుకొనే శక్తి వస్తుందని వివరించారు.వాహిని సంస్థ చిన్నారులకు సైతం కళలో శిక్షణ ఇవ్వటం అభినందనీయం అని ఇందుకు సహకరిస్తున్న గురువులను ప్రశంస లు అన్నారు. ప్రముఖ వాయులీన నిపుణులు అచుత కుమారి గాన సభ అధ్యక్షులు కళా జనార్ధన మూర్తి దీపారాధన చేసి కార్యక్రమాన్ని ఆరంభించగా సంస్థ స్థాపకురాలు శంకరమంచి లక్ష్మీ ప్రియ స్వాగతం పలికారు.

ఉన్నవ లక్ష్మీనారాయణ సామాజిక చైతన్య రచయిత



నవతెలంగాణ-కల్చరల్

వందేళ్ల క్రితమే మాల పల్లి నవల రాసి సమాజంలోని రుగ్మతలు ను విమర్శ చేసిన ఉన్నవ లక్ష్మీ నారాయణ సామాజిక చైతన్య రచయిత అని పలువురు ప్రముఖులు కొనియడారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళావేదిక పై గాన సభ నిర్వహణలో శతాబ్ది పూర్వ మహనీయుల యాది లో భాగంగా ఉన్నవ లక్ష్మీ నారాయణ సంస్మరణ సమావేశం జరిగింది. అతిథిగా ప్రముఖ గీత రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ తెలుగు నవలా సాహిత్యంలో ఉన్నవ లక్ష్మీ నారాయణ కు ప్రత్యేక స్థానం వుందన్నారు అయన రచయిత గానే కాక గాంధీజీ పిలుపు నందుకొని దళిత దీన జన ఉద్ధరణకు కార్యాచరణ చేపట్టిన మహనీయులు అని వివరించారు. వేదిక పై కళా పోష కుడు జీ.వెంకట రెడ్డి, సూరి భగవంతం ట్రస్ట్ స్థాపకుడు ఎస్. బీ. రామ్,సమాజ సేవకుడు వైకుంఠం, పాల్గొనగా గానసభ అధ్యక్షుడు కళాజనార్ధనమూర్తి అధ్యక్షత వహించారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు

బండి శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆదివారం రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే మంత్రిని మళ్ళీ కలిసి ఇంజినీర్ల సమస్యలను వివరించి, వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్టు బండి శ్రీనివాస్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.నాగరాజు, కోశాధికారి సంతోష్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు వేదగిరి ప్రసాద్, ముఖ్య సలహాదారు కుడుముల బుచ్చయ్య, అసోసియేషన్ జిల్లా నాయకులు, సభ్యులు ఉన్నారు.

అనారోగ్య సమస్యలకు ఆక్యుపక్చర్ వైద్యం చక్కని పరిష్కారం


సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వినయ్ కుమార్



నవతెలంగాణ - ముషీరాబాద్

అనారోగ్య సమస్యలకు ఆక్యుపక్చర్ వైద్యం చక్కని పరిష్కారమని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వినయ్ కుమార్ తెలిపారు. ఆక్యుపచ్చర్ వైద్య నిపుణులు కపర్తి జనార్ధన్ బృందం ఆధ్వర్యంలో బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉచిత ఆక్యుపక్చర్ ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 80 మంది శిబిరం ద్వారా ఆరోగ్య సేవలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వినయ్ కుమార్, ప్రముఖ సంపాదకులు రామచంద్రమూర్తి, డాక్టర్ పి ఎస్ సాగర్, డాక్టర్ భాస్కర్ రెడ్డి, ఆనందచారి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ.నాడీ పరీక్ష ద్వారా రోగనిర్ధారణ చేసి అందుకు తగిన విధంగా నీడిల్ ద్వారా చికిత్స అందజేసి విధానం ఇది అని తెలిపారు. బీపీ షుగర్ థైరాయిడ్ మైగ్రేన్ మోకాళ్ళ నొప్పులతో పాటు టెన్షన్ ఆందోళన నిద్రలేమి తనం వంటి పలు అనారోగ్య సమస్యలకు ఆక్యు పిక్చర్ చక్కని పరిష్కారం అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆక్యు పక్చర్ సెంటర్ ఆరోగ్య సేవలు ప్రతిరోజు అందుబాటులో ఉంటాయని అతి తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు ఆక్యుపచ్చర్ వైద్యం చేయించుకున్న వారు మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు.

గురు గ్రంథం సాహెబ్ పఠనం కీర్తించడం శిక్షణ పూర్తి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గురుగ్రంథ సాహెబ్ పఠనానికి సంబంధించిన లడివార్ సాంతియా (తప్పులు లేకుండా పఠించడమే కాకుండా కీర్తించడం) శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకొన్న విద్యా ర్థులకు ప్రశంసాపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని గౌలిగూడలోని సెంట్రల్ గురుద్వారాలో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జ్ఞాని హర్నీల్ సింగ్ వారి నేతృత్వంలో 33 మంది విద్యార్థులు శిక్షణ పూర్తి చేశారు. దక్షిణ భారత దేశంలోనే మొదటి సారిగా ఈ కార్యక్రమంలో నిర్వహించారు. తకథ్ హుజూర్ సాహెబ్ నాందేడ్ కు చెందిన సిక్ హెడ్ గ్రంథి సాహెబ్ కాశ్మీరీ సింగ్, నాందేడ్ లంగర్ సాహెబ్ కు చెందిన సంత్ బాబా బల్వీందర్ సింగ్‌జీ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, సర్టిఫికేట్లు అం దించారు. ఈ సందర్భంగా జ్ఞాని హర్నీల్ సింగ్ మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం లడివార్ సాంథియా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సెంట్రల్ గురుద్వార్ అధ్యక్షులు ఇందర్ సింగ్ మాట్లాడుతూ.. మహాపురుషులు సంత్‌ల కృపతో దక్షిణ భారత దేశంలోనే మొదటి సారిగా ఈ శిక్షణా కార్యక్రమం తమ గురుద్వారా లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో సిక్కు సాంప్రదాయాల ప్రకారం పూజలు, గురు గ్రంథ సాహెబ్ పఠనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిక్కు పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ - ముషీరాబాద్

పేదలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందాలని ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ దావఖానాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పది లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముషీరాబాద్‌లో ప్రభుత్వ ఆసుపత్రి నీ అన్ని సదు పాయాలతో నిర్మించామన్నారు. ప్రతి పేద కుటుం బానికి మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని పేదలకు పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో బిఆర్ఎస్ ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించి అత్యుత్తమంగా తీర్చిదిద్దారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా మెరుగైన వైద్య సేవలకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయ సింహ, బిజెపి నాయకులు నవీన్ గౌడ్, మచ్చుకుర్తి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

- బీజేపీ మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా అని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్‌రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు కీసర మండలం చీర్యాల గ్రామంలోని జయ మోహన్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం పార్టీ అసెంబ్లీ కన్వీనర్ అమర మోహన్ రెడ్డి అధ్యక్షతన బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ అసెంబ్లీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, పార్టీ రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కష్టసుఖాల్లో వెన్నంటి ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన అందరికీ కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పదాధికారులు, రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మలక్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మలక్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1969 బ్యాచ్ 10వ తరగతి పూర్వవిద్యా ర్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం నారా యణగూడలోని తాజ్ మహల్ హెూటల్‌లో పూర్వ విద్యార్థులు సి.టి.పార్థసారధి, షడ్మ ఐదీప్ కుమార్, సి.వి.లక్ష్మి, సి.నరసింహారావులు సమన్వయకర్తలుగా గత స్మృతులను గుర్తు చేసుకుని పూర్వ విద్యా ర్థులందరూ కలసి ఆత్మీయ సమ్మేళనం ఘ నంగా నిర్వహి ంచారు.పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి ఉల్లా సంగా, ఉత్సాహంగా కలియ తిరిగి ఒక రినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తాము చదువుకున్న రోజుల్లో తమ అనుబంధాలను గుర్తు చేసు కుంటూ తన్మ యత్వంలో మునిగిపో యా రు. ఈ సందర్భంగా పాఠశాలతో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకుంటూ తమ కు టుంబ సభ్యుల నేపథ్యాలను, కష్ట సుఖాలను పంచుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు, వ్యాపారాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు.వినోద క్రీడల్లో పాల్గొని బహుమతులను గెలుచుకొని, పాటలు పాడారు. తమ వయస్సు మరచి నృత్యాలు చేశారు.అనంతరం 70 ఏళ్ళ వయస్సు నిండిన 13 మంది పూర్వ విద్యార్థులకు పగిడి, ముత్యాల హారం, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.తమకు విద్యా బుద్ధులు నేర్పి ఇంతటి వారిని చేసిన గురువులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన విద్యార్థి నాయకుడు వినోద్‌రెడ్డి



నవతెలంగాణ - ముషీరాబాద్

రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మల్లు భట్టి విక్రమార్కను విద్యార్థి నాయకుడు వినోద్‌రెడ్డి తన నివాసంలో మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం సంతోషకరంగా ఉందన్నారు.



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జన్మదిన పురస్కరించుకొని అంబర్‌పేటవంజరి సంఘం అధ్యక్షుడు లవంగ ఆంజనేయులు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మధుసూదన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, భవాని ప్రసాద్, వంజరి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

అలవాటుగా మార్చుకుంటే...





గతంలో పుస్తకాలు చదవడం ఓ అలవాటుగా ఉండేది. కానీ ఇప్పుడు చాలా మంది అవసరం కోసం మాత్రమే చదువుతున్నారు. ఉరుకుల పరుగుల జీవితం, మితిమీరిన స్మార్ట్‌ఫోన్ వాడకం వల్ల పుస్తకాలు చదివే వారి సంఖ్య చాలా వరకు తగ్గిపోయింది. అయితే చదవడం వల్ల జ్ఞానాన్ని పెంచుకోవడమే కాకుండా మంచి ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. పుస్తకాలు, నవలలు, వార్తాపత్రికలు... ఇలా ఏదో ఒకటి చదవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుంది. చదవడం వల్ల ఇంకా ఏమేమి ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకుందాం.

చురుకైన మెదడు : చదవడం వల్ల మెదడులోని వివిధ భాగాల మధ్య కొత్త కనెక్షన్లను పెంచుతుంది. 2013లో జరిగిన అధ్యయనం ప్రకారం నవలలు మెదడును చురుగ్గా చేస్తాయి. భాషపై పట్టు పెరుగుతుంది. రీడింగ్ మెదడులోని న్యూరాన్లను సృష్టిస్తుందని న్యూయార్క్‌కు చెందిన క్లినికల్ సైకాలజిస్ట్ సబ్రినా రోమనోఫ్ చెప్పారు. ఈ ప్రక్రియను న్యూరోజెనిస్ అని పిలుస్తారు. న్యూరాన్లు మెదడులోని వివిధ ప్రాంతాలకు సందేశాలు పంపుతాయి. ఆలోచనలు పెరిగి, పరిశీలనాత్మక దృష్టితో చూడటం వల్ల మెదడులో కొత్త న్యూరాన్లు పుడతాయని రోమనోఫ్ చెప్తున్నారు.

మతిమరుపు దూరం : జ్ఞానం అంటే గుర్తుంచుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం, జడ్జిమెంట్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండటం. చదవడం వల్ల మెదడు పనితీరు మెరుగవుతుంది. అంతేకాకుండా చదవడం వల్ల మతిమరుపు రావడానికి కూడా తక్కువ అవకాశం ఉందని తేలింది. చైనాలో నిర్వహించిన అధ్యయనం ప్రకారం ఐదేండ్ల కాలంలో 65 లేదా అంతకంటే ఎక్కువ వయసు గలవారిని ట్రాక్ చేశారు. పఠనం లాంటి మేథో కార్యకలపాల్లో పాల్గొనడం వల్ల కొన్నేండ్ల తర్వాత వచ్చే చిత్త వైకల్యం తక్కువగా ఉన్నట్టు వారు కనుగొన్నారు.

ఒత్తిడి మాయం : కేవలం 30 నిమిషాలు చదవడం వల్ల ఒత్తిడి, శారీరక మానసిక ఆందోళనలను తగ్గించవచ్చు అని పరిశోధనలో తేలింది. ఓ అధ్యయనం ప్రకారం గ్రాడ్యుయేట్ విద్యార్థులు చదవడం, హ్యూమరస్ వీడియోలు చూడటం వల్ల ఒత్తిడి స్థాయిలు తగ్గాయి. 30 నిమిషాలు వార్తా కథనాలను చదివిన విద్యార్థుల హృదయ స్పందన రేటు, రక్తపోటు, ఒత్తిడి లాంటివి తగ్గాయని తేలింది. అయితే వార్తలు చదవడం అందరికి విశ్రాంతి ఇవ్వకపోవచ్చు. వాటి బదులుగా నవలలు, ఇతర కథలు చదవవచ్చు.

జీవన ప్రమాణం : మెదడు ఆరోగ్యాన్ని పఠనం మెరుగుపరుస్తుంది. ఇది దీర్ఘాయుష్షును పెంచుతుంది. మరో అధ్యయనంలో పుస్తకాలు చదవని వారితో పోలిస్తే చదివేవారిలో మరణ ప్రమాదం 20 శాతం తగ్గుతుందని తేలింది. పఠనం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పడి త్వరగా చనిపోయే అవకాశాలను తగ్గిస్తోంది.


జ్ఞాపకశక్తి మెరుగుదల : చదువుతున్నప్పుడు మెదడులో దృశ్యాలు ఏర్పడు తుంటాయి. అవి మెమరీ రీకాల్, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. జ్ఞాపకశక్తి పెరగాలంటే రెగ్యులర్ రీడింగ్ అవసరమని రోమనోఫ్ చెప్పారు. 2013 అధ్యయనం ప్రకారం చదవడం, రాయడం వంటివి చేయని వారితో పోల్చితే అవి చేసే వారి జ్ఞాపకశక్తి పెరుగుతోందని గుర్తించారు. అందుకే చదువును మీ డైలీ హాబీగా మార్చుకోండి. మధ్యాహ్నం టైమ్‌లో లేదా నిద్రపోయే ముందు కనీసం ఓ అరగంట చదవడం మేలని డాక్టర్లు చెబుతున్నారు. ఆఫీసుకు వెళ్లేటప్పుడు ప్రయాణంలో పుస్తకాలు చదవండి. రోజూ ఉదయం వార్తలను చదవండి. మీకు ఆసక్తి ఉన్న అంశాల పుస్తకాలు ఎంచుకోండి. లైబ్రరీ కార్డు తీసుకోండి.

కొత్త ట్రెండ్ సెట్ చేసింది

అంతరిక్ష పరిశోధనలు, విజ్ఞాన శాస్త్రంలో ఇటీవలి కాలంలో ప్రతిధ్వనించిన ఒక పేరు డా.అక్షతా కృష్ణమూర్తి. భారతీయ సంతతికి చెందిన ఈ శాస్త్రవేత్త మార్స్ రోవర్‌కు నాయకత్వం వహించిన మొదటి భారతీయురాలిగా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఔత్సాహిక అంతరిక్ష అన్వేషకులకు స్ఫూర్తిదాయంగా నిలిచిన ఆమె పరిచయం నేటి మానవిలో...









డాక్టర్. అక్షతా కృష్ణమూర్తి భారతదేశంలో జన్మించిన అంతరిక్ష శాస్త్రవేత్త, ఆమె మార్స్ రోవర్‌కు నాయకత్వం వహించిన మొదటి భారతీయురాలిగా గుర్తింపు పొందింది. ఆమె పని అంతరిక్ష పరిశోధనలకు గణనీయంగా దోహదపడింది. ప్రపంచవ్యాప్తంగా ఔత్సాహిక అంతరిక్ష నిపుణులకు ప్రేరణగా పనిచేస్తుంది. అక్షత 2012లో ఏరోస్పేస్, ఏరోనాటికల్ అండ్ ఆస్ట్రోనాటికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ ఆఫ్ సైన్స్ ఎం.ఎస్ పూర్తి చేసింది. తర్వాత కొంతకాలం ఉద్యోగం చేసింది. ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని పూర్తి చేయడానికి మళ్లీ మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చేరింది. తర్వాత ఎంఐటీలో బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, వెంచర్ క్రియేషన్ అండ్ ఇన్నోవేషన్ కోర్సులో చేరింది.

నాసాలో ప్రవేశం

ఏడాది పాటు అర్బానా ఛాంపెయిన్‌లోని ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయంలో రీసెర్చ్ అసోసియేట్‌గా చేసింది. తర్వాత ఎంఐటీకి రీసెర్చ్ ఇంటర్న్‌గా మారింది. ఏడాది తర్వాత ప్రాజెక్ట్ మేనేజర్‌గా పదోన్నతి పొందింది. ఆరేండ్ల పాటు అక్కడే పని చేసింది. పిహెచ్‌డి పూర్తి చేసిన తర్వాత నాసాలో చేరింది. ప్రస్తుతం ఇస్రో-నాసా వారి NISAR ప్రాజెక్ట్‌లో పని చేస్తోంది. అక్షత ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ అండ్ మిషన్ సైన్స్ ఫేజ్ లీడ్ మిషన్‌లో అంగారక గ్రహ రాతి నమూనాలను అధ్యయనం చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం భూమి పర్యావరణ వ్యవస్థలో మార్పులు, వాటి వెనుక కారణాన్ని కనుగొనడం.

ఆశయ సాధన కోసం

యునైటెడ్ స్టేట్స్‌లో వలస వచ్చిన విద్యార్థిగా అనేక సమస్యలు ఎదుర్కొంది. అయినప్పటికి తన ఆశయ సాధన కోసం ఎంతో కష్టపడింది. చదువు కోసం ఆమె పడ్డ కష్టం ఆమెను మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (MIT)కి వెళ్లేలా చేసింది. అలాగే పీహెచ్‌డీ కూడా సంపాదించి. నాసాలో ఆమె సాధించిన విజయాలకు ఎంఐటీ వేదికగా నిలిచింది. నాసాలో ఆమె చేసిన విశేషమైన కృషి కేవలం మార్స్ పర్‌స్వెరెన్స్ రోవర్‌కే పరిమితం కాలేదు. ఈ ప్రాజెక్ట్ భూమి కోసం మార్టిన్ నమూనాలను సేకరించడానికి కేటాయించబడింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఎన్నో విషయాలను పంచుకుంది. అంతరిక్ష శాస్త్రవేత్త జీవితంలోని సంగ్రహావలోకనంపై ఆసక్తిగా ఉన్న వారికి అనేక విషయాలు చెప్పింది. నిమగ్నం చేస్తుంది.

యువ రచయిత కూడా...

నాసా హానర్ గ్రూప్ అచీవ్‌మెంట్ అవార్డ్ నుండి ఎమర్జింగ్ స్పేస్ లీడర్ అవార్డు, లుయిగి జి. నాపోలిటానో అవార్డు వరకు ఆమె అద్భుతమైన ప్రశంసలు అందుకుంది. 'యువర్ అల్టిమేట్ గైడ్ టు ఎ స్పేస్ కెరీర్' పేరుతో ఆమె రాసిన ఇ-బుక్ విడుదలతో ఆమె మరింత ప్రాచుర్యం పొందింది. శాస్త్ర వేత్తగానే కాక యువ రచయితగా గుర్తింపు పొందింది. అంతరిక్ష రంగంలో ఆమె చేస్తున్న కృషి ఇప్పుడు అనేక మంది యువకులను, ముఖ్యంగా మహిళలు, బాలికలకు స్ఫూర్తిదాయకంగా ఉంది.

అనుభవాలను పంచుకుంటూ...

అక్షత మార్స్ పర్సెవెరెన్స్ రోవర్ ప్రాజెక్ట్‌కు ఎంతో సహకారం అందించారు. ఆమె ఎంతో పట్టుదులతో ఈ ప్రాజెక్ట్‌లో పనిచేశారు. ఇది విశ్లేషణ కోసం భూమికి తిరిగి తీసుకురావడానికి మార్టిన్ నమూనాలను సేకరించడంపై దృష్టి సారించింది. ఈమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది. అందులో ఓ అంతరిక్ష శాస్త్రవేత్తగా తన జీవితంలో ఎదురైన అనేక అనుభవాలను పంచుకుంటుంది. అంతరిక్ష పరిశోధనలో మరింత కృషి చేయడం, మరెన్నో విషయాలను తెలుసుకోవడం ఆమె లక్ష్యం.

రేవంతే టీపీసీసీ చీఫ్

(మొదటిపేజీ తరువాయి)

కొంత మంది నేతలు ఈ పదవిని ఆశిస్తున్నారు. మధుయాస్కీగౌడ్ రెండుసార్లు ఎంపీగా, ఒక్కసారి ఎమ్మెల్యేగా ఓడిపోయారు. అయితే ఆయనకు జాతీయ నేతల మద్దతు ఉన్నది. ఎన్నికల సమీకరణాల రీత్యా మహేష్‌కుమార్, కత్తివెంకటస్వామికి ప్రతిసారీ టికెట్లు దక్కడం లేదు. పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వ పథకాలు కూడా అంత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. అందుకు పార్టీపై పూర్తి పట్టు కలిగి ఉండటం, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ట పరచడం చేయాల్సి వుంటుంది. టీపీసీసీ అధ్యక్షులుగా ఎన్నికయ్యే నేత అటు ప్రభుత్వాన్ని, ఇటు పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈపరిస్థితుల్లో ఎవరివైపు అధిష్టానం మొగ్గు చూపుతుందో వేచిచూడాల్సిందే.

ప్రజా సంఘాల నిరసన సభకు అనుమతి నిరాకరణ

- ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంనాడే ఘటన
- ఢిల్లీ పోలీసుల తీరుపై విమర్శలు



న్యూఢిల్లీ : ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ప్రజా సంఘాలకు వింత అనుభవం ఎదురైంది. జంతర్ మంతర్ ప్రాంతంలో నిర్వహించాల్సిన ప్రజా సంఘాల నిరసన సభకు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంనాడే తమకు నిరసన చేసే అనుమతిని ఢిల్లీ పోలీసులు ఇవ్వకపోవటంపై వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పోలీసుల తీరు సరికాదని అన్నారు. ఇది తమ హక్కులను హరించటమేనని ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. శాంతి భద్రతలు, ట్రాఫిక్ కారణాలల దృష్ట్యా నిరసనను అనుమతించలేదని న్యూఢిల్లీ అదనపు డిప్యూటీ కమిషనర్ రవికాంత్ కుమార్ అన్నారు. ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా పౌర హక్కులు, విద్యార్థి, ప్రజాస్వామ్య, మహిళా హక్కుల సంఘాలు, అనేక ఇతర సంస్థల కూటమి నవంబర్ 28న పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో నిరసన సభ కోసం అనుమతి కోసం దరఖాస్తు చేసింది. ఈ కార్యక్రమం భారతదేశంలో మానవ హక్కులపై చర్చించటంపై దృష్టి పెడుతుందని ఆయా సంఘాలు లేఖలో పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ జనరల్ సెక్రెటరీ డి రాజా, తెలంగాణలో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడే ఫోరం కన్వీనర్ జి హరగోపాల్, ఉద్యమకారుడు ఆసిఫ్ ఇక్బాల్ తన్హా, ఆదివాసీ హక్కుల కార్యకర్త సర్జు టేకం, కార్మిక హక్కుల కార్యకర్త బచ్చా సింగ్‌తో సహా పలువురు హక్కుల కార్యకర్తలు పాల్గొనాల్సి ఉన్నది. అయితే, పోలీసులు అనుమతి నిరాకరించటంతో పౌర హక్కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

బతుకులు ఆగం..!

(మొదటిపేజీ తరువాయి)

లేదు. దేశంలో ఉపాధి కల్పనకు వ్యవసాయం అతి పెద్ద వనరుగా ఉన్నందున ఈ పరిణామం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోని మూడింట రెండు వంతుల జనాభాకు వ్యవసాయంతో సంబంధం ఉంది. అలాంటి ఈ రంగంలో వృద్ధి తక్కువగా ఉండడం దేనికి సంకేతం? ఈ రంగంపై ఆధారపడిన అనేక మందికి ఆదాయం మెరుగ్గా లేదు. అంతేకాక ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు కూడా తక్కువగానే ఉంటాయి.

ఈ ప్రతిజ్ఞలు సరిపోవు

- 30 శాతం లక్ష్యాన్ని మాత్రమే చేరుకుంటాం
- కాప్ 28 సదస్సుపై ఐఈఏ నివేదిక

దుబాయ్ : ప్రస్తుతం జరుగుతున్న కాప్ 28 సదస్సులో ఇప్పటి వరకూ చేసిన ప్రతిజ్ఞలు, వాగ్దానాలు సరిపోవని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) స్పష్టం చేసింది. ఈ ప్రతిజ్ఞలతో 2030 నాటికి చేరుకోవాల్సిన లక్ష్యాల్లో 30 శాతం మాత్రమే చేరుకుంటామని ఐఇఎ తన నివేదికలో తెలిపింది. ఐఇఎ విడుదల చేసిన తాజా నివేదికలో ప్రస్తుత ప్రతిజ్ఞలతో 2030 నాటికి తగ్గించాల్సిన గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను 30 శాతం మాత్రమే తగ్గించగలమని స్పష్టం చేసింది. 'గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను పరిష్కరించడానికి ఇలాంటి ప్రతిజ్ఞలు సానుకూల అడుగుల గానే కనిపిస్తున్నా.. అంతర్జాతీయ వాతావరణ లక్ష్యాలను చేరుకునే మార్గంలోకి, ప్రధానంగా గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేసే లక్ష్యానికి ప్రపంచాన్ని తీసుకుని వెళ్లడానికి ఈ ప్రతిజ్ఞలు సరిపోవు' అని ఐఇఎ తన నివేదికలో తెలిపింది. దుబాయ్‌లో ఈ నెల 12 వరకూ కాప్ 28 సదస్సు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సదస్సులో వివిధ దేశాల ప్రభుత్వాలు, సంస్థలు చేసిన ప్రతిజ్ఞలపై అంచనా ఆధారంగా ఐఇఎ ఈ నివేదిక విడుదల చేసింది.

ఐరాస వాతావరణ సంస్థ వివరాల ప్రకారం ప్రతిజ్ఞలపై 130 దేశాలు సంతకాలు చేశాయి. అయితే ఇప్పటి వరకూ భారత్, చైనా, రష్యా, సౌదీ అరేబియాలు సంతకం చేయలేదు. తీవ్రతరమవుతున్న కరువు, తుఫాను, సముద్ర మట్టాల పెరుగుదల వంటి వాతావరణ మార్పుల యొక్క వినాశనాలను నివారించడానికి గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉంచాలని 2015 పారిస్ ఒప్పందం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే 2030 నాటికి మీథేన్ ఉద్గారలను సున్నా స్థాయికి తీసుకుని వస్తామని సుమారు 50 చమరు, గ్యాస్ కంపెనీలు వాగ్దానం చేశాయి. గ్రీన్‌హౌస్ వాయువుల వార్మింగ్‌లో మీథేన్ పాత్ర ఎక్కువగా ఉంటుంది. కార్బన్ డయాక్సైడ్ తరువాత రెండో స్థానంలో ఉంటుంది.

సౌమ్య విశ్వనాథన్ హత్య కేసు తీర్పు వెల్లడి..

- రెండురోజులకే తండ్రి మృతి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జర్నలిస్టు సౌమ్య విశ్వనాథన్ హత్య కేసులో తీర్పు వెలువడిన రెండు రోజులకే ఆమె తండ్రి మరణించారు. ఇటీవల నిందితులకు ఢిల్లీ కోర్టు జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. సౌమ్య విశ్వనాథన్ తండ్రి ఎంకే విశ్వనాథన్ (82) శనివారం కన్నుమూశారు. విచారణకు రెండు రోజుల ముందు ఆయన గుండెపోటుతో ఆస్పత్రిలో చేరారు. చికిత్స తీసుకుంటూనే, తన కూతురి హత్య కేసులో నిందితులకు శిక్ష పడిందని తెలుసుకున్నారు. 26 ఏండ్ల సౌమ్యవిశ్వనాథన్ విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా హత్యకు గురయ్యారు. 2008లో ఈ ఘటన జరిగింది. ఆమె తల్లిదండ్రులు ఎంకే విశ్వనాథన్, మాధవి విశ్వనాథన్‌లు నిందితులకు శిక్షపడే వరకు సుదీర్ఘ న్యాయ పోరాటం చేశారు. 15 ఏండ్ల నుంచి వారు కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

ఇండియా టుడే గ్రూప్‌లో జర్నలిస్టుగా పనిచేస్తున్న సౌమ్య విశ్వనాథాన్ని సెప్టెంబర్ 30, 2008 తెల్లవారుజామున దక్షిణ ఢిల్లీలోని నెల్సన్ మండేలా మార్గ్‌లో హత్య చేశారు. సౌమ్య విశ్వనాథన్ విధులు ముగించుకుని కారులో ఇంటికి వెళ్తుండగా ఓ కారుని ఓవర్‌టేక్ చేశారు.

తమ కారుని ఓ మహిళ ఓవర్‌టేక్ చేయడాన్ని భరించలేని దోషులు ఆమెని అడ్డగించేందుకు యత్నించారు. సౌమ్య కారువేగాన్ని పెంచడంతో నిందితులు తుపాకీతో కాల్పులు జరిపారు. ఆమె తలకు గాయమై అక్కడికక్కడే మరణించారు. నిందితులు వెంటనే అక్కడినుండి పారిపోయారు. 20 నిమిషాల తర్వాత తిరిగి వచ్చి పోలీసులను చూసి పారిపోయినట్లు ఓ అధికారి తెలిపారు.

నేరం జరిగిన 15 ఏళ్ల తరువాత నిందితులకు శిక్షను విధించింది. హత్య సాధారణ ఉద్దేశంతోనే రవి కపూర్, అమిత్ శుక్లా, అజయ్ కుమార్, బల్జీత్ మాలిక్, అజయ్ సేఠీలను అక్టోబర్ 18న కోర్టు దోషులుగా నిర్ధారించింది.

ఏప్రిల్-నవంబర్‌లో 1,099.90 బిలియన్ యూనిట్లకు చేరిన విద్యుత్ వినియోగం



న్యూఢిల్లీ : ఈ ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్యకాలంలో దేశంలో విద్యుత్ వినియోగం 1,099.90 బిలియన్ యూనిట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే విద్యుత్ వినియోగం దాదాపు తొమ్మిది రెట్లు పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-నవంబర్ మధ్య కాలంలో విద్యుత్ వినియోగం 1,010.20 బిలియన్ యూనిట్లుగా ఉంది. 2021-22లో ఏప్రిల్-నవంబర్ మధ్య కాలంలో విద్యుత్ వినియోగం 916.52 బిలియన్ యూనిట్లుగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తం విద్యుత్ వినియోగం 1,504.26 బిలియన్ యూనిట్లుగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో మొత్తం విద్యుత్ వినియోగం 1,374.02 బిలియన్ యూనిట్లుగా ఉంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి ఎనిమిది నెలల్లోనే విద్యుత్ వినియోగం తొమ్మిది శాతం పెరగడం ఆర్థిక వ్యవస్థలో ఉత్సాహాన్ని చూపుతుందని పరిశ్రమ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వేసవి కాలంలో దేశ విద్యుత్ డిమాండ్ 229 గిగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. అయితే ఏప్రిల్-జులైలో కురిసిన అకాల వర్షాల కారణంగా అంచనా వేసిన స్థాయికి విద్యుత్ డిమాండ్ చేరుకోలేదు. అయితే, జూన్‌లో కొత్త గరిష్ట స్థాయి 224.1 గిగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది. జూలైలో 209.03 గిగావాట్లకు తగ్గినా, మళ్లీ ఆగస్టులో గరిష్ట డిమాండ్ 238.82 గిగావాట్లకు చేరుకుంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో రికార్డు స్థాయిలో 243.27 గిగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది. అక్టోబరులో గరిష్ట డిమాండ్ 222.16 గిగావాట్లకు, నవంబర్‌లో 204.86 గిగివాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది.

అనుకూల వాతావరణ పరిస్థితులు కారణంగా ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబర్‌లలో విద్యుత్ వినియోగం పెరిగిందని, పండుగల ప్రభావంతో పారిశ్రామిక కార్యకలాపాలు కూడా పుంజుకున్నాయని నిపుణులు చెబుతున్నారు. 2013-14 నుండి 2022-23 వరకు విద్యుత్ డిమాండ్ 50.8 శాతం పెరిగిందని ఈ వారం ప్రారంభంలో లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ తెలిపారు. 2013-14లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 136 గిగావాట్ల వద్ద ఉండగా, 2023 సెప్టెంబర్ నాటికి 243 గిగావాట్లకు పెరిగిందని మంత్రి తెలిపారు.

అందరి చూపు సుప్రీం వైపే

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుకోలేదు. తనకేమీ ఆశలు లేవని మాజీ మంత్రి, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ సీనియర్ నేత నయీమ్ అక్తర్ పెదవి విరిచారు. ఆర్టికల్ 370 రద్దు చట్టబద్ధతకు సంబంధించి సుప్రీంకోర్టు ఇవ్వబోయే తీర్పుపై పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అమలులో ఉన్న ప్రక్రియకు వ్యతిరేకంగా నిర్ణయం వెలువడితే అది రాజ్యాంగ విరుద్ధమవుతుందని చెప్పారు. తదనంతర పరిణామాలు, రాజకీయ మార్పిడులను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పటి జమ్మూకాశ్మీర్ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్థానికులు, ప్రాంతీయ నాయకత్వ అభిప్రాయాలకు విరుద్ధంగా జరిగింది. జమ్మూకాశ్మీర్ రాష్ట్రాన్ని లడక్ సహా రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు. దీనివల్ల తమ గుర్తింపు, భద్రతకు ముప్పు కలుగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఎమ్సీహెచ్చార్డీ సందర్శించిన సీఎం

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి డి అనసూయ సీతక్క, మాజీ మంత్రి షబ్బీర్ అలీతో కలిసి అక్కడికి వెళ్లి, సంస్థ కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయల్ సీఎంకు ఆహ్వానం పలికారు. అక్కడి ఫ్యాకల్టీతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగులకు ఇస్తున్న శిక్షణపై చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరేందుకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేలా శిక్షణలో మార్పులు చేయాలని సూచించారు. అనంతరం అక్కడి సోలార్ పవర్ వాహనంలో వివిధ బ్లాకుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యకలాపాల గురించి డాక్టర్ శశాంక్ గోయల్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్ బెన్హర్ మహేష్‌దత్, సీజీజీ డీజీ రాజేంద్ర నిమ్జే తదితరులు పాల్గొన్నారు.

మెత్తబడ్డ అఖిలేశ్

(మొదటిపేజీ తరువాయి)

కుదుర్చుకోలేకపోయాయి. దీంతో 2024 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కు తగిన సమాధానమిస్తానని, అది (కాంగ్రెస్) బలవంతపు ద్రోహి అని అఖిలేశ్ అసంతృప్తిని వ్యక్తం చేసిన విషయం విదితమే. ఇలాంటి తరుణంలో ఎస్పీ, కాంగ్రెస్ మధ్య స్నేహపూరిత వాతావరణం ఏర్పడటం 'ఇండియా' కూటమికి కలిసి వచ్చే విషయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మంత్రులకు ఛాంబర్స్ కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబసంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహాకు రెండో అంతస్తులో 13,14,15 గదులు కేటాయించారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఐదో అంతస్తులో 10,11,12 రూంలు కేటాయించారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబుకు మూడో అంతస్తులో 10, 11, 12 నెంబర్ల గదుల్ని కేటాయించారు. రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి గ్రౌండ్ ఫ్లోర్‌లో 10, 11, 12 నెంబర్ల రూములు ఇచ్చారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఐదో అంతస్తులో రూం నెంబర్లు 27, 28, 29 కేటాయించారు. పర్యావరణం, దేవాదాయ, అటవీశాఖల మంత్రి కొండా సురేఖకు నాల్గవ అంతస్తులో 10, 11, 12 నెంబర్ల రూములు కేటాయించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డీ అనసూయ సీతక్కకు మొదటి అంతస్తులో 27, 28 29 గదుల్ని కేటాయించారు. వ్యవసాయం, మార్కెటింగ్, సహకారం, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మూడో అంతస్తులో 27, 28, 29 గదుల్ని ఇచ్చారు. మద్యపాన నిషేధం, ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుకు నాల్గవ అంతస్తులో 13, 14, 15 నెంబర్ల గదుల్ని కేటాయించారు. ఈ సమాచారాన్ని ఆయా శాఖలు, విభాగాల ఉన్నతాధికారులకు అందించారు.

ప్రపంచ అత్యంత ధనిక క్రికెట్ బోర్డు బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి). ఆధునిక క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్టు టీమ్ ఇండియా. ప్రపంచంలోనే అతిపెద్ద టీ20 లీగ్ ఐపీఎల్. ఇలా అన్ని హంగులు బీసీసీఐ సొంతమైనా.. సకల సౌకర్యాలతో కూడిన ఎన్‌సీఏ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) కలగానే మిగిలింది. ఐపీఎల్ నుంచి ఊహకందని డబ్బు ఆర్జిస్తున్న బీసీసీఐ.. ఇప్పుడు ఆ కల సాకారం చేయనుంది. మరో ఎనిమిది నెలల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెట్ సెంటర్‌ను ఆవిష్కరించనుంది.


ఎన్‌సీఏలో ఓ ప్రధాన, రెండు ప్రాక్టీస్ మైదానాలు (గ్రాఫిక్స్)

నయా ఎన్‌సీఏ ఆగస్టులో!

- సకల సౌకర్యాలతో నిర్మాణం
- అందుబాటులోకి మరో 8 నెలల్లో

నవతెలంగాణ క్రీడావిభాగం

భారత క్రికెట్‌కు కేంద్రం నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ). భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఎన్‌సీఏను 2000లో మొదలుపెట్టింది. ముంబయి వాంఖడే స్టేడియంలో బీసీసీఐ ప్రధాన కార్యాలయం తరహాలోనే.. ఎన్‌సీఏను సైతం చిన్నస్వామి స్టేడియంలో ఉంచింది. కర్నాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కెఎస్‌సీఏ) నుంచి అద్దె ప్రాతిపదికన ఓ ప్రాక్టీస్ గ్రౌండ్, ఇండోర్ సౌకర్యం, జిమ్‌ను తీసుకుంది. భారత క్రికెట్‌లో పెద్ద డబ్బు లేని సమయంలో ఇది చెల్లింది. కానీ 2008 తర్వాత పరిస్థితుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. బీసీసీఐ బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బు వరదై పారింది. అయినా.. ముంబయిలో ప్రధాన కార్యాలయం, బెంగళూర్‌లో ఎన్‌సీఏకు శాశ్వత కట్టడాలను బోర్డు పెద్దగా పట్టించుకోలేదు. ఆధునిక క్రికెట్‌ను అన్ని కోణాల్లోనూ శాసిస్తున్న బీసీసీఐ.. క్రికెట్ సౌకర్యాల కల్పనలోనూ అగ్రగామిగా నిలిచేందుకు ఆసక్తి చూపుతోంది. అందులో భాగంగానే ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెట్ సెంటర్‌ను ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. 2022 ఫిబ్రవరిలో బెంగళూర్ శివారు ప్రాంతంలో 42 ఎకరాల సువిశాల స్థలంతో నేషనల్ క్రికెట్ అకాడమీ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. 2023 ఆగస్టు నాటికి నూతన ఎన్‌సీఏను అందుబాటులోకి తీసుకొస్తామని బీసీసీఐ కార్యదర్శి జై షా ఇటీవల మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) మినీ వేలం సందర్భంగా వెల్లడించారు.

రూ.50 కోట్లకు లీజు

జాతీయ క్రికెట్ అకాడమీని ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ తరహాలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దేందుకు బోర్డు ప్రణాళికలు సిద్ధం చేసింది. అందుకోసం తొలుత కర్నాటక ఇండస్ట్రీయల్ ఏరియాస్ డెవలప్‌మెంట్ బోర్డు (కెఐఏడిబి) నుంచి 99 ఏండ్లకు 42 ఎకరాల స్థలాన్ని లీజుకు తీసుకుంది. కర్నాటకలో వరుసగా రాష్ట్ర ప్రభుత్వాలు మారినా.. ఈ భూమిపై నిర్మాణాలు చేపట్టేందుకు హక్కులు బోర్డుకు దఖలు పడలేదు. చివరగా 2017లో ఆ భూమి బీసీసీఐ పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో అక్కడ శాశ్వత నిర్మాణాలు చేపట్టేందుకు బీసీసీఐ గ్లోబల్ టెండర్లు పిలిచింది. 2022 ఫిబ్రవరిలో ఎన్‌సీఏ నిర్మాణానికి భూమి పూజ జరిగింది.

సకల సౌకర్యాలు

నూతన నేషనల్ క్రికెట్ అకాడమీ క్రికెట్‌కు భూతల స్వర్గం అని చెప్పవచ్చు. ఇక్కడ లేని సౌకర్యం అంటూ ఏదీ లేదు. స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మెడిసిన్‌కు సంబంధిత పరిశోధన కేంద్రాలను సైతం ఇక్కడ ప్రారంభించనున్నారు. 16000 చదరపు అడుగులతో కూడిన వ్యాయామశాల అందులో కీలకం. 40 ప్రాక్టీస్ పిచ్‌లను సిద్ధం చేస్తుండగా, అందులో 20 ప్రాక్టీస్ పిచ్‌లకు ఫ్లడ్‌లైట్ల సదుపాయం కల్పిస్తారు. భారత క్రికెటర్లు, దేశవాళీ టోర్నీల్లో వచ్చిన ఆటగాళ్లతో పాటు బీసీసీఐ ఉన్నతాధికారులు, అతిథులు బస చేసేందుకు ఎన్‌సీఏ ప్రాంగణంలో 243 విలాసవంతమైన గదులు నిర్మిస్తున్నారు. 5 స్టార్ హోటల్ సదుపాయాలను ఈ గదుల్లో కల్పించనున్నారు. నియంత్రిత ఉష్ణోగ్రతతో కూడిన స్విమ్మింగ్‌పూల్‌ను సైతం అందుబాటులోకి తేనున్నారు. ఇక ఓపెన్ ఎయిర్ థియేటర్, ఇండోర్ ట్రైనింగ్ సెంటర్ ఉండనున్నాయి. ఇండోర్ ట్రైనింగ్ సెంటర్‌లో..ఫుట్‌బాల్, స్క్వాష్, బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్‌బాల్ కోర్టులు ఉంటాయి.

ఐదు జోన్లలో

నయా ఎన్‌సీఏను ఐదు జోన్లుగా విభజించారు. ఇక్కడ కల్పించనున్న సదుపాయాలను బీసీసీఐ రెండు దశల్లో ఏర్పాటు చేయనుంది. కామన్ ఫెసిలిటీస్‌ను రెండో విడతలో అందుబాటులోకి తీసుకు రానున్నారు. తొలి విడతగా.. ఓ ప్రధాన గ్రౌండ్, ఎన్‌సీఏకు సంబంధించిన పరిపాలన భవనం, పెవిలియన్ బ్లాక్, రెండు ప్రాక్టీస్ మైదానాలు ఉన్నాయి. ఇవి జోన్-1లో ఉంటాయి. ఇక జోన్-2లో అవుట్‌డోర్ ట్రైనింగ్ సెంటర్.. ఇందులో 40 ప్రాక్టీస్ పిచ్‌లు, మల్టీపర్పస్ ఫీల్డింగ్ ఏరియా, స్విమ్మింగ్‌పూల్, సమావేశపు గదులు వంటివి ఉన్నాయి. జోన్-3లో 16000 చదరపు అడుగుల జిమ్ ఉంటుంది. ఒక ఎకరా స్థలంలో అవుట్‌డోర్ ఫెసిలిటీ ఏర్పాటు చేస్తారు. అన్ని వాతావరణ పరిస్థితులకు తగినట్టు తయారు చేసిన పిచ్‌లు జోన్-3లో ప్రత్యేకం. ఇక జోన్-4లో రెసిడెన్షియల్ బ్లాక్ ఉంటుంది. తొలి దశలో సెంట్రల్ కిచెన్, బాంకెట్ హాల్, బస చేసేందుకు 30 విభిన్న గదులను నిర్మించనున్నారు. రెండో విడతలో మిగతా రెసిడెన్షియల్ గదులను నిర్మిస్తారు. జోన్-2లో 20 ప్రాక్టీస్ పిచ్‌లకు ఫ్లడ్‌లైట్లు, రెండు టెన్నిస్ కోర్టులు సైతం రెండో విడతలోనే అందుబాటులోకి వస్తాయి. ఓవరాల్‌గా అన్ని జోన్లకు అందుబాటులో.. చిన్నపిల్లల కేరింగ్ సెంటర్, 7,500 మంది ప్రేక్షకులు కూర్చునేందుకు వీలుగా ప్రధాన గ్రౌండ్‌లో గ్యాలరీ, ఫార్మసీ, క్షౌరశాల, సైక్లింగ్ ట్రాక్, ఐస్‌క్రీమ్, జ్యూస్ పార్లర్, ఫ్యూయల్ బంక్, స్టేషనరీ షాప్ వంటివి సైతం ఎన్‌సీఏలో భాగంగా నిర్మిస్తున్నారు.

విజేతల కార్ఖానా

ఎన్‌సీఏ చాంపియన్ల కార్ఖానాగా వెలుగొందాలని బీసీసీఐ ప్రణాళిక. జాతీయ క్రికెటర్లకు ఇక నుంచి ఇక్కడే శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయనుండగా.. దేశవాళీ, జూనియర్ క్రికెటర్లను ఇక్కడ సాన పట్టనున్నారు. అండర్-19 క్రికెటర్లు ఇక్కడే ఎన్‌సీఏ శిక్షకుల వద్ద తర్ఫీదు పొందాల్సి ఉంటుంది. జాతీయ జట్టుకు క్రికెటర్లను అందించేందుకు ఎన్‌సీఏ ఇక నుంచి వారధిగా వ్యవహరించనుంది. జాతీయ జట్టు మేనేజ్‌మెంట్, సెలక్షన్ కమిటీలు ఎన్‌సీఏతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. భారత క్రికెట్‌కు సంబంధించి అన్ని వ్యవహారాలను నేషనల్ క్రికెట్ అకాడమీ పర్యవేక్షించనుంది. భారత క్రికెట్‌ను ప్రపంచ నం.1గా నిలిపేందుకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించే బాధ్యత తీసుకోనుంది.



విజేత అశ్విని, తనీశ జోడీ

గువహటి మాస్టర్స్ 100

గువహటి : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ జోడీ అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టో ఎట్టకేలకు ఓ పతకం సాధించారు. మహిళల డబుల్స్ విభాగంలో పతక వేటలో వరుస టోర్నీల్లో నిరాశ పరిచిన ఈ జోడీ.. గువహటి మాస్టర్స్ 100 టోర్నీలో మెరిసింది. మహిళల డబుల్స్ చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన టైటిల్ పోరులో చైనీస్ తైపీ జోడీ సంగ్ యన్, చీన్ హుయ్ జోడీపై 21-13, 21-19తో మనోళ్లు వరుస గేముల్లో గెలుపొందారు. 40 నిమిషాల్లోనే ముగిసిన టైటిల్ ఫైట్‌లో అశ్విని, క్రాస్టో రెచ్చిపోయారు. రెండు గేముల్లోనూ చైనీస్ తైపీ జోడీని చిత్తు చేశారు. రెండో గేమ్‌లో అశ్విని, క్రాస్టో నుంచి అనవసర తప్పిదాలు జరిగినా.. గేమ్‌ను చేజారనివ్వలేదు. నెట్ వద్ద తనీశ మెరుపు వేగంతో ప్రత్యర్థులపై దండెత్తింది. బ్యాక్‌లో అశ్విని దుమ్మురేపగా.. చైనీస్ తైపీ జోడీకి పరాజయం తప్పలేదు. ఇక ఈ విజయంతో అశ్విని, క్రాస్టో మహిళల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో అమాంతం ఎగబాకారు. 28వ స్థానంలోకి వచ్చి.. గాయత్రి, ట్రెసా (వరల్డ్ నం.19) తర్వాత ఉత్తమ భారత జోడీగా నిలిచారు.



తైక్వాండోలో పతకాల పంట

హైదరాబాద్ : 37వ జాతీయ సబ్ జూనియర్, కాడెట్ తైక్వాండో చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ పతకాల పంట పండించింది. డెహ్రాడూన్‌లో జరిగిన ఈ పోటీల్లో తెలంగాణ తైక్వాండో క్రీడాకారులు 9 పసిడి, 3 రజత, ఓ కాంస్య పతకం సాధించారు. 29 రాష్ట్రాల నుంచి 900కి పైగా క్రీడాకారులు పోటీపడిన ఈవెంట్‌లో తెలంగాణ నుంచి బాలికలు, బాలుర విభాగాల నుంచి 40 మంది పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన తైక్వాండో వర్థమాన అథ్లెట్లను హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ తైక్వాండో సంఘం అధ్యక్షుడు ముఠా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోచ్ సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



వర్షార్పణం

- భారత్, సఫారీ తొలి టీ20 రద్దు
- ఎడతెగని వర్షంతో పడని టాస్

నవతెలంగాణ-దర్బన్

దక్షిణాఫ్రికాలో టీమ్ ఇండియా పర్యటన వరుణుడి ఆటతో మొదలైంది. టీ20, వన్డే, టెస్టు సిరీస్ కోసం సఫారీ గడ్డపై కాలుమోపిన భారత జట్టు.. 2024 టీ20 ప్రపంచకప్ సన్నాహకంలో కీలక మ్యాచ్ ప్రాక్టీస్‌ను కోల్పోయింది. తొలి టీ20 వేదిక డర్బన్‌లో మ్యాచ్ సమయానికి గంట ముందు నుంచే ఎడతెగని వర్షంతో.. కనీసం టాస్ కూడా సాధ్యపడలేదు. వర్షం నిలకడగా కొనసాగటంతో తొలి టీ20ని రద్దు చేస్తూ ఫీల్డ్ అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు. భారత్, దక్షిణాఫ్రికా రెండో టీ20 మ్యాచ్ మంగళవారం జరుగనుంది.

అభిమానులకు నిరాశ

అగ్ర జట్టు భారత్ రాకతో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు ఖజానా నింపుకునే పనిలో నిమగ్నమైంది. అందులో బోర్డు పూర్తిగా విజయవంతమైంది. దర్బన్ టీ20 మ్యాచ్‌కు ఓ నెల రోజుల ముంగిటే టికెట్లు పూర్తిగా అమ్ముడయ్యాయి. భారత జట్టు మూడు ఫార్మాట్ల పర్యటనతో సుమారు రూ.450 కోట్లు ఆర్జించేందుకు రంగం సిద్ధం చేసుకున్న దక్షిణాఫ్రికాకు.. ఆరంభం కలిసి రాలేదు. హౌస్‌ఫుల్ స్టేడియం.. వర్షం రాకతో నిరుత్సాహానికి గురైంది. టీమ్ ఇండియా అభిమానులు వర్షంలోనూ మ్యాచ్‌పై ఆశలు పెంచుకున్నారు. మ్యాచ్ రద్దు ప్రకటన వచ్చే వరకూ ఓపిగ్గా స్టేడియంలోనే ఎదురుచూశారు. అయితే, వర్షం తగ్గే సూచనలు ఏమాత్రం లేకపోవటంతో ఇరు జట్ల క్రికెటర్లు డ్రెస్సింగ్‌రూమ్‌కు మాత్రమే పరిమితమయ్యారు. మ్యాచ్ రద్దు కావటంతో అభిమానులకు టికెట్ల సొమ్మును సఫారీ క్రికెట్ బోర్డు 100 శాతం తిరిగి చెల్లించనుంది.

అనూహ్యంగా వరుణుడు

వాతావరణ శాఖ సమాచారం ప్రకారం తొలి టీ20కి వర్షం ముప్పు లేదు. ఆదివారం ఉదయం, మధ్యాహ్నం వరకు వర్షం సూచనలు ఉన్నాయి. కానీ మ్యాచ్ సమయానికి వాతావరణం క్లియర్‌గా ఉందని తొలుత తెలిపింది. ఉదయం చిరుజల్లులు తొలి ఇన్నింగ్స్‌లో బౌలర్లకు అనుకూలిస్తుందనే అంచనాతో స్టేడియానికి వచ్చిన క్రికెటర్లకు.. వరుణుడు షాక్ ఇచ్చాడు. టాస్ ముంగిట వర్షం షురూ కావటంతో.. అటు ఆటగాళ్లలో, ఇటు అభిమానుల్లో ఆందోళన మొదలైంది. చివరకు 5 ఓవర్ల మ్యాచ్‌కు సైతం వాతావరణం అనుకూలించే పరిస్థితులు లేకపోవటంతో ఫీల్డ్ అంపైర్లు మ్యాచ్ రద్దు నిర్ణయం తీసుకున్నారు.




అభిమానితో మాట్లాడిన స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్న

హైదరాబాద్ : బిగ్ బీ అమితాబ్ బచ్చన్ హోస్ట్ గా నిర్వహిస్తున్న కౌన్ బనేగా కరోర్ పతి-15 కార్యక్రమంలో సందడి చేసింది స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్న. ఆమె అభిమాని అయిన కంటెస్టెంట్ ప్రమోద్ భాస్కర్ తో వీడియో కాల్ లో మాట్లాడింది. ప్రమోద్ భాస్కర్ రశ్మిక మందన్నకు పెద్ద అభిమాని. ఆమెను సోషల్ మీడియాలో ఫాలో అవుతుంటారు. తన ఫేవరేట్ హీరోయిన్ వీడియో కాల్ లో మాట్లాడేసరికి ప్రమోద్ సర్ ప్రైజ్ అయ్యారు. ఆమెను ఎంతగానో అభిమానిస్తున్నాని, పర్సనల్‌గా కలిసి మాట్లాడాలని ఉందని ప్రమోద్ అడగగా..రశ్మిక తప్పకుండా మీట్ అవుదామని చెప్పింది. అలాగే తన ఫ్యాన్ అయిన ప్రమోద్ కౌన్ బనేగా కరోర్ పతి ప్రోగ్రాంలో కంటెస్టెంట్ గా ముందుకు వెళ్లడం హ్యాపీగా ఉందని రశ్మిక చెప్పింది. అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ రశ్మిక ప్రతి సినిమాను చూస్తున్నామని, ఇటీవల యానిమల్ సినిమాలో ఆమె పర్ ఫార్మెన్స్ ఎంతో ఆకట్టుకుందని అన్నారు.రశ్మిక అమితాబ్ కు థ్యాంక్స్ చెప్పింది.

కళ్యాణ్ రామ్ 'డెవిల్' సినిమా కోసం 90 కాస్ట్యూమ్స్



డిఫరెంట్ మూవీస్‌తో తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్ రామ్ లేటెస్ట్ మూవీ 'డెవిల్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ ఎత్తున విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇదొక పీరియడ్ డ్రామా. బ్రిటీష్‌వారు ఇండియాను పరిపాలించిన కాలానికి సంబంధించిన కథతో తెరకెక్కిన సినిమా కావటంతో నాటి పరిస్థితులను ఆవిష్కరించేలా భారీగా సినిమాను చిత్రీకరించారు. అలాగే నటీనటులకు సంబంధించిన వస్త్రాలంకరణ భారతీయతను ప్రతిబింబించేలా ఉంటుంది.కళ్యాణ్ రామ్‌ను గమనిస్తే ఆయన ఇందులో గూఢచారిగా కనిపించబోతున్నారు. ఇలాంటి పాత్రను ఆయన చేయటం ఇదే మొదటిసారి కావటంతో దర్శక నిర్మాత అభిషేక్ నామా, కాస్ట్యూమ్ డిజైనర్ రాజేష్ , కళ్యాణ్ రామ్ లుక్‌ను సినిమా ఆసాంతం సరికొత్తగా ఉండేలా డిజైన్ చేశారు.


మహేష్‌బాబు, శ్రీలీల

నవచిత్రం

అంచనాలకు మించి..

మహేష్‌బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మరో చిత్రం 'గుంటూరు కారం'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధా కృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో మహేష్ బాబు సరసన శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ సినిమాపై ఇప్పటికే అటు ప్రేక్షకుల్లోను, ఇటు మహేష్‌బాబు అభిమానుల్లోను భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు మించి ఈ సినిమా ఉంటుందని మేకర్స్ దీమా వ్యక్తం చేస్తున్నారు.
ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించి ప్రతీ అప్‌డేట్‌ని ఎంతో వినూత్నంగా ప్రజెంట్ చేసేందుకు మేకర్స్ రంగం సిద్ధం చేశారు. తాజాగా ఈ చిత్రంలోని 'ఓహ్ మై బేబీ..' అంటూ సాగే సెకండ్ సింగిల్‌ని ఈనెల 13న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ఆదివారం ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ పాట ప్రోమోతో పాటు మహేష్‌బాబు, శ్రీలీల రొమాంటిక్ మూడ్‌లో ఉన్న పోస్టర్‌ని కూడా రిలీజ్ చేశారు. కుటుంబ ప్రేక్షకులు మెచ్చే మాస్, యాక్షన్ కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రం ఈనెలాఖరు నాటికి చిత్రీకరణ పూర్తి చేసుకోనుంది. ఈ సినిమాకి సంగీతం : తమన్, ఛాయాగ్రహణం : మనోజ్ పరమ హంస.

పాటల సందడి మొదలైంది

నాగార్జున అక్కినేని నటిస్తున్న తాజా చిత్రం 'నా సామిరంగ'. ఈ సినిమా చిత్రీకరణ చివరి దశలో ఉంది. విజయ్ బిన్నీ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పిస్తున్నారు.
ఆస్కార్ విజేతలు ఎంఎం కీరవాణి, చంద్రబోస్ ఈ సినిమాతో నాగార్జునకు మరో చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించడానికి రెడీ అయ్యారు. మేకర్స్ మొదటి సింగిల్ 'ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుంది' పాటని విడుదల చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్స్ గ్రాండ్‌గా ప్రారంభమయ్యాయి.
ఎంఎం కీరవాణి ప్లజెంట్ వైబ్‌లను కలిగిన ఒక మెస్మరైజింగ్ మెలోడీని స్కోర్ చేసారు. రామ్ మిరియాల తన వోకల్స్‌తో కట్టిపడేశారు. చంద్రబోస్ మెలోడీ చార్ట్‌బస్టర్‌గా నిలిపే సాహిత్యాన్ని అందించారు. నాగార్జున, ఆషికా రంగనాథ్‌ల కెమిస్ట్రీ అందరినీ ఆకట్టుకుంటుంది. పాటలో విజువల్స్ గ్రాండ్‌గా ఉన్నాయి. ఖచ్చితంగా ఈ పెప్పీ మెలోడీ చార్ట్-టాపింగ్ హిట్ అవుతుంది అని చిత్ర


నాగార్జున, ఆషికా రంగనాథ్

బృందం తెలిపింది.
వచ్చే ఏడాది సంక్రాంతికి థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ, మాటలు అందించారు.

బాక్సాఫీస్ వద్ద యానిమల్ ప్రభంజనం..

రణ్‌బీర్ కపూర్, రష్మిక మందన్నా జంటగా నటించిన చిత్రం యానిమల్. తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ ప్రభంజనం సృష్టిస్తోంది. విడుదలైన రోజే వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ చిత్రం.. తొమ్మిది రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.660.89 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద రూ. 650కి పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాల్లో నాలుగోస్థానంలో నిలిచింది. మొదటి మూడు స్థానాల్లో పఠాన్, జవాన్, గదర్-2 ఉన్నాయి. ఇదే స్థాయిలో కలెక్షన్స్ వస్తే త్వరలోనే వెయ్యి కోట్లకు చేరుకునేలా కనిపిస్తోంది. తొమ్మిది రోజుల్లో ఇండియావ్యాప్తంగా రూ.400 కోట్లు వసూలు చేసిన యానిమల్.. ప్రపంచవ్యాప్తంగా రూ.660.89 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్టు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.



కలశ ట్రైలర్ విడుదల

భానుశ్రీ, సోనాక్షి వర్మ అనురాగ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కలశ'. చంద్రజ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌లో కొండా రాంబాబు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. డాక్టర్ రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను శనివారం నాడు డైరెక్టర్ మలినేని గోపిచంద్ విడుదల చేశారు. 'కలశ మూవీ ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా థ్రిల్లరా? లేక హర్రరా ? అనేది తెలీకుండా తెలివిగా కట్ చేశారు. దర్శకుడు రాంబాబుతో పాటు నిర్మాత, నటీనటులు, టెక్నీషియన్స్‌కు ఆల్ ది బెస్ట్' అని గోపిచంద్ చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఈనెల 15న సినిమా విడుదల కానుంది.




చిరంజీవితో సినిమా చేస్తా : సందీప్

అవకాశం వస్తే హీరో చిరంజీవితో సినిమా చేస్తానని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా చెప్పారు. యానిమల్ సక్సెస్‌లో భాగంగా ఆయన అమెరికాలో పర్యటిస్తున్నారు. అక్కడి సినీ ప్రియులతో సరదాగా ముచ్చటిస్తూ, తనకు చిరంజీవితో కలిసి వర్క్ చేయాలని ఉందని చెప్పారు. అవకాశం వస్తే తప్పకుండా ఆయనతో ఓ యాక్షన్ డ్రామా తెరకెక్కిస్తానని అన్నారు.

స్నేహానికి హద్దులేదురా..

టైగర్ హిల్స్ ప్రొడక్షన్, స్వర్ణ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించిన నూతన చిత్రానికి 'హద్దు లేదురా..' (ఫ్రెండ్‌షిప్ అనేది ట్యాగ్‌లైన్) అనే టైటిల్‌ని ఖరారు చేశారు. వీరేష్ గాజుల బళ్లారి నిర్మాతగా, రావి మోహన్ రావు సహ నిర్మాతగా, దర్శకుడు రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఆశిష్ గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, హ్రితిక హీరోయిన్లుగా నటిస్తున్నారు. తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.
డైరెక్టర్ క్రిష్ 'హద్దు లేదురా'.. టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ని లాంచ్ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'హద్దు లేదురా.. టైటిల్ చాలా బాగా ఉంది. ఫస్ట్ లుక్, సినిమా థీమ్ వైవిధ్యంగా ఉంది.


ఆశిష్‌గాంధీ

తప్పకుండా సినిమా విజయం సాధిస్తుంది' అని అన్నారు. 'అలనాటి కృష్ణార్జునులు స్నేహితులు అయితే ఎలా ఉంటారో తెలిపే కథ, కథనం హైలైట్‌గా నిలుస్తాయి. ఫైట్స్, పాటలు సెకండ్ హాఫ్‌లో వచ్చే ట్విస్టులు ముఖ్యంగా క్లైమాక్స్ తప్పకుండా అందరిని ఆకట్టుకుంటుంది' అని డైరెక్టర్ రాజశేఖర్ రావి తెలిపారు.
నిర్మాత గాజుల వీరేశ్ మాట్లాడుతూ, "రుద్రాంగి' చిత్రంలో తన నటనతో అందరిని ఆకట్టుకున్న హీరో ఆశిష్ గాంధీ సీన్స్, డైరెక్టర్ రావి రాజశేఖర్ కథని తీర్చిదిద్దిన విధానం, సంభాషణలు ఈ చిత్రనికి హైలెట్‌గా నిలుస్తాయి. త్వరలోనే టీజర్, ట్రైలర్‌ని మీ ముందుకు తీసుకొస్తాం. జనవరిలో సినిమాని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. అన్ని హంగులున్న ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.


రెండుసార్లు అటార్నీ జనరల్‌గా వ్యవహరించినవారు?

కరెంట్ అఫైర్స్



- కె. నాగార్జున
కరెంట్ ఎఫైర్స్ సీనియర్ ఫ్యాకల్టీ
9490352545

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కేంద్రాల పేరు మార్పు



కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా పిలవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి "ఆరోగ్యం పరమం దినం" అని ఎ ట్యాగ్ లైన్‌గా పెట్టారు. దేశంలో 1.6 లక్షల ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ కేంద్రాలు వున్నాయి. ఇక నుంచి వాటిని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలుగా పిలుస్తారు.

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ ఆవిష్కరించిన చైనా




ప్రపంచంలోనే అత్యంత వేగవంత ఇంటర్నెట్‌ను చైనా ఆవిష్కరించింది. ఇది సెకన్‌కు 1.2 టెరాబిట్‌లను ప్రసారం చేయగలదని చైనా తెల్పింది. ఈ వేగం ప్రస్తుత ఇంటర్నెట్‌కు పదిరెట్లు ఎక్కువ సింఘాలా విశ్వ విద్యాలయం చైనా మొబైల్, హువాయ్ టెక్నాలజీస్, సెర్నెట్ కార్పో రేషన్‌లు దీనిని అభివృద్ధి పరిచాయి. ప్రత్యేక అప్టికల్ ఫైబర్ కేబుల్ సిస్టం ద్వారా 3000 కిలోమీటర్లు ఈ ఇంటర్‌నెల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

మహాపరినిర్వాన్ దివస్ 2023



భారత చరిత్రలో మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని 2023 డిసెంబర్ 6న మహాపరినిర్వాన్ దివాస్ 2023ను జరుపుకుంటారు. మహాపరినిర్వాణం అనే పదం బౌద్ధమతం ప్రాథమిక భావన పరినిర్వాణ నుంచి దాని ప్రాముఖ్యతను పొందింది. ఆయన మరణానికి గుర్తుగా మహాపరినిర్వాణ దివాస్ అనే పదాన్ని ఉపయోగించడం గౌరవనీయ బౌద్ధ నాయకుడిగా ఆయన స్థాయిని నొక్కి చెబుతుంది.



1. భారత రాజ్యాంగంలో కేంద్ర ఆర్థిక సంఘం గురించి తెలియజేసే ఆర్టికల్ ఏది?
1. 242 2. 280
3. 268 4. 356

2. లీ కమీషన్ సూచన మేరకు దేశంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం తొలిసారిగా పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1. 1924 2. 1935
3. 1937 4. 1926

3. తొలిసారిగా ఏర్పాటు చేసిన పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు తొలి చైర్మన్ ఎవరు?
1. సర్ రాస్ బార్కర్ 2. ఐరోగోర్డెన్
3. రాబర్ట్‌సన్ 4. ఎవరూకాదు

4. ఈకింది వాటిలో సరైన వాక్యం/ వాక్యాలు గుర్తించండి.
ఎ. UPSC, JPSC సభ్యుల సంఖ్యను నిర్ణయించేది రాష్ట్రపతి
బి. SPSC చైర్మన్, సభ్యుల అర్హతలను నిర్ణయించేది రాష్ట్రపతి
1. ఎ, బి 2. బి మాత్రమే
3. ఎ మాత్రమే 4. ఏదీకాదు

5. JPSC, SPSC చైర్మన్ సభ్యుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు ఏ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పెంచారు?
1. 44 వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 80వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 41వ రాజ్యాంగ సవరణ చట్టం
4. ఏదీకాదు

6. క్రింది వాటిలో సరైనవి ఏవి?
1. కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు
2. కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ సభ్యులు తమ రాజీనామాలను రాష్ట్రపతికి సమర్పిస్తారు
3. 1 మరియు 2 4. ఏదీకాదు

7. కేంద్ర ఆర్థిక సంఘం తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది.
1. ఆర్థిక శాఖ మంత్రి 2. ప్రధానమంత్రి
3. స్పీకర్ 4. రాష్ట్రపతి

8. మొట్టమొదటి ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఎవరు?
1. కె.సి. నియోగి 2. అశోక్ లహరి
3. ఎన్‌కె సింగ్ 4. అనూప్ సింగ్

9. 15వ ఆర్థిక సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1. 27 నవంబర్ 2017
2. 26 నవంబర్ 2018
3. 27 నవంబర్ 2015
4. 26 నవంబర్ 2015

10. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత న్యాయస్థానాలు సాధారణంగా ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోరాదని రాజ్యాంగంలో ఏ అధికరణ పేర్కొంటుంది.
1. 329 2. 327 3. 326 4. 328

11. 15వ లా కమీషన్ చైర్మన్ ఎవరు?
1. జీవన్ రెడ్డి 2. ఎకె సింగ్
3. ఎమ్ వెంకటాచల్లయ్య 4. చంద్రచూడ్

12. ఈ కింది వాటిలో ఇంద్రజిత్ గుప్తా కమిటి సిఫార్సు ఏది?
1. ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థుల ఖర్చులను ప్రభుత్వం భరించాలి
2. ఎన్నికలలో ఈవీ లను వినియోగించాలి
3. ఒక అభ్యర్థి ఒకేసారి రెండు నియోజక వర్గాల నుండి పోటీ చేసే విధానాన్ని రద్దు చేయాలి.
4. కార్పోరేట్ యాజమాన్యాలు రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాలను నిషేధించాలి

13. 25వ కేంద్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ ఎవరు?
1. అనూప్ చంద్రపాండే 2. అరుణ్ గోయల్
3. రాజీవ్ కుమార్ 4. సుకుమార్ సేన్

14. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం కేంద్ర ఎన్నికల కమిషన్ సూచనలను అనుసరించి రాష్ట్రపతి పార్లమెంట్ సభ్యులను అనర్హులుగా ప్రకటిస్తారు?
1. 102 2. 103 3. 181 4. 192

15. ఎన్నికల చట్టం, గుర్తుల కేటాయింపు చట్టం ఏ సంవత్సరంలో రూపొందించబడింది.
1. 1967 2. 1968
3. 1950 4. 1952

16. మనదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటారు?
1. జనవరి 15 2. జనవరి 12
3. జనవరి 25 4. జనవరి 9

17. UPSC ప్రస్తుత చైర్మన్ ఎవరు?
1. కృపలాని 2. మనోజ్ సోని
3. అల్కాసిరోహి 4. ఎవరూకాదు

18. కొఠారి కమిషన్ ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1. 1987 2. 1959
3. 1974 4. 1967

19. భారత సంఘటిత నిధికి, భారత ప్రభుత్వానికి వాచ్‌డాగ్‌గా ఎవరిని పేర్కొంటారు?
1. అటార్నీ జనరల్ 2. అడ్వకేట్ జనరల్
3. కాగ్ 4. పై అందరూ

20. క్రింది ఏ చట్టం ప్రకారం మనదేశంలో మొదటి సారిగా అకౌంటెంట్ జనరల్ పదవిని ఏర్పాటు చేశారు?
1. భారత ప్రభుత్వ చట్టం 1947
2. చార్టర్ చట్టం 1853
3. భారత ప్రభుత్వ చట్టం 1858
4. చార్టర్ చట్టం 1773

21. కింది వాటిలో సరైనది/సరైనవి.
ఎ. కాగ్ పదవీకాలం 6 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది
బి. అటార్నీజనరల్ పదవీకాలం 62 సంవత్సరాలు
1. ఎ, బి 2. బి
3. ఎ 4. ఏదీకాదు

22. ప్రస్తుత అటార్నీ జనరల్ ఎవరు?
1. MC సెటల్వాడ్
2. ఆర్. వెంకటరమణి
3. తుషార్ మెహతా 4. సికిదష్తరి

23. కిందివారిలో రెండుసార్లు అటార్నీ జనరల్‌గా వ్యవహరించిన వారు?
1. తుషార్ మెహతా 2. సోలీ సొరాబ్జి
3. సెటల్వాడ్ 4. పై అందరూ

24. కాగ్‌ను బహుళ సంఘంగా మార్చాలని సిఫార్సు చేసినది?
1. లా కమీషన్ 2. సర్కారియా కమిషన్
3. కొఠారి కమీషన్ 4. శుంగ్లు కమిటి

24. ప్రస్తుత కాగ్ ఎవరు?
1. గిరీష్ చంద్రముర్ము 2. వి. నరసింహరావు
3. ప్రశాంత చంద్ర 4. రామకృష్ణ మాధుర్

26. ఎన్నికల కోడ్‌ను అధికారికంగా అమలు చేసిన సంవత్సరం ఏది?
1. 1967 2. 1968
3. 1950 4. 1963

27. ఈశాన్య రాష్ట్రాల నుండి ప్రధాన ఎన్నికల కమిషనర్ అయిన తొలివ్యక్తి.
1. జీవి లింగ్డో 2. కృష్ణమూర్తి
3. ఏకే సింగ్ 4. శేషన్

28. ఓటరు గుర్తింపు కార్డు ఉపయోగించి ఓటు వేసిన తొలి రాష్ట్రం ఏది?
1. బీహార్ 2. రాజస్థాన్
3. గోవా 4. హర్యానా

29. ఎన్నికలలో డబుల్ ఓటింగ్ వంటి మోసాలను నివారించ దానికి ఓటు సిరా విధానం అమల్లో ఉంది. కాగా ఈ సిరాను ఏ రాష్ట్రం ఉత్పత్తి చేస్తోంది.
1. కేరళ 2. కర్ణాటక
3. ఉత్తరాఖండ్ 4. మహారాష్ట్ర

30. SPSC చైర్మన్, సభ్యులు తమ రాజీనామాను ఎవరికి సమర్పిస్తారు?

డాక్టర్ అలీ సార్,
9494228002
భారత రాజ్యాంగ నిపుణులు



1. రాష్ట్రపతి 2. గవర్నర్
3. ముఖ్యమంత్రి 4. ప్రధానమంత్రి

31. కింది వాటిలో సరికాని అంశం/అంశాలు...
ఎ. UPSC చైర్మన్ పదవివిరమణ అనంతరం ఏ పదవిని చేపట్టరాదు
బి. UPSC, JPSC, SPSC అర్హతలు రాజ్యాంగంలో 148 అధికరణలో పేర్కొంటుంది.
1. ఎ, బి 2. ఎ
3. బి 4. ఏదీకాదు

32. కింది వారిలో ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించినవారు.
1. డేవిడ్ పీటర్ 2. రిచర్డ్
3. రాస్ బార్కర్ 4. రాబర్ట్‌సన్

33. కింది ఏ చట్టం ప్రకారం కేంద్రములో ప్రభుత్వ ఉద్యోగాల కోసం "ఫెడరల్ సర్వీస్ కమీషన్"ను ఏర్పాటు చేశారు.
1. భారత ప్రభుత్వ చట్టం 1919
2. భారత ప్రభుత్వ చట్టం 1935
3. భారత ప్రభుత్వ చట్టం 1947
4. ఏదీకాదు

34. దేశంలో మొట్టమొదటి కాగ్ ఎవరు?
1. రామకృష్ణ మాధుర్ 2. వి. నరహరి రావు
3. గిరీష్ చంద్ర ముర్ము 4. ఎన్ విఠల్

35. జతపరుచుము

కమిటీ	సంవత్సరం
a. తార్కుండే కమిటి	i. 1974
b. దినేష్ గోస్వామి కమిటి	ii. 1998
c. ఇంద్రజిత్ గుప్త కమిటి	iii. 1990
d. టిఎస్ కృష్ణమూర్తి సూచన	iv. 2004

1. a-iv, b-ii, c-i, d-iii
2. a-i, b-iii, c-ii, d-iv
3. a-i, b-ii, c-iii, d-iv
4. a-i, b-iii, c-iv, d-ii

సమాధానాలు

1.2	2.4	3.1	4.3	5.3
6.3	7.4	8.1	9.1	10.1
11.1	12.4	13.3	14.2	15.2
16.3	17.2	18.3	19.3	20.3
21.3	22.2	23.2	24.4	25.1
26.1	27.1	28.4	29.2	30.2
31.2	32.4	33.2	34.2	35.2

అబ్రహాం లింకన్ అంతర్యుద్ధ ఉపన్యాసం


వేదిక

అమెరికా అంతర్యుద్ధ కాలంలో పెన్సిల్వేనియా రాష్ట్రం జెట్టిస్‌బర్గ్ వద్ద సైనిక శ్మశానవాటికను ప్రారంభిస్తూ అధ్యక్షుడు అబ్రహాం లింకన్ 19నవంబర్1863న 15 వేల మందికి చేసిన సంబోధనే జెట్టిస్బర్గ్ ఉపన్యాసం. ఈ శ్మశానం జెట్టిస్‌బర్గ్ జాతీయ శ్మశానంగా మారింది. అంతర్యుద్ధపు ముఖ్యనిర్ణయాల ప్రదేశం జెట్టిస్‌బర్గ్. ఆ పోరులో నాలుగున్నర నెల్లక్రితమే అమెరికా సైన్యం కాన్ఫెడరేట్లశాలను ఓడించింది. అమెరికా చరిత్రలో జెట్టిస్‌బర్గ్ ఉపన్యాసం ముఖ్యమైంది. అంతర్యుద్ధ, బానిసత్వాల అంతం ఈ ఉపన్యాస ఆశయాలు. అమెరికా నుండి వేర్పాటు ప్రకటించుకున్న గుర్తింపుపొందని 11 వేర్పాటువాద దక్షిణ రాష్ట్రాలను కాన్ఫెడరేట్ అంటారు. అది సైన్యాన్ని నిర్మించుకుంది. అంతర్యుద్ధంలో అమెరికాతో యుద్ధం చేసింది. 1865కు ముందు కొన్ని అమెరికా రాష్ట్రాల్లో బానిసత్వం, బానిసల వ్యాపారం చట్టసమ్మతం. శ్వేతజాతీయునితో నీగ్రో సమానుడు కాడు. ఉచ్ఛజాతికి నీగ్రోలు లోబడి ఉండాలన్న బానిసత్వం అక్కడి సహజ సామాజిక నియమం. ఏడు బానిస రాష్ట్రాలు దక్షిణ కరోలిన, మిసిసిపి, ఫ్లోరిడా, అలబామా, జార్జియా, లూసి యానా, టెక్సాస్ కలిసి 8 ఫిబ్రవరి 1861న కాన్ఫెడరేట్ రాజ్యాన్ని, తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పర్చుకున్నాయి. ఏ దేశమూ దీన్ని గుర్తించలేదు. బ్రిటన్, ఫ్రాన్స్‌లు వీటిని పోరాట రాష్ట్రాలుగా గుర్తించి ఆయుధాలను, ఇతర సామగ్రిని సరఫరా చేశాయి. తర్వాత నాలుగు రాష్ట్రాలు వర్జీనియా, అర్కన్సాస్, టెన్నెసి, ఉత్తర కరోలిన కాన్ఫెడరేట్లో కలిశాయి. నాలుగు సరిహద్దు బానిస రాష్ట్రాలు డెలవరె, మేరీలాండ్, కెంటక్కి, మిసోరిలు అమెరికాలోనే ఉండిపోయాయి. 4.3. 1861 న లింకన్ అధ్యక్షుడయ్యారు. 12 ఏప్రిల్ 1861న అంతర్యుద్ధం మొదలయింది. అమెరికా సమగ్రత సమైక్యతల రక్షణ లక్ష్యంగా లింకన్ అంతర్యుద్ధాన్ని ఎదుర్కొన్నారు. బానిసత్వ నిషేధం లింకన్ ధ్యేయం.ఏ రాష్ట్రంలో కాని, ఒక రాష్ట్రంలో ఏ ప్రాంతంలో కాని బానిసలను విముక్తి చేస్తానని 1 జనవరి 1863న లింకన్ ప్రకటించారు. అమెరికా పార్లమెంటు 31 జనవరి 1865న బానిసత్వ రద్దును ఆమోదించింది. 6డిసెంబర్1865న 13వ రాజ్యాంగ సవరణతో బానిసత్వం రద్దయింది. 9 ఏప్రిల్ 1865 నాటికి క్రమేపీ కాన్ఫెడరేట్ దళాలు, నాయకులు బలహీనపడ్డారు. కాన్ఫెడరేట్ సానుభూతి పరుడు, నటుడు జాన్ విల్కెస్ బూత్ 15 ఏప్రిల్ 1865 న లింకన్‌ను హత్య చేశాడు. కాన్ఫెడరేట్ రాష్ట్రాలు అంతమయ్యా యని నాటి అధ్యక్షుడు ఆంద్రూ జాన్సన్ 9మే1865న ప్రకటించారు.



సంగిరెడ్డి
హనుమంత రెడ్డి
949020 4545

18నవంబర్1863 రాత్రి లింకన్ గంభీర నిశ్శబ్ద ఆలోచనలో మునిగారు. 19నవంబర్1863 ఉదయం అనారోగ్యంగా కనిపించారు. కాగితంపై ఏదో రాసుకున్నారు. రెండు నిముషాల ఆయన మాటల్లో ప్రతి పదం స్పష్టతతో ప్రతిధ్వనించింది. ఆ స్వరం జనాలను కదిలించింది. ఆ ఉపన్యాసాన్ని ప్రజలు నిశ్శబ్దంగా విన్నారు. "4 స్కోర్ల ఏడేళ్ళ (87) క్రితం మన పితామహులు ఒక కొత్త దేశాన్ని (అమెరికాను) ఈ ఖండంలో స్థాపించారు. స్వేచ్ఛతో, అందరూ సమానమన్న అంకితభావంతో అది ప్రతి పాదించబడింది. ఇప్పుడు మనం భయంకర అంతర్యుద్ధంలో ఉన్నాము. ఇదిమన నిబద్ధతను పరీక్షిస్తోంది. భీకర పోరాటంలో మనమిక్కడ సమావేశమయ్యాము. ఈ దేశ దీర్ఘకాల మనుగడకు ప్రాణాలర్పించిన వారి శాశ్వత విశ్రాంత స్వల్ప స్థలాన్ని అంకితం చేసుకోడానికి ఇక్కడికి వచ్చాం. ఈ అమరులు వ్యర్థంగా మరణించలేదని, దేవుని అధీన ఈ దేశంలో నూతన స్వేచ్ఛ ఉద్భవించాలని, ప్రజల చేత ప్రజల కొరకు ప్రజల ప్రభుత్వం భూమి నుండి మాయం కారాదని (శ్మశానంలో కలవకూడదని) మనమిక్కడ ఉన్నతంగా తీర్మానించుకుందాం." ఈ వాక్యాలు దశాబ్దాల తరబడి ప్రపంచమంతా ప్రతిధ్వనిస్తున్నాయి. అమెరికాకే కాక అన్ని ప్రభు త్వాలకు



శక్తివంతమయిన చలన క్రియాశీలతలకు దారి చూపాయి. అధ్యక్షుని ఆనాటి ఉపన్యాస జాబితాలో లేని జాగ్రత్తగా కూర్చబడిన ఈ సంక్షిప్త లింకన్ ఉపన్యాసం అమెరికా ప్రయోజనాలను కాపాడిన అతి ప్రభావశీల వ్యాఖ్యానం. 272 పదాల ఆ ఉపన్యాసంలో అప్పటికి 87 ఏళ్ల క్రితం 4 జులై 1776న 13 రాష్ట్రాలతో ఏర్పడ్డ అమెరికా స్వాతంత్ర్య ప్రకటనను ప్రస్తావించారు. నీతి నిబద్ధత, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల దేశం కోసం ప్రాణాలర్పించి జెట్టిస్బర్గ్ శ్మశానంలో నిద్రిస్తున్న అమరుల త్యాగాలను వివరించారు. జాత్యహంకారం, బానిసత్వం అమానవీయాలని, మనుషులంతా సమానమని, అంతర్యుద్ధం తప్పక నెగ్గవలసిన పరీక్ష అని అన్నారు. ప్రజాతంత్రం సమాధి కారాదని హెచ్చరించారు. లింకన్ జెట్టిస్బర్గ్ ఉపన్యాసం అమెరికా అంతర్యుద్ధంలో ఐరోపా దేశాల జోక్యాన్ని తగ్గించింది.

పాలకుల ఉపన్యాసాలు ప్రజలకు నమ్మకం కలిగించాలి. సమస్యలను పరిష్కరించాలి. సమస్యల సృష్టి కర్తలకు మానవీయ ఆలోచన కలిగించాలి. ఒకరిని మరొకరిపై రెచ్చగొట్టరాదు. స్వాతంత్ర్య సమరవీరులు అంకిత భావంతో, పవిత్ర కర్తవ్యంగా చేసి మిగిలిన పనులను పూర్తిచేయాలి. వారు సాధించిన తాత్విక సిద్ధాంత భౌతిక సంప దలను నాశనం చేయరాదు. మాటలు కాక చేతలు భావితరాలకు మేలుచేస్తాయి. వారి త్యాగఫలిత స్వాతంత్ర్యానికి నేటి పాలకులు భంగం కలిగించరాదు. ముందు తరాల పోరాటాలు, త్యాగాలు నేటి తరానికి అనేక హక్కుల నిచ్చాయి. వాటిని కాపాడాలి. సామాజికార్థిక రాజకీయ సమానతలులేక తమ హక్కులే తెలియనివారికి సహకరిద్దాం. పెట్టుబడి దారీ సమాజంలో సంక్షేమ రాజ్యాన్ని ఆశించలేము. కార్పొరేట్ల కొమ్ముకాయని సంక్షేమ పథకాలను ఆహ్వానిద్దాం.

స్వేచ్ఛా స్వాతంత్ర్య, సామ్యవాద, మార్క్సిస్టు సిద్ధాంత కర్తలైన వామపక్ష పోరాటయోధులతో సహా భారత జాతీయోద్యమ నాయకుల త్యాగాలను నేటి పాలకులు వక్రీకరిస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలను పాతరేశారు. రాజ్యాంగ లోపాలను వాడుకొని ప్రజావ్యతిరేక చట్టాలను చేస్తున్నారు. భారత సామాజిక సమైక్యత సంరక్షణ నేటి మన అవసరం. లింకన్‌ను చంపిన జాన్ విల్కెస్ బూత్ లు గాంధీని హంతక మతోన్మాద గాడ్సేల రూపంలో భారతంలోనూ తయారయ్యారు. ఇప్పుడు పాలక గాడ్సేలు పెరిగారు. నేటి భారత నిరంకుశ, కార్పొరేట్ ఫాసిస్టు ధోరణులను ప్రజలు నిశ్శబ్దంగా గమనిస్తున్నారు. ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ ప్రజారాజకీయ పార్టీలను సమర్థించే చైతన్యాన్ని ఈ నిశ్శబ్ద భవిష్యత్తు నిర్ణేతలకు అందించాలి. లింకన్ నిర్వచించిన ప్రజాస్వామ్య ప్రభుత్వ అవసరాన్ని గుర్తుచేయాలి. ప్రజా సంక్షేమ సమసమాజ విధానాల పార్టీలు ఫాసిస్టు వ్యతిరేక లక్ష్యంలో కలిసి పనిచేయాలి. మనమిప్పుడు అపాయకర భయంకర భవిష్యత్తును కాపాడుకోవలసిన పరీక్షా సమయంలో ఉన్నాము. ఇది మనం తప్పక గెలవాల్సిన పరీక్ష.

> భారత సామాజిక సమైక్యత సంరక్షణ నేటి మన అవసరం. లింకన్‌ను చంపిన జాన్ విల్కెస్ బూత్‌లు గాంధీని హంతక మతోన్మాద గాడ్సేల రూపంలో భారతం లోనూ తయారయ్యారు. ఇప్పుడు పాలక గాడ్సేలు పెరిగారు. నేటి భారత నిరంకుశ, కార్పొరేట్ ఫాసిస్టు ధోరణులను ప్రజలు నిశ్శబ్దంగా గమనిస్తున్నారు. ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ ప్రజారాజకీయ పార్టీలను సమర్థించే చైతన్యాన్ని ఈ నిశ్శబ్ద భవిష్యత్తు నిర్ణేతలకు అందించాలి. లింకన్ నిర్వచించిన ప్రజాస్వామ్య ప్రభుత్వ అవసరాన్ని గుర్తుచేయాలి. ప్రజా సంక్షేమ సమసమాజ విధానాల పార్టీలు ఫాసిస్టు వ్యతిరేక లక్ష్యంలో కలిసి పనిచేయాలి.

ప్రపంచ హస్తకళలు- ప్రభుత్వాల బాధ్యత

డా. బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ప్రముఖ సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధు రాలు, మహాత్మాగాంధీ ప్రియ శిష్యురాలైన దివంగత శ్రీమతి కమలా చటోపాధ్యాయ భారతీయ చేనేత హస్తకళల పట్ల చూపిన ఆదరణ, అంకితభావాలను గుర్తుచేసుకుంటూ ప్రతి ఏట డిసెంబర్ 08-14 తేదీల్లో "అఖిల భారత హస్తకళల వారోత్యవాలు" పెద్దఎత్తున నిర్వహించుట ఆనవాయితీగా మారింది. చేనేత, హస్తకళల పట్ల ప్రజలకు ఆదరణ, అవగాహన, ప్రోత్సాహం, చేయూత, బహుళ ప్రచారం, కళాకారులను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలను ఈ వారోత్సవాల వేదికగా నిర్వహించుట జరుగుతున్నది. భారతీయ హస్తకళల ఉత్పత్తులకు విదేశాల్లో కూడా మంచి ఆదరణ లభిస్తున్న కారణంగా దాదాపు 67,000ల ఎగుమతి కేంద్రాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. హస్తకళల వారోత్సవాలలో భాగంగా మహానగరాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో హస్తకళా ప్రదర్శనలు నిర్వహించడం, నైపుణ్యం కలిగిన కళాకారుల్ని గుర్తించడం, ఉత్పత్తులను కొనడం, ఉత్సాహపరచడం లాంటి చర్యలు తీసుకుంటున్నారు. హస్తకళల కళాకారులలో ఉచిత నైపుణ్య శిక్షణలు, ఉత్పత్తుల మార్కెటింగ్, ఆర్థిక చేయూత, సాంకేతిక వనరుల కల్పన, కళాకారుల ఉత్పత్తులకు సరైన ధరలను కలిపించడం లాంటి చర్యలు తీసుకోవడానికి 1952లో "అఖిల భారత హస్తకళల బోర్డు"ను కూడా ఏర్పాటు చేశారు. కానీ ఇంకా అందుకోవాల్సిన వేగం హస్తకళల్లో ఉండటం లేదు. ప్రపంచ మార్కెట్ విస్తరిస్తున్న క్రమంలో హస్తకళలకు ప్రాధాన్యతను పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదనే విషయం మరువరాదు. వారిని ప్రోత్సహించాలి. ప్రత్యేక నిధులు కేటా యించాలి. అవసరమైన ప్రదర్శనలకు ఆర్థిక సాయమందించాలి. పేద కళాకారులను గుర్తించాలి. వారి కుటుంబానికి చేయూతనివ్వాలి.



హస్త కళలకు నైపుణ్య రంగులు

అనాదిగా భారతదేశంలో అసంఘటిత హస్తకళల రంగాన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. ఆధునిక నైపుణ్య శిక్షణలు అందుబాటులోకి లేకపోవడం, మార్కెటింగ్ వసతులు కల్పించక పోవడం, సరైన ధరలు పలకక పోవడం, గిరాకీ లేకపోవడం లాంటి పలు సమస్యలు ఈ రంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. దేశ హస్తకళా రంగంలో 7 మిలియన్ల శ్రామికులు, కళాకారులు పని చేస్తున్నారు. ఈ హస్తకళా నిపుణుల్లో 56 శాతం మహిళలు, 44 శాతం పురుషులు, అందులో 21 శాతం యస్‌సిలు, 8 శాతం యస్‌టీలు, 52శాతం ఓబిసీలు దేశ వ్యాప్తంగా విస్తరించబడి ఉన్నారు. హస్తకళల్లో చేనేత వస్త్రాలు, లెదర్, కలప, లోహాలు, బంక మట్టి, ఎముకలు, కొమ్ములు, గవ్వలు, గాజులు, శిల్పాలు, కార్పెట్లు, జరీ ఉత్పత్తులు, పేయింటింగ్‌లు, నార వస్తువులు, వెదురు, కేక్ డెకరేషన్, కొవ్వొత్తులు, పేపర్, వ్యర్థ పదార్థాలు లాంటి వస్తువుల మాధ్యమంగా కళాత్మక కళాఖండాల అద్భుతాలు ఆవిష్కరించబడతాయి. అధిక హస్తకళల ఉత్పత్తుల ఎగుమతులు కలిగిన దేశాల జాబితాలో భారతం కూడా ఉండడం ముదావహం. 2019-20 ఏడాది హస్తకళల ఎగుమతులు 3.35 శాతం తగ్గాయి. గత సంవత్సరం 26,213 కోట్ల రూపాయల విలువైన హస్త కళల వ్యాపారం జరుగగా, రూ: 13,412 కోట్ల ఎగుమతులు అయ్యాయి. కోవిడ్-19 కల్లోలాన్ని అధిగమించి 2020 -21లో రూ: 24,000 కోట్ల వ్యాపారం జరిగిందని అంచనా. 2021-22లో 25.7 శాతం వృద్ధితో 4.35 బిలియన్ డాలర్లు, 2022-23లో రూ: 30,019 కోట్ల హస్తకళల ఉత్పత్తుల ఎగుమతులు జరిగాయి.

> 2019-20 ఏడాది హస్తకళల ఎగుమతులు 3.35 శాతం తగ్గాయి. గత సంవత్సరం 26,213 కోట్ల రూపాయల విలువైన హస్త కళల వ్యాపారం జరుగగా, రూ: 13,412 కోట్ల ఎగుమతులు అయ్యాయి. కోవిడ్-19 కల్లోలాన్ని అధిగమించి 2020 -21లో రూ: 24,000 కోట్ల వ్యాపారం జరిగిందని అంచనా. 2021-22లో 25.7 శాతం వృద్ధితో 4.35 బిలియన్ డాలర్లు, 2022-23లో రూ: 30,019 కోట్ల హస్తకళల ఉత్పత్తుల ఎగుమతులు జరిగాయి.

విదేశీ గిరాకీ

ప్రపంచ హస్తకళల వ్యాపారంలో ఇండియా 1.2 శాతం మాత్రమే ఉండడం విచారకరం. మన దేశ కర్ర, ఎంబ్రాయిడరీ, చేనేత, ఇమిటేషన్ ఆభరణాలు, లోహ కళా ఖండాలకు అమెరికా, యుకె, యూఏఈ, జర్మనీ, కెనడా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, నెదర్లాండ్ లాంటి పలు దేశాల్లో మంచి ఆదరణ ఉండటం హర్షదాయకం. దేశ విభిన్న సంస్కృతులు, భిన్నత్వంలో ఏకత్వం, జీవన వైవిధ్యం నెలవుగా ఉన్నందున భారతీయ హస్తకళల్లో అద్వితీయ విలక్షణత కనిపిస్తుంది. దేశీయ మార్కెట్‌లో తీవ్రమైన పోటీ, డిమాండ్-సప్లై వ్యత్యాసం, నాణ్యతలో విదేశీ వస్తువులతో పోటీ, ఈ-ప్రభంజనాన్ని తట్టుకోలేకపోవడం, విదేశీ ఆధు నిక సాంకేతికను సత్వరమే అందిపుచ్చుకోలేక పోవడం లాంటి సమస్యలు మన హస్తకళల రంగాన్ని వెంటాడుతున్నాయి. విదేశీయంత్ర ఉత్పత్తుల కన్న భారత హస్తకళలకు మంచి గిరాకీ ఉండడం కొంత ఉపశమనాన్ని కలిగిస్తున్నది. బ్రాండ్ ఇమేజింగ్ కలిపించడం, క్రాఫ్ట్ ఫెస్టివల్స్/ రోడ్డు షోల నిర్వహణ, పబ్లిసిటీ, ఆకర్షణీయ ప్యాకేజింగ్, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయం, ఆధునిక సాంకేతిక శిక్షణ ఇవ్వడం, సజనను ప్రోత్సహించడం, ప్రధాన కూడళ్లలో దుకాణాలు తెరవడం లాంటి చర్యలు హస్తకళల కళాకారుల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతాయి.

ఒక జిల్లా, ఒక ఉత్పత్తి, ఒక ఎగుమతి కేంద్రం

ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా గ్రామీణ కళలకు ఊతం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వ టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ రూపొందించిన "వన్ డిస్ట్రిక్ వన్ ప్రాడక్ట్"తో పాటు "జిల్లాను ఎక్స్‌పోర్ట్ హబ్"గా మార్చే పథకాల ద్వారా ప్రతి జిల్లాలోని తమ వైన స్థానిక ఉత్పత్తులను తయారు చేయడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం, ఆర్థిక-సామాజిక-సంస్కృతిక చైతన్యం తీసుకు రావడం లాంటి లక్ష్యాలను పెట్టుకు న్నాయి. సరైన ప్రతిభ కనబర్చి, నైపుణ్యాలను ప్రదర్శిస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి. పర్యావరణహిత ఉత్పత్తులను తయారు చేయడం, వ్యర్థాలు లేకుండా చూడడం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, విదేశీ ఉత్పత్తుల ఖరీదును తట్టుకోవడం, ఉత్పత్తిదారులకు ఆర్థిక చేయూత ఇవ్వడం, ముడి సరుకులను అందించడం లాంటి సమస్యల నడుమ మన హస్తకళల పోషకులను ఆదుకోవాల్సి ఉంది. ఈ పోటీ ప్రపంచ మార్కెట్లో భారతీయులు మనవైన సుందరమైన హస్తకళల ఉత్పత్తులను ఆదరిస్తూ, కళాకారులు/ శ్రామికవర్గాల ఇంట్లో నవ్వుల పువ్వులు వికసించేలా చూద్దాం. హస్తకళల అందాలను ఆశీర్వదిద్దాం.

(08-14 డిసెంబర్ "అఖిల భారత హస్తకళల వారోత్సవాలు")